సామాజిక సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 199, పేజీలు : 10+4 వెల : 6.50

బీహార్ మంత్రుల్లో 72% నేరచరితులే 5లో

200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్ నిందితురాలే..

# హామీలిచ్చినా గెలవని నేతలు



## 'ఉచితా'లపై సుప్రీం సిజె ఎన్వీ రమణ ఆసక్తికర వ్యాఖ్యలు

### త్వరలోనే సమీక్షా కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** రాజకీయ పార్టీలుఇచ్చే ఉచిత హామీలకిందకు ఏం వస్తాయి, ఏం రావో తేల్చడం చాలా కష్టంగా మారుతోందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలు ఇవ్వకుండా అడ్డుకోలేమని తెలిపింది. ఈ ఉచిత హామీల అంశాన్ని తేల్చేందుకు ఓ కమిటీ వేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఓటర్లకు ఉచితాలను పంపిణీ చేయడానికి పార్టీలు చేస్తున్న ప్రయత్నాలను నియంత్రించాలంటూ న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా మేం అడ్డుకోలేం. అయితే ఉచిత హామీలు ఒక్కటే ఎన్నికల్లో గెలుపును నిర్ణయిస్తాయని చెప్పడం సరికాదు. కొన్ని పార్టీలు అనేక వాగ్దానాలు చేసినప్పటికీ, ఎన్నికల్లో గెలువలేకపోతున్నాయి. అంతేకాకుండా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వంటి పథకాలు పౌరులు గౌరవంగా జీవించేందుకు దోహదపడుతున్నాయి అని చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ అభిప్రాయపడ్డారు. అయితే ఏది సరైన హామీ అనేనే ఇక్కడ ప్రశ్న. ఉచిత విద్య, వైద్యం, తాగు నీరుఅందించడం వంటి వాటిని ఉచితాలుగా పరిగణించాలా? కన్స్యూమర్ ఉత్పత్తులు, ఉచిత ఎలక్ట్రానిక్ వస్తువులను సంక్షేమ పథకాలుగా అభివర్ణించాలా? ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కొందరు అంటున్నారు. మరికొందరేమో అవన్నీ సంక్షేమ పథకాలని చెబుతున్నారు. దీంతో ఈ అంశం సంక్లిష్టంగా మారుతోంది. అందుకే ఉచితాలపై చర్చించి సూచనలు చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. దీనిపై మీ సలహాలు ఇవ్వండి అని సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ వ్యాజ్యదారులకు సూచించారు. అనంతరం ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

# అసమర్థ పాలకులొద్దు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17, ప్రభాతవార్త:** దేశంలో కులం, మతంలేని భారతీయత రావాలని, జాతీయ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పులు రావాలని, దేశంలో 75ఏళ్లలో అసమర్థ చేతకాని పాలనలు, తప్పుడు విధానాలతో కొనసాగటం వల్ల ప్రజలకు ఫలాలు అందటం లేదని, చైతన్యవంతమైన సమాజం ఏర్పడాలని, పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు అందుబాటులో ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల కలెక్టరేట్ల ఏర్పాటు జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ ఎందుకు అందటం లేదని, అదే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే పలు సంక్షేమ పథకాలు అందటం జరుగుతుందని ఈ విషయంపై, దేశ పరిస్థితిపై చర్చ జరగాలన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు ఏడు నియోజకవర్గాలకు 70కోట్ల రూపాయలు 10కోట్ల రూపాయల చొప్పున ఎమ్మెల్యేలకు నిధులు పేదల సమస్యల పరిష్కారానికి, >>2

## కులమతాల్లేని భారతీయత రావాలి

### తెలంగాణలోని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ లేవు

### ఐకమత్యంతో రాజకీయాలను మార్చాలి

### జిల్లాకు రూ.70 కోట్లు మంజూరు

### మేడ్చల్-మల్కాజిగిరి కొత్త కలెక్టరేట్ ప్రారంభం

### అనంతరం బహిరంగ సభలో సిఎం కెసిఆర్ ప్రసంగం




కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్

# వాసవి 'రియల్'పై ఐటి దాడులు

### ఎపి, తెలంగాణలో 40 బృందాలతో సోదాలు

### తెల్లవారు జామునుంచే రంగంలోకి అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు17:** వాసవి రియల్ ఎస్టేట్ గ్రూపై ఆదాయ పన్ను శాఖ దాడులు నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఏకకాలంలో 40 చోట్ల సోదాలు చేశారు. బంజారాహిల్స్‌లోనివాసవి గ్రూప్ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఐటీ దాడులు కొనసాగాయి. వాసవి కన్‌స్ట్రక్షన్స్, వాసవి గ్రూప్ ఆఫ్ వెంచర్స్ ప్రధాన కార్యాలయాల్లో 20 మంది ఐటీ అధికారులు సోదాల్లో పాల్గొన్నట్టు అధికారులు తెలిపారు. వాసవి గ్రూప్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ఇళ్లలో, సంస్థ ప్రధాన కార్యాలయం, అనుబంధ కార్యాలయాల్లోనూ ఆదాయపన్ను శాఖ సోదాలు చేసింది. వాసవి రియాలిటీ, వాసవి నిర్మాణ్, వాసవి ఇన్‌ఫ్రా, శ్రీముఖ సంస్థల కార్యాలయాల్లో తెల్లవారుజామున 5 గంటల నుంచే ఐటీ శాఖ దాడులు జరిపింది. వాసవీ గ్రూప్ భారీగా నిర్మాణాలు చేపడుతూ పన్నులు ఎగవేసినట్లు ఐటీ శాఖ అనుమానిస్తోంది. 2020 నుంచి ఈ గ్రూప్ సంస్థల ఐటీ రిటర్న్స్ పట్ల సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. వాసవి >>2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 59.73 కోట్లు
మరణాలు-64.60 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 9,062
మరణాలు - 36

రాష్ట్రంలో కొత్తగా
**507కేసులు**
మృతులు జీరో

2లో

# మునుగోడు కాక



### ఉప ఎన్నికను లైట్ తీసుకొంటున్న కాంగ్రెస్ నేతలు

### సమావేశానికి కీలక నేతలు డుమ్మా

### అక్టోబర్‌లో రాహుల్ పాదయాత్ర

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో మునుగోడు ఉపఎన్నిక వేడి పుట్టిస్తుంది. నేతలమధ్య మాటలయుద్ధాలు మొదలయ్యాయి. మరోవైపు ఈ ఉప ఎన్నికల విషయంలో టిఆర్ఎస్, బిజెపిలు హోరాహోరి ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం లైట్‌గా తీసుకుంటున్నారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మునుగోడు ఉప ఎన్నిక సమావేశానికి కీలక నేతలు ఎవరూ హాజరు కాలేదు. మునుగోడు ఉప ఎన్నిక స్ట్రాటజీ కమిటీ కన్వీనర్ మధుయాష్కి సైతం సమావేశానికి డుమ్మా కొట్టారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ నిర్వహించిన సమావేశానికి కీలక నేతలు డుమ్మాకొట్టడం రాజకీయ వర్గాలో చర్చనీయాశంగా మారింది. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికంఠాగూర్ మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ఏర్పాట్లపై చర్చించేందుకు హైదరాబాద్‌లో రెండు రోజులు పర్యటనను ఆయన ప్లాన్ చేసుకున్నారు. అందులో భాగంగానే బుధవారం మునుగోడు నియోజకవర్గ వ్యూహరచన కమిటీతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ఏఐసిసి కార్యదర్శులు, మునుగోడు ఇతర పార్టీల బలాబాలాలు, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. ఈ సందర్భంగా మునుగోడుకు సంబంధించి మండల స్థాయి నేతలు తీరుపై ఠాగూర్ అసహనం వ్యక్తం చేశారు. ఇంచార్జ్‌ల పనితీరు బాగాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ చెందిన కొందరు నేతలు పార్టీ మారుతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. మరోవైపు మునుగోడు స్ట్రాటజీ కమిటీ కన్వీనర్ మధుయాష్కి డుమ్మాకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికను నేతలు ఎవరూ పట్టించుకోవడం లేదు. మరోవైపు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సమావేశం సమయానికి హాజరు కాగా, చాలా మంది నేతలు ఆలస్యంగా వచ్చారు. >>2

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు



## గుడ్‌బైకి మర్రి సిద్ధం!

### గాంధీభవన్‌లో సమాంతరంగా మరో ఆఫీసు నడుస్తోందని ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో మరోసారి అంతర్గత విభేదాలు బయటకు వచ్చాయి. ఆ పార్టీ సీనియర్ నేత మర్రిశశిధర్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీనియర్ నేత మర్రిశశిధర్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే త్వరలోనే పార్టీ నుంచి గుడ్‌బై చెప్పే పరిస్థితులు కనిపిస్తున్నారు. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్‌లపై మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు >>2



బుధవారం హైదరాబాద్‌లో కొత్త సచివాలయ నిర్మాణాలను పరిశీలించిన సిఎం కెసిఆర్ -3లో

# భారతీయ జనతా పార్టీలో ప్రక్షాళన?



### పార్లమెంటు బోర్డు నుంచి గడ్కరీ, యోగి ఔట్

### యెడ్యూరప్ప, లక్ష్మణ్ ఇన్

### ఫడ్నవిస్‌కు ఎన్నికల కమిటీలో చోటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బిజెపి పార్లమెంటరీ పార్టీ బోర్డును అధ్యక్షుడు జెపినడ్డా ప్రక్షాళన చేసారు. ప్రధాన ఇనరేంద్రమోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లు బోర్డులో యధాతథంగా కొనసాగుతుంటే బుధవారం జరిగినప్రక్షాళనలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్పను తీసుకున్నారు. ఇప్పటివరకూ పార్లమెంటరీ బోర్డులో ఉన్న రోడ్లు, హైవేలమంత్రి నితిన్‌గడ్కరీ స్థానంలో కర్ణాటక మాజీ సిఎంను తీసుకున్నారు. అయితే 75 ఏళ్ల వయోపరిమితిని ఉల్లంఘించి మరీ 77 ఏళ్ల వయసున్న యెడియూరప్పను కీలకమైన పార్లమెంటరీ బోర్డుకు నియమించారు. మధ్యప్రదేశ్‌ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను కూడా తప్పించారు. గడ్కరీని తొలగించేందుకు ప్రత్యేకకారణం కూడా ఉంది. ఆయన అంతకుముందు పార్టీ అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. మరో ఇద్దరు మాజీ అధ్యక్షులు హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా సభ్యులుగాకొనసాగుతున్నారు. అంతకుముందు పార్లమెంటరి బోర్డునుంచి పార్టీ అధ్యక్షుడుగా పనిచేసిన ఎల్‌కె అద్వానీస్థానంలో గడ్కరీని నియమించారు. గడ్కరీ స్థానంలో మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్‌ను నియమించారు. బోర్డులో ఐదు ఖాళీలున్నాయి. సీనియర్ నాయకులు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్, అనంత్‌కుమార్‌లు మృతి చెందడం, వెంకయ్యనాయుడిని దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం, కర్ణాటక గవర్నర్‌గా తావర్‌చంద్ గెహ్లోత్‌ను నియమించడంతో ఐదు ఖాళీలు వచ్చాయి. 11 మంది సభ్యులున్న పార్లమెంటరీ బోర్డు 2014నుంచి పునరుద్ధరణజర గలేదు. హోం మంత్రి అమిత్‌షా పార్టీ అధ్యక్షుడుగా ఉన్న సమయంనుంచి కూడా ప్రనక్షాళన జరగలేదు. ఆ తర్వాత జెపినడ్డా, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, షా, రాజ్‌నాథ్‌సింగ్; ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌లు మాత్రమే కొనసాగుతూ వచ్చారు. ఆసక్తికరంగా ఈసారి పార్లమెంటరీ బోర్డులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పను తీసుకువచ్చారు. అంతేకాకుండాయెడియూరప్పను కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యునిగా కూడా నియమించారు. అస్సాం మాజీ సిఎం శరబానంద సోనోవాల్‌ను కూడా పార్లమెంటరీ బోర్డులోనియమించారు. పార్టీ ఓబిసి మోర్చా రాజ్యసభ ఎంపి కె.లక్ష్మణ్ తెలంగాణ ప్రాంతంనుంచి వచ్చిన వారు కావడంతోఆయనకు ప్రాధాన్యత లభించింది. పార్టీచరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక సిక్కుసభ్యుడు ఇక్బాల్‌సింగ్ లాల్‌పురాను బోర్డులో నియమించారు. హర్యానాలోని మహేంద్రఘర్ మాజీ ఎంపి సుధాయాదవ్‌ను కూడా తీసుకున్నారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో మంత్రిగాపనిచేసిన సత్యనారాయణ జతియాను కూడా కమిటీలోకి తీసుకున్నారు. ఇక 15 మంది సభ్యులున్న కేంద్ర ఎన్నికల కమిటీలో మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను తీసుకున్నారు. జాతీయ స్థాయికి ఆయన్ను తీసుకోవాలన్న లక్ష్యంతోనే ఆయనకు ఈ సభ్యత్వం ఇచ్చారు.

**21న మునుగోడులో అమిత్ షా బహిరంగ సభ** 2లో

# ఇద్దరు చిన్నారుల గొంతుకోసి చంపిన తండ్రి

### తానూ గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం

### అతడి పరిస్థితి విషమం

### కోడేరు మండల సమీపంలో దారుణం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 17 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలో దారుణం చోటు చేసుకుంది. ఓ తండ్రి తన కూతురు కొడుకును కత్తితో గొంతుకోసి దారుణంగా హత్యచేశారు. అనంతరం తానూ గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కుడికిల్ల గ్రామానికి చెందిన ఓంకార్(39) తన భార్యా పిల్లలతో కల్సి ద్విచక్రవాహనంపై పెద్దకొత్త పల్లి వైపు వస్తున్నారు. ఈ >>2

# గులాం నబీ అసమ్మతి బావుటా

7లో



బుధవారం హైదరాబాద్‌లో లాసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న ఉన్నతవిద్యామండలి చైర్మన్ లింబాద్రి

# లా కోర్సుకు డాక్టర్లు, ఇంజినీర్లు!

### లా, పిజి లాసెట్‌లో 74% అర్హత.. 3 సంవత్సరాల లాసెట్‌లో 74.76%.. 5 యేళ్ల లాసెట్‌లో 68.57% అర్హత

### పిజి లాసెట్‌లో 91.10% అర్హత.. త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్ పరీక్షకు డాక్టర్ కోర్సు, ఇంజనీరింగ్, బీడీఎస్ కోర్సులు పూర్తి చేసిన వారు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. వారిలో కూడా కొందరు అర్హత సాధించలేకపోయారు. లాసెట్, పీజీ లాసెట్-2022లో 74 శాతం మంది అర్హత సాధించారు. 3 సంవత్సరాల లాసెట్‌లో మొదటి రెండు ర్యాంక్‌లను ఏపీ విద్యార్థులు సొంతం చేసుకోగా.. 3వ ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి సాధించాడు. >>2



హైదరాబాద్‌లోని కవాడిగూడలో ప్రయాణిస్తూ మంగళవారం జాతీయగీతాలాపనలో పాల్గొన్న మహిళా కమిషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డి

# జనగణమన

ప్రధాన కూడళ్లు,ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు,అంగన్‌వాడీ కేంద్రాలు,విద్యా సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థల వద్ద సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. మెట్రో రైళ్లు సహా ఇతర వాహనాలను ఎక్కడికక్కడే నిలిపేసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత జాతీయ గీతం జనగణమన ఆలాపానతో ఊరూ,వాడా,పల్లె,పట్నం మారుమోగాయి. హైదరాబాద్‌లోని అబిడ్స్ జీపీవో సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సిఎం కెసిఆర్ హాజరై ‘ జనగణమన’ ఆలపించారు. కెసిఆర్‌తో పాటు పలువురు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులు,పెద్ద ఎత్తున యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ కమిటీ చైర్మన్ ఎంపీ కేశవరావు,మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్,వేముల ప్రశాంత్‌రెడ్డి, వి.శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బేతి సుభాష్‌రెడ్డి,ఏ. జీవన్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, పలు సంస్థల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముందుగా... అబిడ్స్ చౌరస్తాలోని నెహ్రూ విగ్రహం వద్దకు సిఎం కెసిఆర్ చేరుకున్నారు. 75 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న పండుగ వాతావరణంలో, స్వతంత్ర భారత వజ్రోత్సవ వేళ,శాంతి పావురాన్ని ఎగరవేస్తున్న భారత దేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ విగ్రహానికి సిఎం పుష్పాంజలి ఘటించారు. అ తర్వాత అక్కడే గుమికూడిన వేలాది మంది ప్రజలకు సిఎం కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం వేదిక మీదకు చేరుకున్నారు. వేదిక మీద నుంచి నిర్దేశిత సమయం(11-30)లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించారు. సిఎం కెసిఆర్‌తో పాటు వేదిక మీద ఉన్న కేశవరావుతో సహా పలువురు మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు సిఎస్ సహా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. చౌరస్తాకు నలు దిక్కులా, పలు అంతస్తుల భవనాల మీద నుంచి సిద్ధంగా ఉన్న వేలాది మంది జన సమూహం, సిఎం కెసిఆర్‌తో గొంతు కలిపి ముక్తకంఠంతో జనగణ మన అధినాయక జయహే’ అంటూ ఏకోన్ముఖులై జాతీయ గీతాన్ని ఆలపించారు. దీంతో అబిడ్స్ నెహ్రూ చౌక్ జాతీయ గీతాలాపనలతో ప్రతిధ్వనించింది. ఆ ప్రాంతమంతా దేశభక్తి ఉప్పొంగింది. ‘బోలో స్వతంత్ర భారత్‌కీ జై’ నినాదాంతో నెహ్రూ చైరస్తా ప్రాంగణం మారుమోగింది. అదే సమయంలో ఏక కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎక్కడి వారు అక్కడే నిలబడి దేశభక్తి ప్రజ్వరిల్లగా భరతమాతను తలుస్తూ తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించారు. గీతాలాపన ముగియగానే... జైభారత్... భారత్ మాతాకీ జై, జై హింద్, జై తెలంగాణ అనే నినాదాలు చూస్తూ సిఎం కెసిఆర్ పిడికిలెత్తి నినదించారు. నెహ్రూ విగ్రం సాక్షిగా సిఎం కెసిఆర్‌తో వేలాది గొంతులు భారత్ మాతాకీ జై’ అంటూ ముక్త కంఠంతో నినదించాయి.

**జాతీయ స్ఫూర్తిని నింపాలి మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

స్వాంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు వజ్రోత్సవాలు నిర్వహిస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వికారాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో సామూహిక గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఉచితంగా జాతీయ జెండాలను అందజేసి ఐక్యతను సిఎం కెసిఆర్ చాటారని మంత్రి తెలిపారు.

**అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి: మంత్రి సత్యవతి**

దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన పోరాటాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలన్నదే సిఎం కెసిఆర్ ఉద్దేశమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎనిమిదేండ్ల టిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

**ప్రపంచానికి సరికొత్త సిద్ధాంతాన్ని అందించిన గాంధీజీ: మంత్రి జగదీష్‌రెడ్డి**

అహింసాయుత మార్గాన్ని ఆయుధంగా మలచుకొని... ప్రపంచానికి సరికొత్త సిద్ధాంతాన్ని అందించిన యోధుడు గాంధీజీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. చౌటుప్పల్‌లో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**శతాబ్ది ఉత్సవాల నాటికి ఇండియా శక్తివంతమైన దేశంగా ఎదగాలి: మంత్రి గంగుల**

భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ఇండియా సూపర్ పవర్‌గా ఎదగాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సామూహిక గీతాలాపన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని గీతా భవన్ వద్ద విద్యార్థులు,నగరవాసులతో కలిసి వారు సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.

**అమరుల స్ఫూర్తితో యువత విజయాలు సాధించాలి: మండలి చైర్మన్ గుత్తా**

అమరుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న రంగాల్లో విజయాలను సాధించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

**స్వాంత్ర్య వజ్రోత్సవాలు ఓ అద్భుత ఘట్టం: మంత్రి నిరంజన్‌రెడ్డి**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఓ అద్భుత ఘట్టమని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. వజ్రోత్సవాల నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన సందర్భంగా మంత్రి స్వయంగా తయారు చేయించిన 3వేల అడుగుల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు.

**శాంతి కపోతాన్ని,త్రివర్ణపు బెలూన్లను గాలిలోకి వెగురవేసిన మంత్రి ఇంద్రకరణ్**

నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో అటవీ,పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. శాంతి కపోతాన్ని,త్రివర్ణపు బెలూన్లను గాల్లోకి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కె.విజయలక్ష్మీరెడ్డి, కలెక్టర్ ముశ్రరప్ ఫారూఖీ అలీ ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 541721
2nd Prize Rs.7000/- 47527
3rd Prize Rs.3500/-
06688 08465 16533 29200 31954
47104 58054 82334 83798 87442
4th Prize Rs.200/-
0678 3199 3351 4770 5798 6392 7149
8640 8943 9392
5th Prize Rs.100/-
0000 0628 0724 1225 1741 3362 3632
4739 5133 9250
6th Prize Rs.50/-
0008 2234 3347 4662 6217 7498 9089
0288 2415 3393 4698 6299 7508 9108
0462 2448 3490 4882 6310 7554 9264
0754 2477 3525 4990 6368 7712 9304
0764 2589 3757 5088 6387 7879 9440
0860 2638 3764 5268 6406 7978 9567
1046 2905 3791 5317 6764 8121 9572
1252 2909 4091 5328 6789 8528 9793
1396 2929 4189 5449 6959 8529 9831
1497 2960 4260 5604 7113 8535 9886
1798 3053 4270 5731 7118 8584
1815 3174 4274 5987 7132 8604
1931 3228 4407 6000 7191 8620
1969 3323 4410 6156 7203 8885
2116 3346 4635 6184 7383 8978

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 625749
2nd Prize Rs.7000/- 34648
3rd Prize Rs.3500/-
07913 17807 32765 39514 46946
71878 74235 86898 94391 94414
4th Prize Rs.200/-
0085 0241 0623 1474 3283 6548 7136
8431 8639 9904
5th Prize Rs.100/-
0209 1257 1401 1805 3850 4429 6755
7385 8225 8803
6th Prize Rs.50/-
0132 1203 2079 3703 5813 7409 8819
0158 1249 2154 3785 5839 7494 8902
0327 1282 2319 3816 5910 7515 8954
0331 1318 2381 4015 6180 7632 9155
0416 1412 2505 4021 6436 7635 9257
0565 1462 2738 4494 6751 7685 9525
0689 1502 2766 4502 6945 7980 9717
0790 1806 2806 4540 7036 8069 9860
0889 1816 2961 4944 7063 8110 9910
0905 1885 3030 4946 7106 8446 9991
0916 1894 3048 5234 7127 8510
1053 1906 3100 5549 7180 8533
1109 1992 3281 5618 7207 8583
1123 2008 3419 5686 7258 8707
1131 2049 3513 5759 7359 8759

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:16/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 857572
2nd Prize Rs.7000/- 24477
3rd Prize Rs.3500/-
27760 32173 51665 63489 77191
86908 86942 87395 90279 95452
4th Prize Rs.200/-
0740 1510 1563 3087 4989 5124 5387
6960 9232 9456
5th Prize Rs.100/-
0666 1134 2678 3671 3684 5759 7872
9142 9382 9870
6th Prize Rs.50/-
0027 1153 3650 5479 6585 8088 9536
0077 1459 3832 5489 6638 8170 9539
0087 1649 3902 5499 6670 8172 9634
0088 1854 3965 5641 7043 8357 9659
0108 2131 3969 5795 7281 8421 9721
0121 2308 3991 5799 7329 8717 9773
0196 2342 4224 5864 7403 8742 9801
0276 2382 4292 6014 7404 8972 9805
0335 2571 4368 6016 7473 9217 9815
0368 2858 4705 6338 7479 9220 9822
0397 2921 4950 6371 7589 9224
0474 2943 5088 6383 7666 9395
0693 3214 5245 6393 7755 9434
0745 3556 5281 6400 7823 9465
1027 3606 5369 6547 8026 9488

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 173318
2nd Prize Rs.7000/- 41154
3rd Prize Rs.3500/-
30409 32257 39748 43244 60271
67013 70231 78493 82587 92742
4th Prize Rs.200/-
0594 1408 1665 4087 4164 4747 6123
6365 9070 9935
5th Prize Rs.100/-
0657 1734 1745 1796 2143 5507 5638
7360 7846 7934
6th Prize Rs.50/-
0301 3193 4320 5909 7031 7835 9688
0312 3262 4524 6087 7094 7945 9696
0351 3293 4806 6285 7118 8012 9767
0737 3464 4896 6298 7128 8220 9814
0740 3548 4956 6305 7190 8255 9832
0967 3605 5051 6477 7204 8265 9853
1531 3697 5202 6565 7231 8300 9862
1574 3733 5213 6649 7318 8491 9903
1828 3843 5411 6669 7493 8916 9987
2083 3922 5487 6707 7539 8942 9991
2098 3940 5561 6746 7540 8950
2177 4192 5577 6805 7543 8971
2406 4224 5586 6945 7571 9056
2893 4236 5587 6970 7655 9106
2902 4262 5630 6984 7801 9424

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 476536
2nd Prize Rs.7000/- 23976
3rd Prize Rs.3500/-
08216 16849 20280 30896 32063
33566 44224 47326 76588 85237
4th Prize Rs.200/-
1657 2081 2585 3058 4193 4526 4915
5872 6289 8286
5th Prize Rs.100/-
1255 1336 1887 2882 3206 3765 5376
6581 6603 7496
6th Prize Rs.50/-
0028 1221 2513 3778 5742 7043 8869
0034 1299 2825 3832 5799 7266 8883
0115 1342 3031 3877 5826 7304 9275
0183 1399 3065 3988 5861 7316 9320
0250 1745 3124 4175 5880 7321 9528
0360 1748 3157 4199 5884 7383 9694
0589 1838 3188 4400 5984 7444 9723
0595 2058 3260 4684 6094 7467 9734
0660 2066 3273 4760 6117 7616 9867
0664 2111 3281 5165 6229 7823 9962
0684 2139 3360 5255 6494 7975
0978 2196 3439 5410 6570 8006
1026 2411 3473 5418 6647 8269
1054 2435 3609 5441 6698 8342
1079 2496 3683 5544 7011 8473

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 568683
2nd Prize Rs.7000/- 00574
3rd Prize Rs.3500/-
05739 22067 37870 41764 58744
83742 88012 91937 92519 93364
4th Prize Rs.200/-
0057 1954 2603 2614 2751 3560 7635
7816 8218 9701
5th Prize Rs.100/-
0225 2949 3852 5203 7732 7938 8258
9023 9623 9629
6th Prize Rs.50/-
0419 1415 3200 3952 5253 7034 8342
0431 1449 3229 3985 5409 7065 8386
0520 1653 3311 4287 5488 7139 8588
0548 1728 3340 4385 5623 7156 8592
0650 1844 3349 4487 5677 7246 8711
0797 1890 3358 4520 5788 7365 9095
0843 1950 3465 4631 5892 7392 9165
0846 2235 3616 4667 5896 7430 9209
0950 2299 3630 4733 6025 7799 9487
1006 2779 3705 4820 6126 7865 9769
1036 2913 3713 4852 6419 7922
1109 2938 3751 4879 6468 7945
1130 3034 3851 4925 6584 7949
1199 3070 3861 5178 6961 7959
1379 3157 3917 5213 7003 8157

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 164786
2nd Prize Rs.7000/- 56411
3rd Prize Rs.3500/-
02838 13869 15779 20351 35017
41329 53798 57635 63709 65777
4th Prize Rs.200/-
1821 3480 5371 5519 6844 7274 8285
8865 9507 9659
5th Prize Rs.100/-
2440 2887 3824 4063 4197 4536 5101
5277 5348 9384
6th Prize Rs.50/-
0286 1762 3278 4463 6642 7899 9037
0361 1919 3325 4765 6832 8075 9153
0658 1970 3344 4862 6892 8076 9210
0824 2000 3594 4969 6899 8179 9251
0853 2122 3621 5000 6929 8191 9373
0858 2175 3636 5132 6984 8239 9478
1105 2197 3730 5356 7047 8278 9528
1131 2225 3761 5425 7323 8299 9606
1173 2403 3942 5450 7353 8483 9883
1196 2890 3946 5525 7374 8628 9993
1293 2998 4024 6324 7401 8644
1322 3083 4053 6328 7578 8708
1387 3102 4156 6347 7586 8841
1480 3132 4219 6466 7653 8907
1561 3276 4373 6549 7776 8952

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 234380
2nd Prize Rs.7000/- 04199
3rd Prize Rs.3500/-
04291 30334 40197 40762 44166
55919 67516 80691 82141 98095
4th Prize Rs.200/-
1411 1462 1737 2162 2413 5468 6195
7137 8402 8989
5th Prize Rs.100/-
0377 0447 1350 1402 1605 2806 3001
6017 6905 9221
6th Prize Rs.50/-
0032 1073 3059 4637 6309 8001 9381
0035 1487 3094 4654 6317 8025 9690
0106 1743 3234 4925 6379 8218 9707
0155 1864 3440 5034 6393 8257 9732
0349 1882 3606 5186 6483 8317 9747
0387 1962 3681 5253 6487 8329 9872
0427 2087 3736 5306 6873 8370 9895
0464 2257 3778 5311 6981 8491 9902
0497 2352 3961 5391 7037 8512 9933
0539 2514 3975 5505 7073 8549 9954
0680 2652 3996 5660 7326 8923
0789 2765 4071 5733 7550 8968
0880 2805 4336 5808 7658 9001
1006 2816 4426 5993 7845 9017
1053 2998 4454 6226 7894 9268

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 375427
2nd Prize Rs.7000/- 57309
3rd Prize Rs.3500/-
05876 07654 12973 15080 17091
28525 37501 65927 89604 91162
4th Prize Rs.200/-
1373 1470 2514 2538 5022 5728 6100
6198 6690 7876
5th Prize Rs.100/-
0269 2413 2493 2737 4370 4824 5428
5578 8265 8484
6th Prize Rs.50/-
0220 1906 3831 4499 6169 7621 9069
0307 2189 3838 4510 6252 7655 9132
0376 2350 3842 4684 6342 7813 9204
0653 2357 3843 4733 6510 7828 9384
0799 2412 3856 4811 6547 7938 9698
1161 2492 3872 4905 6554 7953 9754
1201 2585 3897 4997 6604 7973 9802
1239 2637 4042 5161 6637 8028 9854
1365 3093 4140 5219 6651 8108 9898
1411 3128 4187 5240 6809 8205 9963
1414 3213 4247 5243 6829 8224
1485 3245 4256 5442 6955 8318
1572 3425 4302 5508 7115 8483
1611 3698 4304 5698 7200 8668
1896 3793 4382 5960 7554 8857

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 563161
2nd Prize Rs.7000/- 42920
3rd Prize Rs.3500/-
06218 06586 25414 30887 45576
49984 64018 86656 89376 91743
4th Prize Rs.200/-
1502 1567 2621 3354 4201 4716 6084
6597 9310 9350
5th Prize Rs.100/-
2725 3332 3643 3863 4130 5078 5319
8886 8888 9274
6th Prize Rs.50/-
0014 1111 2738 3805 5188 6844 9136
0039 1262 2781 3909 5390 7601 9206
0159 1267 2845 3974 5635 7608 9333
0223 1351 2983 3980 5732 7688 9511
0337 1568 3115 4111 5773 8012 9567
0426 1620 3169 4151 5798 8050 9665
0489 1876 3197 4260 5799 8137 9672
0529 1883 3226 4261 5897 8173 9790
0546 2144 3232 4335 6092 8212 9820
0576 2252 3244 4474 6239 8393 9993
0710 2349 3299 4764 6271 8598
0718 2455 3324 4779 6402 8845
0859 2574 3666 4804 6475 8850
0873 2660 3737 4940 6595 8941
0924 2670 3753 5051 6658 9092

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 672624
2nd Prize Rs.7000/- 15114
3rd Prize Rs.3500/-
15516 26358 37221 37906 48626
59830 61426 72834 83325 94532
4th Prize Rs.200/-
0500 1655 3521 4516 5750 6835 7131
7531 7977 8214
5th Prize Rs.100/-
0132 0349 2378 3417 4342 6392 7505
8742 9000 9929
6th Prize Rs.50/-
0044 1575 2604 3770 5257 6715 8640
0158 1666 2693 4002 5385 6938 9099
0197 1669 2779 4231 5398 7023 9147
0221 1686 2882 4265 5431 7162 9221
0225 1702 2909 4270 5455 7196 9442
0318 1829 3077 4363 5550 7637 9473
0498 1902 3148 4593 5780 7767 9506
0560 2024 3201 4608 5874 7773 9713
0984 2081 3358 4629 5891 7870 9796
1030 2203 3361 4748 5972 7872 9954
1218 2206 3397 4824 6249 8388
1222 2243 3467 4866 6279 8391
1323 2274 3687 5020 6403 8421
1390 2464 3726 5097 6421 8432
1443 2579 3769 5113 6661 8587

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 719146
2nd Prize Rs.7000/- 82726
3rd Prize Rs.3500/-
14699 14955 25615 36112 47678
58334 69236 71442 82319 93640
4th Prize Rs.200/-
0041 0401 3703 3825 4063 4935 4949
6319 7429 8597
5th Prize Rs.100/-
0141 2031 4155 4498 5257 5802 6114
7448 7561 8358
6th Prize Rs.50/-
0287 1986 3339 4339 5109 6821 8724
0360 2275 3378 4350 5331 7001 8772
0505 2327 3513 4358 5376 7018 8793
0585 2330 3590 4424 5836 7192 8843
0677 2333 3733 4445 5932 7217 8867
0895 2583 3775 4461 6056 7322 9180
0929 2671 3848 4514 6072 7572 9313
0967 2790 3863 4588 6194 7658 9564
0991 2818 3902 4689 6283 7894 9713
1112 2880 3981 4706 6386 7922 9742
1144 2923 4172 4734 6435 7934
1152 2974 4205 4740 6612 7982
1522 3085 4225 5022 6638 8223
1612 3127 4254 5071 6655 8400
1695 3238 4284 5107 6740 8591



కళాకారుల వేదిక కూలడంతో పరుగులు తీస్తున్న జనం

# సిఎం కెసిఆర్ సభలో అపశ్రుతి

## కూలిన కళాకారుల వేదిక.. పరుగు తీసిన జనం

**వికారాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ మంగళవారం రావడం జరిగింది. కేసీఆర్ సభా ప్రాంగణానికి చేరుకునే సరికి భారీగా ప్రజలు తరలివచ్చారు. వేదిక ముందు సరిపడా కుర్చీలు లేకపోవడంతో సభా వేదిక పక్కన ఉన్న కళాకారుల వేదిక పైకి ఎక్కి కూర్చున్నారు. సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభమైన కొద్ది నిమిషాల వ్యవధిలోనే కళాకారుల వేదిక ఒక్కసారి కూలింది. దీంతో అక్కడ ఉన్న జనం ఏమి జరుగుతుందో తెలియక ఉరుకులు పరుగులు పెట్టారు. దీంతో పోలీసులు వెంటనే అప్రమత్తమై ఏమి జరుగలేదంటూ సభికులకు నచ్చచెప్పారు. దీంతో పరుగులు తీసిన జనం కాస్త సమయం గడిచాక తేరుకుని సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారు. దీంతో సభా ప్రాంగణం కొద్ది సేపు గంధరగోళ పరిస్థితి నెలకొంది.

# సిఎం కాన్వాయ్‌ని అడ్డుకున్న బిజెపి నాయకులు

**వికారాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ కాన్వాయ్‌ను బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్ ద్వారా వచ్చారు. పట్టణంలోని లాలగూడ సమీపంలో నిర్మించిన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ రోడ్డు మార్గం ద్వారా వెళ్తుండగా, డీఎస్పీ కార్యాలయం ముందు వరకు సీఎం కాన్వాయ్ చేరుకోగానే ఒక్కసారిగా బీజేపీ నాయకులు రోడ్డుపైకి వచ్చి సీఎం గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అక్కడే ఉన్న వికారాబాద్ డీఎస్పీ, ఇతర పోలీసు సిబ్బంది బీజేపీ నాయకులను పక్కకు నెట్టి సీఎం కాన్వాయ్‌ను ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు. వెంటనే బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం కేసీఆర్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా ప్రసంగంలో సైతం అడ్డుకున్న బీజేపీ నాయకులను మళ్ళి మళ్ళి ప్రస్తావించి చురకలు పెట్టే ప్రయత్నం చేశారు. అడ్డుకున్న బీజేపీ నాయకులు మాత్రం సీఎం కాన్వాయ్‌ను అడ్డుకుని తమ సత్తా చాటుకున్నామంటూ కాలర్ ఎగరేశారు. బీజేపీ నాయకులు చేసిన పనికి స్తానిక పోలీసులకు చెమటలు పట్టాయని పలువురు పేర్కొంటున్నారు.



సిఎం కాన్వాయ్‌ని అడ్డుకుంటున్న బిజెపి నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



వికారాబాద్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం జిల్లాకలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్

# తెలంగాణకు శత్రువు

రైతుబీమా, పేదలకు పింఛన్లు, ఇంటింటా భగీరథ జలాలు అందిస్తుండగా బీజేపీ సర్కార్‌కు కంటగింపుగా మారిందని వ్యాఖ్యానించారు. ఇలాంటి పథకాలు ఉచితాలంటూ దుష్ప్రచారం చేస్తూ వాటిని రద్దు చేయమనడం సిగ్గు చేటని మండిపడ్డారు. పేద ప్రజలు చల్లగా బతకడం మోడీకి ఇష్టం లేదని, దేశ సంపదను బడా వ్యాపారులకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. తక్కువ ధరకు లభించే సింగరేణి బొగ్గు కన్నా అధిక ధరకు లభించే సింగపూర్ బొగ్గుపైనే ఆయన మమకారం చూపుతున్నారన్నారు. తన పర్యటనను అడ్డుకోవాలని యత్నించిన ఒకరిద్దరు చవటలు కృష్ణా జలాలను రాకుండా అడ్డుకుంటున్న కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ముందా అంటూ ప్రశ్నించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని పక్కా తెచ్చి వికారాబాద్ జిల్లాలో 4 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని కేసీఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణలో అడుగు పెట్టాలని కొన్ని గుంట నక్కలు కాచుకు కూర్చునాయని వ్యాఖ్యానించారు. ఈ సంపదను పీక్కుతిందామనే దురాశతో ఉన్నాయని, వాటిని ఎక్కడికక్కడే పాతి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం అటుకులో.. అన్నమో తిని సాధించామని అన్నారు. ప్రజల ఆశీస్సులతో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి దేశంలోనే నెంబర్‌వన్ అయ్యామని తెలిపారు. 57 ఏళ్లుగా పడిన భయంకరమైన కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే గట్టెక్కుతున్నామని ఆయన చెప్పారు. ఉచిత కరెంటు, భగీరథ, పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలపై గ్రామాల్లో చర్చ జరగాలన్నారు. జిందాబాద్‌లకు స్వస్తి పలికి రాజకీయ చైతన్యం తీసుకురావాలని సూచించారు. యువకులు, విద్యావంతులు, పెద్దలు, మహిళలు తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన పురోగతిపై చర్చ జరపాలని సీఎం తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి పథకాలు తీసుకువచ్చి అగ్రగామిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరిగాయని గుర్తు చేశారు. ఇక్కడ ఎకరా భూమి అమ్ముకుని పొరుగు రాష్ట్రాల్లో మూడెకరాల భూములు కొంటున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. కర్నాటకలో ఉన్న బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై సరిహద్దు ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు వివరించాలన్నారు. రాయచూరు జిల్లా వాళ్లు తెలంగాణలో కలపాలని కోరుతున్న విషయం వాస్తవం కాదా అన్నారు. త్వరలో సరిహద్దు కర్నాటక నియోజకవర్గాలను వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలతో వెళ్లి సందర్శించాలని సూచించారు. అక్కడ అమలువుతున్న పనికిమాలిక పథకాలను, తెలంగాణ పథకాలను బేరీజు వేసి వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత చేపట్టాలని కేసీఆర్ వివరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ అధ్యక్షత వహించగా మంత్రులు సబితారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్, స్మితా అగర్వాల్, జడ్పీ చైర్‌పర్సన్ పీ.సునీతారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, పీ.నరేందర్‌రెడ్డి, కే.మహేష్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, వాణీదేవి, కలెక్టర్ నిఃల, ఎస్పీ కోటిరెడ్డి, బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్‌పటేల్, నాగేందర్‌గౌడ్, బైండ్ల విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్లు చిగుర్లపల్లి మంజుల, తాటికొండ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

## వారం - వర్జ్యం

17-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
షష్ఠి రా.11-31; అశ్విని రా.1-53
వర్జ్యం రా.9-47 ల 11-25
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. విద్యార్థులకు సానుకూలంగా ఉంటుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. స్త్రీలకు బాగుంటుంది. చర్చలు వాయిదా.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శత్రువులు మిత్రులుగా మారతారు.

**వృశ్చికం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** భూ వివాదాలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 406

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు16:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 406కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,29,873పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 27,348మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 3,70, 43,665 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,22, 667మంది కోలుకోగా (99.13శాతం) మంగళవారం 494మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 3095కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 177 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో1,భద్రాద్రి కొత్తగూడెంలో3, జగిత్యాలలో5, జనగామ్‌లో5, జయశంకర్ భూపాలపల్లిలో2, జోగులాంబ గద్వాలలో2, కామారెడ్డిలో6, కరీంనగర్‌లో11, ఖమ్మంలో10, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్‌నగర్‌లో14, మహబూబాబాద్‌లో2, మంచిర్యాలలో6, మెదక్‌లో9 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# పాల ధర పెంపు

రేట్లు ఈ నెల 17వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. ఇంధనం, రవాణా, పశువుల దాణా ఖర్చు పెరగడంతో పాల ఉత్పత్తి, నిర్వహణ భారంగా తయారైందని అమూల్, మదర్ డెయిరీ సంస్థలు పేర్కొన్నారు. అందుకే పాల ధరను పెంచాల్సి వచ్చిందని వెల్లడించాయి. రెండు రూపాయల పెంపుతో అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కత్తా, ముంబాయితో సహా అన్ని మార్కెట్‌లో అమూల్ గోల్డ్ మిల్క్ లీటరు ధర 31 రూపాయలకు చేరుకోనుంది. అలాగే హైదరాబాద్‌లోనూ అమూల్, మదర్ డెయిరీ పాల ధరలు 2 రూపాయలు పెరగనున్నాయి. అమూల్ తాజా మిల్క్ ధర లీటరుకు 25 రూపాయలు, అమూల్ శక్తి పాల ప్యాకెట్ ధర 28 రూపాయలకు పెరగనుంది. ఈ పెంచిన కొత్త ధరలు అన్ని పాల రకాలకు వర్తిస్తాయని అమూల్ సంస్థ తెలిపింది. మరోవక్క మదర్ డెయిరీ ఫుల్ క్రీమ్ మిల్క్ ధర 61 రూపాయలకు చేరుకోనుంది. డబుల్ టోన్డ్ మిల్క్ ధర లీటరు 45 రూపాయలకు పెరగనుంది. బల్క్ వెండెడ్ మిల్క్ అంటే టోకెన్ మిల్క్ లీటరు ధర 46 రూపాయల నుండి 48 రూపాయలకు పెంచింది. గత ఐదు నెలల్లో కంపెనీ ఇన్‌పుట్ ఖర్చులు దాదాపు 11 శాతం పెరిగాయని మదర్ డెయిరీ యాజమాన్యం వెల్లడించింది. అందువల్లే పాల ధరలను పెంచాల్సి వచ్చిందని స్పష్టం చేసింది.

## అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కరోనా పాజిటివ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 16:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కరోనా పాజిటీవ్ బారిన పడ్డారు. మంగళవారం జలుబు,జ్వరం లక్షణాలు ఉండటంతో కోవిడ్ టెస్ట్ చేయించుకున్న స్పీకర్ పోచారంకు పాజిటీవ్‌గా రిజల్ట్ వచ్చింది. ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా లేదని చెప్పిన వైద్యులు,కొన్ని రోజులు హోం ఐసోలేషన్‌లో ఉండాలని సూచించారు. గత కొన్ని రోజులుగా తనను కలిసిన తనతో సన్నిహితంగా ఉన్న వారందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా లక్షణాలు ఉంటే కోవిడ్ టెస్ట్ చేయించుకోవాలని స్పీకర్ పోచారం కోరారు. స్పీకర్‌కు కరోనా సోకడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

## నేడు లాసెట్-2022 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 3 సంవత్సరాల లా కోర్సు తోపాటు.. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా, ఎల్ఎల్ఎంలో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2022 ఫలితాలను నేడు (బుధవారం) విడుదల చేయనున్నారు. ఫలితాలను సాయంత్రం 3.30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, లాసెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి విడుదల చేయనున్నారు. జులై 21న 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను 2 సెషన్‌లలో నిర్వహించగా.. జులై 22న 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు తోపాటు ఎల్ఎల్ఎంలో ప్రవేశాల కోసం పరీక్షను ఒక సెషన్‌లో నిర్వహించారు. 3 సంవత్సరాల లా కోర్సుకు 80.60 శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. 5 సంవత్సరాల కోర్సుకు 82.6 శాతం, ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్షకు 84.2 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జులై 21న జరిగిన 3 సంవత్సరాల లా కోర్సుకు 24,938 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 20,107(80.6 శాతం) హాజరయ్యారు. జులై 22న జరిగిన 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుకు 7506 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6207 మంది (82.6 శాతం) పరీక్షకు హాజరయ్యారు. పీజీ లా కోర్సు ప్రవేశ పరీక్షకు 3094 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2607 మంది (84.2 శాతం) పరీక్షకు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ మధుయాష్కీగౌడ్

## దోపిడీ నాయకులను ఓడించడమే కాంగ్రెస్ ధ్యేయం

### రూ. 22 వేల కోట్ల కాంట్రాక్టులకు బిజెపికి అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డి

**మర్రిగూడ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని మోసం చేసిన ద్రోహి అని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భారత్ గార్డెన్‌లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. స్వచ్ఛమైన కార్యకర్తలు పార్టీ నుండి ఎక్కడికి వెళ్లరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాజగోపాల్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరగొట్టిన బిజెపి పార్టీకి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి పతనం ప్రారంభమైందని ఆయన ధ్వజమెత్తారు. బిజెపి గెలిస్తే సిక్కుల ఊచకోత తప్పదన్నారు. అలాంటి మతతత్వ పార్టీకి వెళ్లి రాజగోపాల్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజగోపాల్‌రెడ్డికి ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవుల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించి పార్టీ గుర్తుపై గెలిచేలా చేస్తే తన స్వంత వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడారని మండిపడ్డారు. టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ దోచుకున్న, దాచుకున్న దోపిడి నాయకులను మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ. 22 వేల కోట్ల కాంట్రాక్టుల కోసం తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలేసి బిజెపి పంచన చేరారని విమర్శించారు. నిజాం పాలన కాలంలో రజాకార్లను తరిమికొట్టిన విధంగా దేశం నుండి మతతత్వ బిజెపిని కూడా తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన వ్యక్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేంరెడ్డి నరేందర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, అనిల్‌కుమార్, పాల్వాయి స్రవంతిరెడ్డి, చల్లమల్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, మల్లు రవి, పున్నా కైలాష్‌నేత, చండూరు ఎంపిపి పల్లె కళ్యాణి, అధికార ప్రతినిధి రియాజ్, పల్లె రవికుమార్, అంజన్‌కుమార్ యాదవ్, విజయరామారావు, మహిళా అధ్యక్షురాలు దీపికారెడ్డి, నూన్సావత్ భిచ్చునాయక్, కాకులవరం అశోక్‌రెడ్డి, భీమానాయక్, అనిల్‌రెడ్డి, కుక్కడపు ముత్యాలుగౌడ్, మాడెం వెంకటయ్య, రాములు, తిరుపతయ్య, పోలగోని యాదయ్య, ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ట్రాన్స్‌కో ఎఇ

**హుజూర్‌నగర్‌టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** బిల్లులు చేయడానికి కాంట్రాక్టర్ నుండి డబ్బులు డిమాండ్ చేశాడు. లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కోదాడలో మంగళవారం జరిగింది. విచారణకు హుజూర్‌నగర్ డీఈ ఆఫీస్‌కు వచ్చిన ఏసిబి డీఎస్పీ కృష్ణగౌడ్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేళ్ళచెరువు మండలం కందిబండ గ్రామానికి చెందిన తిరుపతమ్మ ఎస్వీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో 2017లో విద్యుత్ కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకున్నారు. ఆమె తమ్ముడు గుంజ రాజేష్ కాంట్రాక్ట్ పనులు, బిల్లులు చేయించడంలో ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. కాగా దీనికి సంబంధించి 2021లో 23 పనులకు సంబంధించి రూ.13 లక్షలు బిల్లులు చేశారు. మరో 18 బిల్లులకు సంబంధించి పెండింగ్‌లోఉన్న బిల్లులు క్లియర్ చేయడానికి మేళ్ళచెరువు ట్రాన్స్‌కో ఏఈ గోవిందరాజు 5 శాతం కమీషన్ చొప్పున రూ.54 వేలు ఇవ్వాలని గుంజ రాజేష్‌ను డిమాండ్ చేశాడు. అందుకు సంబంధించి గత నెలలో బలవంతం చేసి రూ.22 వేలు లంచం తీసుకున్నాడు. మరో రూ.29 వేలు తీసుకు వస్తే నే బిల్లులు చేస్తామని మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో కోదాడ ఎల్ఐసి ఆఫీస్ వద్దకు పిలి పించాడు. రాజేష్‌ను లంచం డబ్బులు తన కార్ డాష్‌బోర్డులో పెట్టమని చెప్పడంతో అక్కడకు తమ సిబ్బందితో వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు. హుజూర్‌నగర్ డీఈ ఆఫీస్‌లో ఫైల్స్ పరిశీలన చేసి విచారణ పూ ర్తయిన తర్వాత బుధవారం నాంపల్లి స్పెషల్ కోర్టులో నిందితుడిని హాజరుపరుస్తామని చెప్పారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే బాధితులు 1064 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.



గోవిందరాజు

# జనగణమన ఆలాపనకు విస్తృత ఏర్పాట్లు

### ● అన్ని కూడళ్లల్లో ఒక నిముషంపాటు ఆగిన ట్రాఫిక్
### ● ఎక్కడివారు అక్కడే గీతాలాపన

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నాడు ఉదయం 11.30 గంటల కు నిర్వహించిన జాతీయ గీతాలాపన విజయవంతమయ్యింది. జాతీయ గీతాలాపన పురస్కరించుకుని ఒక నిమిషం పాటు రాష్ట్రంలోని అన్నిచోట్ల ట్రాఫిక్ ఆగిపోగా అం తకు అరగంట ముందు నుంచే పోలీసు, పౌర విభాగాలు ఆయా ప్రాంతాలలో ప్రజలను, వాహనదారులను జాతీయ గీతాలాపనలో పాలుపంచుకునేలా చేయడంలో సఫ లమయ్యాయి. హైదరాబాద్ వరకు వస్తే పురాతనమైన అబిడ్స్ చౌరస్తాలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం సాక్షిగా సిఎం కెసిఆర్ సహా మ ంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ గీతాలాపన చేశారు. ఇతర ప్రాంతాలలో ప్రజా ప్రతినిధులు, ఆయా విభాగాల అధికారులు, పౌరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల ప్రజల చేత జాతీయ గీతాలాపన చేయించాలన్న సర్కారు సంకల్పం నెరవేరింది.

స్వాతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సర్కారు చేబట్టిన పలు కార్యక్రమాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. ఇప్పటికే పంద్రాగస్టు రోజున ప్రతీ ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా చేయడంలో సఫలమైన సర్కారు మంగళవారం నాడు ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారిచేత జాతీయ గీతాన్ని ఆలపించేలా చేసింది. ఇందుకోసం పోలీసు, పౌర విభాగాలు వారం రోజులుగా అనేక కసరత్తులు చేబట్టాయి. ఉదయం 11.30 గంటలకు ఎక్కడి ప్రజలు అక్కడ వుండేలా చూడడం ఇందులో మొదటిది. ఇందుకోసం ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఏక కాలంలో రెడ్ లైట్లు వచ్చేలా చేశారు. అనంతరం 11.30కి ఐదు నిమిషాల ముందు పోలీసులు, పౌర విభాగాల అధికా రులు రహదారులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ గీతాలాపనకు సిద్ధం చేశారు.

ఇక 11.30 గంటల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల సైరన్‌లు మోగగా నే ఎక్కడికక్కడ అంతకు ముందు ఏర్పాటు చేసిన మైక్‌ల నుంచి జాతీయ గీతం ప్రసారం అయ్యింది. దీంతో రహదారులపై వాహనదారులు, కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, అంతర్గత రోడ్లపై వున్న వారు ఆగిపోయి జాతీయ గీతాలాపనలో పాల్గొని భారతమాతకు వందనం సమర్పించారు. ఈ సమయంలో నగరంలోని మెట్రో రై ళ్లు కూడా నిమిషం పాటు ఆగిపోగా అందులోని సిబ్బంది, ప్రయాణీకులు జాతీయ గీతాలాపన చేసి, భారతమాత పట్ల తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ గీతా లాపన పురస్కరించుకుని ఒక అపురూపమైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. నిమిషం పాటు ట్రాఫిక్ ఆగిపోయిన సమయంలో రహదారులంతా బోసిపోగా ప్రజలు రెండు వైపులా నిలిచి జాతీయ గీతాలాపన చేయగా, రహదారులపై వున్న వాహనదారులు అక్కడి నుంచే జాతీయ గీతాన్ని ఆలపించారు. జాతీయ గీతాలాపన ముగిసిన తరువాత ట్రాఫిక్ తిరిగి మామూలు స్థాయికి చేరుకుంది. వాహనాలు యధావిధిగా రాకపోకలు సాగించాయి.



**అబిడ్స్ సర్కిల్‌కు భారీ స్థాయిలో అలంకరణ..**

**పండిట్ నెహ్రూ విగ్రహానికి పూలమాల**

ఇదిలా వుండగా జాతీయ గీతాలాపనలో భాగంగా సిఎం కెసిఆర్ అబిడ్స్ చౌరస్తాలో పాల్గొన్నారు. ఆయనతో పాటు మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, పౌర విభా గాల అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. సిఎం పాల్గొనే కార్యక్రమం నేపథ్యంలో అబిడ్స్ చౌరస్తాను సుందరంగా అలంకరించారు. పూల మొక్కలు, గ్రీన్ కార్పెట్ సహా అన్ని హంగులతో సుందరీకరించారు.

ఇక ఈ చౌరస్తాలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూల మాల వేయడంతో పా టు విగ్రహం చుట్టూ అందంగా అలంకరణ చేశారు.

ఒక మాటలో చెప్పాలంటే నవంబర్ 14వ తేదీన జరిగే బాలల దినోత్సవం రోజున కూడా అబిడ్స్ సర్కిల్‌లోని జవ హర్ లాల్ నెహ్రూ విగ్రహానికి ఇంతగా అలంకరించిన సందర్భాలు లేవు.

## దేశం మొత్తానికే తెలంగాణ దిక్సూచి

### సాంఘిక సంక్షేమ మంత్రి ఈశ్వర్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** వివిధ అంశాల్లో దేవం మొత్తానికి తెలంగాణ దిక్సూచిగా మారిందని సాంఘిక సంక్షేమ మంత్రి కె ఈశ్వర్ అన్నారు. హైదరాబాద్ శివార్లలోని గౌలిదొడ్డి ఎస్సీ గురుకుల కళాశాలలో మంగళవారం జాతీయ గీతాలాపన కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమాన్ని ఉరకలెత్తించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఈ దిశగానే ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని చెప్పారు. అదే దృఢసంకల్పంతో అన్ని రంగాల్లోనూ తెలంగాణను గొప్పగా ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు. ఇందుకు సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలే నిదర్శనమన్నారు. గురుకులాలు సాధిస్తున్న అత్యుత్తమ ఫలితాలు, విజయాలు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణంగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన పాటలు, ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# గవర్నర్‌ను అవమానాలకు గురిచేస్తున్న సర్కార్

### సంప్రదాయాలను మంటగలుపుతున్న సిఎం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం గవర్నర్‌ను అడుగడుగునా అవమానపరుస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

గవర్నర్‌ను కెసిఆర్ ప్రభుత్వం అమానాలకు గురిచేస్తుందన్నారు. టిఆర్ఎస్ సర్కారును ప్రజలు పాతరేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఓటమి భయంతోనే సిఎం కెసిఆర్ తప్పుల మీద తప్పులుచేస్తున్నా రంటూ విమర్శలు గుప్పించారు. గవర్నర్ ఎట్ హోం కార్యక్రమానికి గైర్హాజరువుతూ సంప్రదాయాలను మంట గల్పుతున్నారన్నారు. గవర్నర్ పర్యటనలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకపోవడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రపై టిఆర్ఎస్ శ్రేణులు దాడి చేయడానికి కేంద్ర మంత్రి ఖండిచారు. మంత్రి కెటిఆర్ ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేదడన్న ఫ్రస్టేషన్లల్‌లో కెసిఆర్ ఉన్నాడన్నారు.

ప్రధాని మోడి, కేంద్రానికి కెసిఆర్ సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన కాళ్ల కింద భూమి కదలిపోతుందన్న ఆందోళనతో కెసిఆర్ ఉన్నారన్నారు. తెలంగాణకు ఏం చేశాడని, కెసిఆర్ దేశాన్ని ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. ఇంజనీర్ల సూచనలను పక్కకు పెట్టి సొంత ఆలోచనలతో సాగునీటి ప్రాజెక్టులను కెసిఆర్ నిర్మించారన్నారు. బిజెపిలో చేరాలనుకుంటున్నవారిపై కెసిఆర్ ప్రభుత్వం దాడులు చేయిస్తుందన్నారు. నిరాశ, నిస్పృహతో కెసిఆర్ ప్రభుత్వం భౌతికదాడులు చేయిస్తుందన్నారు. సెంటిమెంట్‌తో ముఖ్యమంత్రి కుర్చీలో కెసిఆర్ ఎక్కువ కాలం కూర్చోలేరంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యనించారు.



# కరీంనగర్‌లో కిడ్నాప్ కలకలం

### ఒకటిన్నరేళ్ల చిన్నారి అపహరణ.. ఆరు గంటల్లో ఛేదించిన పోలీసులు..ఇద్దరు నిందితుల అరెస్ట్




**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది. బాలిక కిడ్నాప్ కేసును కరీంనగర్ పోలీసులు ఆరుగంటల్లోనే చేధించారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పజెప్పారు. నిందితు లిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన మహమ్మద్ కుత్బోద్దీన్ (30) మాసం వ్యాపారం చేస్తూ నివసిస్తున్నాడు. సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటి బయట ఆడుకుంటున్న తన కూతురు కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంత వెతికినా కనిపించలేదు. ఈ క్రమంలో పొరుగున నివసించే ఓ కుటుంబం ద్వారా శిశువును ఒక ఆటో డ్రైవర్ తన ఆటోలో తీసుకెళ్తున్న విషయం గమనించినట్లు తెలిపారు. తమ పాపను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో తీసుకెళ్లారని రాత్రి పది గంటల సమయంలో కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ సమాచారం అందించారు. బాలిక అపహరణకు గురయ్యిందనే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి పలు బృందాలుగా విడిపోయి 6 గంటల్లోనే కేసును చేదించి శిశువును సుక్షితంగా తల్లి ఒడికి చేర్చారు.

**చాకచక్యంగా...**

పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. కిడ్నాప్ సమాచారం అందుకున్న కరీంనగర్ వన్‌టౌన్ సిఐ నటేష్ గౌడ్ ఏసిపి తుల శ్రీనివాసరావుకు సమాచారమిచ్చి స్పెషల్ టీంలను రంగంలోకి దింపారు. సిసి కెమెరాల ఆధారంగా పాప ఆచూకీ కోసం ఓ పోలీసు టీం ఆరా తీస్తుండగా మరికొన్ని టీంలు రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో గాలించడం ఆరంభించాయి. కరీంనగర్ టౌన్ సిఐ తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐలు నటేష్ గౌడ్, దామోదర్‌రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, తోట మహేశ్, రహీంలతో పాటు మొత్తం 8 బృందాలు కరీంనగర్‌ను జల్లెడ పట్టాయి. సంఘటనా స్థలం నుంచి నాఖా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, సుభాష్‌నగర్, బస్టాండ్, రాజీవ్‌చౌక్ తదితర ప్రాంతాలలో ఆటో అడ్డాలలో విచారించగా నిందితుడు ప్రయాణించిన ఆటో మంచిర్యాల చౌరస్తా సమీపంలోని ఒక ఆసుపత్రి వద్ద ఆగి వెళ్లినట్లుగా గమనించారు. నిందితుని ఆటోకి నంబర్ లేకపోవడంతో కేసు చేదన మరింత కష్టంగా మారింది.

**సిసి కెమెరాల ఆధారంగా..**

సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు ఓ పక్క టెక్నాలజీని వినియోగించుకుంటూ మరో పక్క బృందాలతో గాలించారు. ఆటో వెనకాల ఉన్న స్టిక్కర్ ఆధారంగా రాత్రి రెండు గంటల ప్రాంతంలో సుభాష్‌నగర్‌లోని ఓ ఇంటి ముందు ఆటో నిలిపినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ఆటో కరీంనగర్‌లోని సుభాష్‌నగర్‌కి చెందిన శనిగరపు సంతోష్ (32) కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తూ అప్పుడప్పుడు ఆటో నడిపిస్తుండేవాడని తెలిసింది. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా ముందుగా అతడు తనకు ఏమీ తెలియదని పోలీసుల ముందు అమాయకంగా నటించాడు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించేసరికి నేరాన్ని అంగీకరించాడు. తన మిత్రుడు రాములు వద్ద దాచి ఎవరికైనా విక్రయించాలని అనుకున్నట్లు పోలీసులకు తెలిపారు. శిశువును తాను తమ మిత్రుడు ఖాజీపూర్‌కు చెందిన కొలమద్ది రాములు అనే అతని ఇంటి వద్ద ఉన్నట్లు తెలపడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. నిందితుల వద్ద ఆటోను, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును చేదించిన వన్‌టౌన్ సిఐ నటేష్, టూటౌన్ సిఐ దామోదర్‌రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, రహీమ్ పాషా, మహేశ్, కానిస్టేబుల్ శ్రీనివాస్, లక్ష్మణ్, బషీర్ అహ్మద్, జ్ఞానేశ్వర్, మల్లయ్య, దేవేందర్, జి.రాజ్ కిరణ్, బద్రుద్దీన్, మనోహర్‌లను సిపి సత్యనారాయణ అభినందించారు.

## విద్యుత్ సరఫరాలో అధిక వేడిని తట్టుకునే కండక్టర్లు

### ● జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరాలో ఏర్పడే వత్తిళ్లను అధికమించేందుకు అధిక వేడిని తట్టుకునే అధునాతన సాంకేతికత కలిగిన కండక్టర్లను వినియోగించనున్నట్లు జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వేగంగా జరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో అన్ని వర్గాల వారికి నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తెలంగాణ విద్యుత్ సంస్థలు నూతన సాంతికతను అందుబాటులోకి తెస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద మంగళవారం ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అధునాతన కండక్టర్లను తెలంగాణలోని అన్ని పట్టణాలు, నగరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సాంప్రదాయక అల్యూమినియం కండక్టర్ల స్థానంలో అధిక వేడిని సైతం తట్టుకునే సామర్థ్యం కలిగిన అధునాతన సాంకేతికత కలిగిన హెచ్‌టిఎల్ఎస్ కండక్టర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తొలుత హైదరాబాద్ నగర పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టీకరణ కోసం ఈ కండక్టర్లను వినియోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న టిఎస్ ఐ పాస్, వ్యవసాయ వినియోగదారులుకు 24 గంటల పాటు, మిషన్ భగీరథ, లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు, అన్ని రంగాల వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు పంపిణీ సంస్థలు అహర్నిశలు శ్రమిస్తున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండటం వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లోన విశేషమైన అభివృద్ధి నమోదవుతుందని వెల్లడించారు. ఈ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ట్రాన్స్‌కో జెఎండి సి శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో, జెన్‌కో డైరక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఇలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లలో 564 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన సీట్ల కేటాయింపును చేశారు. 564 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్లలో సీట్ల కేటాయింపు కోసం 493 మంది పాలీసెట్‌లో క్వాలిఫై అయిన వారు .. మరో 158 మంది పాలీసెట్‌లో క్వాలిఫై కాని వారు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తు చేసుకున్న 651 మందిలో 564 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు చెప్పారు. సీటు పొందిన వారు నేడు(బుధవారం) ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు.

## రెండు గ్రామాల మధ్య ఘర్షణ: ఇద్దరికి గాయాలు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రెండు గిరిజన గ్రామాల మధ్య భూ తగాదాలా విషయంలో ఘర్షణ చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్దతండా - ఉయ్యాలబడవ గ్రామాల మధ్య జరుగుతున్న భూ తగాదా చిలికి చిలికి గాలివానలా మారింది. దీంతో ఇరు గ్రామాల వారు ఘర్షణకు దిగారు. రేగళ్లపెద్దతండా గిరిజనులపై ఉయ్యాల బడవ గ్రామస్తులు దాడి చేసి గాయపర్చడంతో ఈ విషయం తెలుసుకున్న రేగళ్లపెద్దతండా గిరిజనులు వారిపై ప్రతీదాడికి దిగారు. దీంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు, సీఐ రమాకాంత్ అక్కడికి చేరుకున్నారు.

వార్త

వాదనలో మహాబలమైన సాధనం మౌనం.

-డబ్ల్యు ఎమర్సన్

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కధనరంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం,అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. స్వాతంత్ర్యసమరంలో అసువులు బాసిన ఎందరోత్యాగమూర్తులను నేటికీ స్మరించుకుంటూ వారి త్యాగాలను మననం చేసుకుంటూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదంలో బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి వారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిసున్నారు.ఒక్కరో, ఇద్దరో కాదు, ఒకరోజు, రెండు రోజులో కాదు ప్రతినిత్యం ఈ మరణాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులు బాస్తూనే ఉన్నారు. లక్షల సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. తాజాగా సోమవారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒక చిన్నారితోసహా ఐదుగురు అసువులు బాసారు. మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైం విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గిరిధర్ తన పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని కాలాబుర్గి జిల్లా గాన్గాపూర్ దత్తత్రేయస్వామి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా బంగూర్ వద్ద కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మరణించారు. ఇక మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ముప్పైఏడు మంది ఆర్మీజవానులు, మరో ఇద్దరు పోలీసులతో వెళుతున్న ఆర్మీబస్సు పహల్గామ్ లోయలో పడిపోయింది. బ్రేక్‌లు విఫలం కావడం వల్ల ఈ బస్సు పడిపోయిందని ఆరుగురు సైనికులు మరణించినట్లు, మరో ఇరవైఐదు మందికిపైగా గాయపడినట్లు, అందులో పదిమంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నట్లు కొత్త చట్టాలు ప్రవేశపెడుతున్నట్లు పాలకులు ఎంతగా చెప్తున్నా దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కన్పించడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు, నుంచి పద్నాలుగు లక్షల మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. మరో ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ఆ లెక్కలు వివరిస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్ చైనా యుద్ధంలో కూడా ఇంతమంది మరణించి ఉండక పోవచ్చు. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుండి ముప్పైఐదేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో లక్షలాది కుటుంబాలు వీధినపడ్డాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ధ్వనించని హృదయం ఉండదు. వరదల్లోనో, మరే ప్రకృతి బీభత్సంలో వంద, రెండు వందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దర్లిలేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవు తున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలామంది రోడ్డు ప్రమాదాల్లో అసులువు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత అట్టహాసంగా రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులతో, మరింత పటిష్టంగా పర్యవేక్షణ చేసేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. అప్పటి నుండి ఆ అధికారి కార్యాలయానికి జీతభత్యాల కింద యేటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దీన్ని కూడా రెండుగా విభజించారు. కానీ వారికి బాధ్యతలు అప్పగించకుండా, పనిలేకుండా కేవలం సంతకం పెట్టి వెళ్లే పరిస్థితి కల్పించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారని ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ఈ చావులకు అందరూ బాధ్యులే. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలి. ప్రధానంగా మద్యంమత్తులో వాహనాలను నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలుశిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనం నడపడానికి వీలులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే, జీవితంలో ప్రతిక్షణానికి విలువ ఉంది.



జార్జి ఇలియట్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనం.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



### కుట్ర కోణం ఛేదించాలి

ఎంతో పరువు ప్రతిష్టలు గల పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్‌గారిపై అసభ్యకర వీడియోతో దుష్ప్రచారం చేయడం తగదు.వైకాపామంత్రులు,ఇతరనేతలు ఇందులో కుట్ర ఉందని అంటున్నారు.మరోవైపు గవర్నర్‌గారు, జాతీయ మహిళా కమిషన్ ఈఉదంతంపై తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే అధికార పక్షం నేతలు ఈ అంశంపై ఎవరికి తోచిన విధంగా వారు విరుద్ధ ప్రకటనలు చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో మాధవ్‌పై నింద తొలగించుకోవాలంటే సి.బి.ఐ దర్యాప్తుచేయించాలి.ప్రభుత్వం ఈ విషయం ఇంతటితో వదిలేస్తే మాజీ మంత్రి నాని చెప్పినట్లు మరికొంత మంది నేతలపై ఇలాంటి వీడియోలు విడుదల అవ్వొచ్చు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాగుపై రైతన్న అనాసక్తి

సేద్యపు ఖర్చులు పెరగడం, ఆదాయం పడిపోవడంతో కౌలు రైతులు మాగాణి భూములసాగుపై అనాసక్తి కనబరుస్తున్నారు. సాగు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం ఫలితంగా రాబడి తక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఎకరా పొలంలో వరి సాగు చేయడానికి 35వేల రూపాయల వరకు ఖర్చవుతుంది. పెద్దమొత్తంలో ఖర్చుపెడుతూ నాలుగు నెలల పాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే చివరికి కష్టాలేమిగలడం అన్నదాతలకు కన్నీళ్లుతెప్పిస్తున్నాయి. దీంతో పొలాలను బీడుగా వదిలేస్తున్నారు. రైతులు పంటలు సాగు చేయడానికి ముందుకు రాకపోవడంతో వ్యవసాయ పనులపై ఆధారపడిన కూలీలు పనులు దొరకక అర్ధాకలితో అలమటిస్తున్నారు. వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రజాస్వామ్యం అంధకారంలోకి..

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తులు అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గురి అవుతున్నారు. సామాన్యులపై రాజకీయ శక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్యరాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండా పోతుంది. దేశంలో వ్యవస్థలు చట్టాలు కూడా నేరస్తులకు రాజకీయశక్తులకు అనుకూలంగా పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

### నాయకుల భాషతీరు మారాలి

ఇటీవల పలుసందర్భాలలో వివిధ రాజకీయపార్టీల నాయకులు మాట్లాడే భాషతీరు సమంజసంగా లేదు.ప్రజల ఓట్లచే చట్టసభలకు ఎన్నికైన నేతలుతమ హుందాతనాన్నికోల్పోయి అసభ్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకం, మాయని మచ్చ. వివిధ పార్టీల నాయకులు ఆయా పార్టీల సమావేశాలు, బహిరంగ సభలలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద ఏక వచన సంబోధన చేయడం, అంతు చూస్తా, నాలుక కోస్తా, సమాధి కడుత,లాంటి చెప్పరాని మాటలు మాట్లాడుతూ వారి ప్రతిష్టను వారే దిగజార్చుకుంటూ ఉంటున్నారు. రాజకీయ నాయకులు ఇప్పటికైన తమ నోటి దురుసు తగ్గించుకుని హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఇటీవల ఒక పార్టీ బహిరంగ సభలో అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డిను దూషించి,తక్షణమే క్షమాపణలు కోరిఅభాసుపాలు కావడం, పి.సి.సి అధ్యక్షులు కూడా సారీ చెప్పడం ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఆదర్శంగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### ఫ్యామిలీ డాక్టర్ ఎక్కడ?

ఈ నెల 15వ తేదీనుంచి ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినా, అది ఎక్కడా అమలులోకి రాలేదు. వాస్తవానికి ఇప్పుడున్న వైద్యశాలల్లోనే తగినంతమంది వైద్యులు లేరు. వైద్య పరికరాలు పనిచేయని దుస్థితి. మందుల, సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికే వైద్యశాఖలో వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అదనపు ఖర్చుతో కూడిన ఈ ఫ్యామిలీ డాక్టర్ పథకం ఆచరణ సాధ్యం కాదు. ఆర్భాటపు ప్రకటనలతో అభాసుపాలవడం తప్పితే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విలువల పతనం

నరనరాన కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పార్టీలో ఎంతో కాలంగా ఉన్న రాజ్‌గోపాల్ బిజెపిలో చేరటం హర్షణీయం కాదు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసింది. పదవులనిచ్చి గౌరవించింది. అయితే బిజెపి పంచన చేరి అంతా మరచిపోయారు. ఏరుదాటిన రాజగోపాల్ తెప్పతగల బెట్టేశారు. ఒక పార్టీలో ఉండి మరో పార్టీలోకి ఫిరాయింపులు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుంది. ఫిరాయింపులు చేసిన నాయకులపై చర్యలు తీసుకునేలా చట్టం తేవాలి.

-మిథునం, హైదరాబాద్

# కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ!

**పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది.**



రామకిష్టయ్య సంగనభట్ల

బ్రిటిష్ ప్రభుత్వం 17 ఆగస్టు 1860 నాడు పోలీసు కమిషన్ ఏర్పాటు చేసింది. పోలీసు కమిషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860 నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయడం, ఉన్న వాటిని అభివృద్ధి చేయడం గురించి సలహాలు ఇవ్వడం ఈ పోలీసు కమిషన్ విధులు. 22వ మార్చి 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే నేటికీ అమలులో ఉన్న పోలీసు చట్టం 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగుగంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసే. శాంతిభద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ల కనీస ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఐదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితులకనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపకపోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్ల,, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధారపడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో




ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సింది వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్లాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్లాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గుండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా, పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒక్కోసారి కొన్ని రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను, నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలు, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు ఖచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ధర్మవీర కమిషన్ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటాసుమోలు, 1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు ప్రతినెల పోలీసు స్టేషన్ నిర్వహణకు, కమిషన రేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు 50వేలు, పట్టణ, మండల పోలీసు స్టేషన్లకు 25వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టంపరిచారు. ఇటీవల హోంగార్డులకు జీతభత్యాలను కూడా పెంచింది. ప్రధానంగా 'మీవెంటే మేమున్నాం' అంటూ వారికి అన్నివిధాలా అభయహస్తం అందిస్తూ 'మీ సంక్షేమమే మాకుముఖ్యం' అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# మల్టీ అలైన్మెంట్‌తో భారత్ సరికొత్త ప్రయాణం

ఐ.ప్రసాదరావు

ప్రపంచదేశాలు అన్నియు రెండు కూటములు అమెరికా ఆధ్వర్యంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో కొన్ని దేశాలు, మరికొన్ని దేశాలు రష్యా ఆధ్వర్యంలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న వేళ, 1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో మనదేశంతోపాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అప్పుడే స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏకమై ఈ రెండు కూటములలో చేరకుండా, కొత్త కూటమి (అలీన విధానం 'నామ్') ఏర్పాటు చేసుకుని, నేటి వరకూ కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన విదేశాంగ విధానం 'నామ్' నుంచి దూరం జరుగుతూ, అమెరికావైపు కొంచెం మొగ్గుచూపడం మొదలు పెట్టారు.గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ కారణంగా, మార్పులు చెందుతున్న ప్రపంచ పరిస్థితులు, ఇటీవల రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోపక్క చైనా-తైవాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ దేశం తమతమ విదేశాంగ విధానం, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా వాస్తవం చెప్పాలంటే మన భారతదేశం కూడా 2016నుంచి నామ్‌కు దూరంగా విదేశాంగ విధానంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ 'నాన్ అలైన్మెంట్ నుంచి మల్టీ అలైన్మెంట్" వైపు అడుగులు వేస్తోంది. మోడీ-జయశంకర్ ఆలోచనలతో సరికొత్త విదేశాంగ విధానం వైపు ప్రయాణం ప్రారంభం చేస్తున్నారు.విడివిడిగా ఉన్నదేశాలు, సంబంధాలను మెరుగుపరచడానికి 'బ్రిడ్జిలు' కట్టుకుంటూ ముందుకు సాగిపోవటమే మా విధానం అని భారత విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ ఉద్ఘాటించారు. ముఖ్యంగా మన చుట్టుపక్కల దేశాలతో సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, చొరబాటులు, ఉగ్రవాద సమస్యలు మనలను వెంటాడుతూ వచ్చాయి. దీనిలో భాగంగా మనం పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ చేశాం. గాల్వాన్ వద్ద ఉద్రిక్తతలు మనం అందరం చూస్తూ ఉన్నాం. రష్యాతో మన వ్యాపారం ప్రస్తుతం కూడా సైనిక శక్తి నిమిత్తం 400 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఈ రోజు కూడా జరుపుతున్న సందర్భంలో మనపై యూరప్ దేశాల ఒత్తిడి అధికంగా ఉంటుంది. వందే భారత్, ఆపరేషన్ గంగా వంటి కార్యక్ర మాలు చేపట్టి వివిధ పనులు పూర్తి చేసుకుంటున్నాం. అదే సమయంలో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకకు అనేక రకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. యుద్ధంతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ వాసులకు మానవతా దృక్పథంతో సేవలు అందించడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన విదేశాంగ విధానం పలుమార్పులు చోటు చేసుకున్నాయి. భారత దేశ జాతీయ సమగ్రత, ఆర్థికాభివృద్ధి, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించుటకు మన విదేశాంగ విధానం పెద్దపీట వేస్తుంది. దేశ ముఖచిత్రాన్ని మార్చేవిధంగా అనగా త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు, అన్నిదేశాలతో సత్సంబంధాలు మెరుగుపరచడానికి, ప్రపంచంలో ఉన్న పెద్దసమస్యలు పరిష్కారానికి మనం పెద్దరికం తీసుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దౌత్య సంబంధాలు మెరుగుపరచాలి. మన సంస్కృతి సంప్రదాయాలు, ఇతర దేశాలకు నమూనాగా ఉండేటట్లు చూసుకోవాలి వంటి విధానాలతో ముందుకుసాగుతున్నారు. సౌత్ఈస్ట్ఆసియా, వెస్ట్ ఆసియా,సెంట్రల్ ఆసియా, హిందూ సముద్ర ప్రాంతంలో, అలాగే బిగ్‌పవర్స్ అమెరికా, రష్యా,చైనా,జపాన్ వంటి దేశాలతో, యుఎఇ, ఇజ్రాయెల్, ఇరాన్, ఆఫ్రికా దేశాలతో మరింత సంబంధాలు మెరుగుపరిచే విధంగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా వివిధ కూట ములు జి7, జి20, ఐ2యు2, బీమ్‌స్టెక్, బ్రిక్స్‌వంటి దేశాలతో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుచేతనే ఇటీవల భారత్ ఇంటర్నేషనల్ సోలార్‌అమ్యునిట్స్, సమ్మిట్ విత్ సెంట్రల్ ఆసియన్ నేషన్స్, సమ్మిట్ విత్ పసిఫిక్ ఐలాండ్ నేషన్స్,ఇండో-నార్డిక్ సమ్మిట్ వంటివి నిర్వహించారు. ఇటీవల కొవిడ్ కాలంలో మనదేశం 'వ్యాక్సిన్' ఇతర దేశాలకు సరఫరా చేసింది.వివిధరకాల మందులు మానవతా దృక్పథంతో అందిం చుట జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్, రెనివబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, సప్లయ్ చైన్ జపాన్, ఆస్ట్రేలియా, వంటి దేశాలతో సంబంధాలు, ఫిలిప్పైన్స్, వియత్నాం వంటి దేశాలతో సైనిక సహకారం, యుఎఇతో, ఎఫ్.టి.ఏ ఒప్పందాలు ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఫ్రాన్స్‌తో సైనికసహకారం, ఇజ్రాయెల్, ఇరాన్‌తో, ఆఫ్రికాదేశాలతో మరెన్నో ఒప్పందాలు చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోంది. చైనాతో, రష్యాతో వ్యాపారాలు కూడా మామూలుగానే కొనసాగిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కీలక పాత్ర పోషించే పరిస్థితి ఏర్పడింది.అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ప్రపంచంలో వివిధ దేశాలు భారతదేశ ఆర్థిక, రాజకీయ విధానాల పట్ల ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇందులో భాగంగానే 2023 జి20 సమావేశం భారత్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుత రష్యా,ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాల ఆలోచనలు మారిపోయాయి. ఏ ఒక్కదేశం, ఏ ఇతర ఒకటి రెండు దేశాలపై ఆధారపడే ఒరవడికి స్వస్తిపలుకుతున్నారు. అందుచేతనే మన దేశంకూడా ప్రపంచంలో చిన్నదేశంనుంచి అతిపెద్ద దేశంతోకూడా మంచిసంబంధాలు మెరుగుపరచడానికి, మన దౌత్య సంబంధాలు, విదేశీవిధానాలు పరిస్థితులు బట్టి మనకు లాభంగా అనుకూలంగా మార్చుకుంటూ ముందుకుపోవాల్సిన అవసరంఉంది.అదే సమయంలో భారత్ రాజ్యాంగస్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద భావనలుమరింతగా బలపడేందుకు పునాది వేయాలి.అదే సమయంలో భారత్ రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద భావనలు మరింతగా బలపడేందుకు పునాది వేయాలి.●

# యువతులపై పెరుగుతున్న పాశ్చాత్యీకరణ ప్రభావం



నీలం సంపత్

తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో బందీగా ఉన్న మహిళలు చైతన్యవంతులై ఆ బానిస బంధనాలను ఛేదిస్తూ, స్వేచ్ఛా జీవులుగా అవతరిస్తూ లింగ వివక్షను తోసిరాజంటూ, పురుషులతో సమానంగా జీవనాన్ని కొనసాగిస్తున్న వేళ ఆధునిక నాగరికత విషవలయంలో చిక్కుకొన్న కొంత మంది యువతులు అనైతిక జీవనం వైపు ఆకర్షింపబడి అంతర్జాతీయ ఉమెన్ ట్రాఫికింగ్ మాఫియా వలలో చిక్కుకొని విలవిల్లాడుతున్నారనే వార్తల పుకార్లు శికార్లు చేస్తున్న వైనం స్త్రీవాదులకు ఆందోళన కలిగిస్తోంది. వస్తుసంస్కృతిలో భాగంగా స్త్రీ జాతిని తరతరాలుగా వేధిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారం, ఆర్థిక వనరుల లేమితో ఆకలి తీర్చుకోవడానికి అనివార్యంగా తమ శరీరాన్ని అమ్ముకోవలసిన దుస్థితికి నెట్టివేయబడుతున్న నిరుపేద యువతుల్ని ఆ వ్యభిచార కూపంలో నుండి కాపాడటానికి ప్రభుత్వాలు 1956 నుండి నేటివరకు ఎన్నో చట్టాలను జారీ చేయడంతో పాటు మరోవైపు ఆకలి కేకల పునాదులలోనే ఊపిరి పోసుకుంటున్న ఈ సామాజిక దురాచారం రూపు మాపడానికి సదరు యువతులను ఆర్థికంగా బలవంతులుగా మార్చి వారిని సాధికారత వైపు మళ్లించడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు, వివిధ సామాజిక సేవా సంస్థల తోడ్పాటుతో వ్యభిచార రక్కసిపై జరుపుతున్న పోరాటం నేపథ్యంలో కొంత మేరకు ఆశించిన ఫలితాలను అందిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. ఒవైపు వ్యభిచారాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కొత్త ఆశలను రేకెత్తిస్తుంటే మరోవైపు ఊహించని ఆశనిపాతంలా మధ్యతరగతే కాదు, ఉన్నత వర్గాలకు చెందిన యువతుల్లో సైతం కొంత మంది నాగరికత ముసుగులో మల్టీ ప్లెక్సులూ, షాపింగ్ మాల్స్, పబ్బులు, బార్లూ, రెస్టారెంట్లలో అత్యంత సంపన్న జీవనపు రుచి చూడాలనే ఆకర్షణలోపడి, ఆ కలర్‌ఫుల్ జీవనాన్ని అనుభవించడానికి అవసరమైన ఆర్థిక వనరుల సేకరణ కోసం సెక్స్‌వర్కర్లుగా మారి తమ శరీరాలను అమ్మడానికి సిద్ధపడుతుండడం తమ దృష్టిలోకి వచ్చిందనీ, ఇది ఆధునిక సమాజంలో స్త్రీ గౌరవంపై



మాయని మచ్చేనంటూ ఇటీవలే సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న మహిళా సమానత్వం, సాధికారత, ఆత్మగౌరవాల పట్ల ఆశనిపాతమేనని చెప్పకతప్పదు. సామాజిక పర్యావరణం మానవ జీవనాన్ని అనివార్యంగా ప్రభావితం చేస్తుందనే వాదనను నిజం చేస్తూ తమ కలలను నిజం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో తమ కుటుంబాలకు, తల్లిదండ్రుల ప్రత్యక్ష అజమాయిషీ, పర్యవేక్షణలకు దూరంగా పట్టణాలకు వలస వెళ్లి అక్కడే విద్యార్థులుగా, ఉపాధి కోసం వివిధ రంగాలలో ఉద్యోగులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న యువతులలో కొంత మంది విశృంఖల జీవనపు విషవలయంలోకి నెట్టివేయబడి తప్పుదారిలో నడుస్తూ తమ ఆత్మగౌరవాన్ని తామే కోల్పోతున్న వైనంతో గుండె చెరువు అవుతోంది. నిన్నటివరకు విలాసమంటే తెలియక అరకొర జీవితాలను గడిపిన యువతుల్లో కొంతమంది కాస్మోపోలిటన్ కల్చర్ ఉధృతి వారి కళ్లముందే తోటివారు కోట్ల రూపాయల విలువ చేసే మాల్స్‌లో విలువైన వస్తువులను కొనుగోలు చేస్తూ సంపన్న జీవనాన్ని అనుభవిస్తుంటే తామెందుకువాటిని అనుభవించరాదనే ధోరణే కొంతమంది యువతులను డబ్బుల సంపాదన కోసం వ్యభిచారంవైపు మళ్లిస్తుందనే సామాజికవేత్తల అభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటుంది. స్త్రీల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారాన్ని అది బలపడడానికి సహకరిస్తున్న మద్యం,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు,ఉమెన్ ట్రాఫికింగ్ లాంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్లతో పెకిలించాలి. పాశ్చాత్య నాగరికత ప్రభావంతో పెడదారులు బడుతున్న యువతను చైతన్యపరిచి మహిళల గౌరవాన్ని పెంపొందిస్తూ స్త్రీని ఓవస్తువుగా కాకుండా ఓ మనిషిగా, ఓ మానవతా మూర్తిగా గుర్తించే ఓ ఆదర్శ సమాజనిర్మాణానికి నడుంకట్టాలి.లింగ వివక్ష అమానవీయ చట్రంలోనుండి స్త్రీలను కాపాడాల్సిన బాధ్యతను కుటుంబ సంస్కృతిలో భాగంగాభావిస్తూ తమ తమ కుటుంబాలలోకి నూతనంగా ప్రవేశిస్తున్నసభ్యులకు ఉగ్గుపాలతోనే సదరు మానవీయ విలువలను రంగరించిపోస్తూ వయస్సుతోపాటు తమ పిల్లలజీవనశైలినీ, అలవాట్లనూ,మానసిక పరివర్తననూ ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ వారు విలాసవంతమైన జీవితాలచే ఆకర్షించబడి కాలుజారకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే. మరోవైపు ప్రభుత్వాలు సైతం పాశ్చాత్యీకరణ ద్వారా యాత్రికులను ఆకర్షిస్తూ రాబడి వనరులను పెంపొందించుకునే నెపంతో ఈ సమాజంలో మానవతా విలువలను సమాధి చేస్తున్న వ్యభిచారం లాంటి సామాజిక దురాచారాల్ని ప్రేరేపించే సాంఘిక పర్యావరణాన్ని సృష్టించడాన్ని ససేమిరా కొనసాగించ రాదు.బాల్యం నుండే ప్రాథమిక విద్యార్థి దశ నుండే మానవీయ విలువలను ఈ తరానికి అందించే విద్యావిధానాన్ని రూపొందించి ఆచరించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బీహార్ న్యాయశాఖ మంత్రికి అరెస్టు వారంట్



## సెప్టెంబరు ఒకటవ తేదీ వరకూ మంత్రికి ఊరట

**పాట్నా,ఆగస్టు 17:** బీహార్ కేబినెట్ విస్తరించిన మరుసటిరోజే ఆర్జెడికి న్యాయశాఖ మంత్రి కార్తికేయసింగ్ అలియాస్ మాస్టర్‌సాహెబ్ ఒక కిడ్నాప్‌కేసులో పోలీసులకు వాంటెడ్ ఉన్నారు. అంతేకాకుండా ఆయనపై ఒక పాత కిడ్నాప్‌కేసుకు సంబంధించి అరెస్టు వారంట్‌ను జారీచేసారు. ఇదే విషయమై బీహార్ సిఎం నితీష్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ సమాచారం ఏదీ తెలియదని ప్రకటించారు. అయితే స్థానికంగా ఉన్న ధనాపూర్ కోర్టు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, సెప్టెంబరు ఒకటవ తేదీవరకూ కార్తికేయసింగ్‌పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మోకామా నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతేకాకుండా ఆర్‌జెడి అధినేతకు అత్యంత సన్నిహితుడిగా మెలగడంతో ఆయనకు న్యాయశాఖమంత్రిగా బాద్యతలు అప్పగించారు. గత జులై14వ తేదీ కార్తికేయసింగ్‌పై నమోదయిన ఒక పాత కిడ్నాప్‌కేసు 859/14కు సంబంధించి అరెస్టు వారంట్ జారీచేసారు. దీనితో ఆయన ఈనెల 16వ తేదీన కోర్టులో లొంగిపోవాల్సి వచ్చింది. అయితే అదేరోజు ఆయన కేబినెట్ మంత్రిగా ప్రమాణంచేసారు. కార్తికేయసింగ్ మరో 17 మందిపై పాట్నాలోని బిహత్తాపోలీస్‌స్టేషన్‌లో ఎనిమిదేళ్లక్రితం కిడ్నాప్‌కేసునమోదయింది. ఒకబిల్డర్‌ను కుట్రచేసి ఆయన్ను హత్యచేసేందుకు పథకం వేసి కార్తికేయసింగ్ మరో 17 మంది బిల్డర్‌ను కిడ్నాప్‌చేసారన్న కేసులో కార్తికేయసింగ్ వాంరట్ ఎదుర్కొంటున్నారు. పార్టీలోకి ఇటీవలే వచ్చిన కార్తికేయసింగ్ పార్టీతరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆర్‌జెడినుంచి కొత్తకేబినెట్‌లో భూమిహార్ కులంనుంచి ఎన్నికైన ఏకైక అగ్రవర్ణ మంత్రిగా ఉన్నారు. తనకు ఈ అరెస్టు సమాచారం ఏదీ లేదని ముఖ్యమంత్రి మీడియా ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. అంతకుముందు కోర్టు ఆయనకు తాత్కాలికంగా ఊరటనిచ్చిందని తెలిపారు. ఈకేసు వివరాలను కూడా కార్తికేయసింగ్ తన అఫిడవిట్‌లో పొందుపరిచారు. రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్ మోడీ ఈ మంత్రిని వెంటనే తొలగించాలని డిమాండ్‌చేసారు. కోర్టులో లొంగిపోవాల్సిన తీవ్రస్థాయి నేరంలో నిందితుడయినందున వెంటనే తొలగించాలని సుశీల్‌మోడీ కోరారు. మొత్తం 31 మంది మంత్రుల్లో 16 మంది ఆర్‌జెడి, జెడియునుంచి 11 మంది ఉన్నారు. ఇద్దరు కాంగ్రెస్, ఒకరు హామ్ పార్టీనుంచి మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నారు. కేబినెట్ మంత్రుల్లో అత్యధిక శాతం నేరచరితులే ఉన్నట్లు అసోసియేషన్‌ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ ప్రకటించింది.

# డిటెన్షన్ సెంటర్లలోనే రోహింగ్యా ముస్లింలు



## వారంతా శరణార్థులు కాదు అక్రమంగా వచ్చిన విదేశీయులే

## కేంద్ర హోంశాఖ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశరాజధాని న్యూఢిల్లీలో రోహింగ్యా శరణార్థులకు అపార్టుమెంట్లు కేటాయించి వారికి పోలీసు రక్షణ కల్పిస్తామని కేంద్ర మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ ప్రకటించిన వెంటనే హోంశాఖ స్పందించింది. రోహింగ్యా వసలజీవులు ఉన్న ప్రాంతాన్ని డిటెన్షన్ సెంటర్‌గా ప్రకటించాలని ఢిల్లీప్రభుత్వాన్ని కోరినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. కేంద్ర హోంశాఖ ఈ రోహింగ్యా విదేశీ శరణార్థులకు ఆర్థికంగా బలహీనవర్గాల కేటగిరీకింద నిర్మించిన ఫ్లాట్లను కేటాయించాలని ఎలాంటి మార్గదర్శకాలు జారీచేయలేదని, న్యూఢిల్లీలోని బక్కర్‌వాలాలో ఉన్న ఈ ప్రాంతం మొత్తం డిటెన్షన్ కేంద్రంగా పరిగణించాలని మాత్రం ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించింది. అంతకుముందు గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరి మాట్లాడుతూ రోహింగ్యాశరణార్థుల్లో ఎక్కువమంది ముస్లింలున్నారని, వీరందరిని బక్కర్‌వాలా ప్రాంతంలోని ఇడబ్ల్యుఎస్ ఫ్లాట్లలోకి మారుస్తామని ప్రకటించారు. రోహింగ్యాలపై ప్రధాని నరేంద్రమోడీ అనుసరించే విధానంలో స్వల్ప మార్పులు వచ్చినట్లుగా అందరూ భావించారు. భారత్ నిరంతరం ఆశ్రయం పొందాలనుకున్నవారిని స్వాగతించిందని, అంతేకాకుండా రోహింగ్యా శరణార్థులను ఆర్థికంగా వెనుకబడిన ఫ్లాట్లలోకి తరలించనున్నట్లు కూడా ట్వీట్‌చేసారు. అంతేకాకుండా వారికి ఢిల్లీపోలీసులు రక్షణ కూడా కల్పిస్తామని, ఐక్యరాజ్యసమితి శరణార్థిక సదస్సు 1951లో జరిగిన ఒప్పందాలను గైరవిస్తుందని, వారి వర్ణం, మతం జాతితో సంబంధంలేకుండా వారికి ఆశ్రయం కల్పిస్తుందని తెలిపారు. అయితే హోంశాఖ మాత్రం తాము కేవలం రోహింగ్యా శరణార్తులను ఒక ప్రత్యేకప్రాంతంలో కొనసాగించాలని కోరామని, ఢిల్లీ ప్రభుత్వం వారిని మరొక ప్రాంతానికి తరలిస్తున్నందున ఒక నిర్దిష్టమైన ప్రాంతంలోనే ఉంచాలని ఆదేశించినట్లు తెలిపింది. అక్రమవిదేశీయులను డిటెన్షన్ కేంద్రాల్లో ఉంచాల్సిందేనని, వారిని ఆదేశానికి అప్పగించేంతవరకూ ఇదే విధానం అనుసరించాలని సూచించింది. ప్రస్తుతప్రాంతాన్ని ఢిల్లీప్రభుత్వం డిటెన్షన్‌కేంద్రంగా ప్రకటించలేదని, వెంటనే ప్రకటించాలని ఆదేశించామని రోహింగ్యా ముస్లింలు అక్రమ విదేశీయులుగా భారత్‌కు వచ్చారని, వారేమీ శరణార్థులు కాదని హోంశాఖ స్పష్టంచేసింది.


ప్రస్తుతం దేశంలో 18వేలమందికిపైగా రోహింగ్యా ముస్లింలు ఢిల్లీలో ఉన్నారని,

మరో 17వేలమంది దేశంలోని ఇతరప్రాంతాల్లో ఉన్నారరని, వీరంతా రోజువారి కార్మికులు, హాకర్లు, రిక్షాపుల్లర్లుగా ఉంటున్నట్లు తెలిపారు. రోహింగ్యా హక్కుల కార్యకర్త ఆలిజోహార్ వివరాలప్రకారం మరో రెండువేలమందిని బంగ్లాదేశ్‌కు పంపించినట్లు తేలింది.

# రెచ్చగొట్టేదీ మీరే.. ఫిర్యాదులు చేసేదీ మీరే!

## సామాజిక కార్యకర్త సివిక్ చంద్రన్‌కేసులో

## కేరళ కోర్టు మందలింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఒక వ్యక్తిపై లైంగిక వేధింపుల ఆరోపణలు అన్ని సందర్భాల్లోను చెల్లనేరవని, ఎవరైతే ఈ ఆరోపణలుచేసారో ఆ వ్యక్తి లైంగిక ప్రేరపణలకు వీలుగా దుస్తులు ధరిస్తే ఈ ఆరోపణలను లైంగిక వేధింపులకిం పరిగణించలేమని కేరళ కోర్టు వెల్లడించింది. పౌరహక్కులనేత సివిక్‌చంద్రన్‌పై నమోదయిన లైంగిక వేధింపులకేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేస్తూ లైంగికవాంఛలుప్రేరేపించే దస్తులు ధరించిన మహిళ తనను లైంగికంగా వేధించారని చేసిన ఆరోపణలను పరిగణనలోనికి తీసుకోలేమని కోర్టు అభిప్రాయపడింది. సామాజిక కార్యకర్త, రచయిత చంద్రన్ ఒక యువ రచయిత్రిని నందిబీచ్‌లోని ఒక శిబిరంలో లైంగికంగా వేధించారని, 2020 ఫిబ్రవరి 8వ తేదీ ఆయనపై కేసు దాఖలయింది. ఈకేసులో 74 ఏళ్ల చంద్రన్ తన బెయిల్ దరఖాస్తుతోపాటు నిందితురాలు ధరించిన దుస్తుల తీరు ఉన్న చిత్రాలను కూడా కోర్టుకు అందచేసారు. కోజికోడ్ సెషన్స్‌కోర్టు బెయిల్‌మంజూరు విషయంలో లైంగికేచ్ఛను ప్రేరేపించే దుస్తులు ధరించి ఉందని, ఆమె ఆరోపణలు పరిగణనలోనికి తీసుకోలేమని ప్రకటించింది. ఇందుకు సంబంధించి సెక్షన్ 354ఎ నిందితునికి ఆపాదించలేమని అభిప్రాయ పడింది. దివ్యాంగుడయిన 74 ఏళ్ల సివిక్‌చంద్రన్ మరో వ్యక్తిని బలవంతంగా తీసుకోలేరన్న వాదనను కూడా కోర్టు విశ్వసించలేదు. 74 ఏళ్ల దివ్యాంగుడయిన నిందితుడు ఆరోపణలుచేస్తున్న మహిళను బలవంతంగా లాక్కుని తన తొడపై కూర్చోబెట్టుకున్నారని విశ్వసించలేమని కోర్టు వెల్లడించింది. నందిబీచ్‌లో 2020 ఫిబ్రవరి 8వ తేదీ చంద్రన్ ఒక శిబిరం నిర్వహించారని, చంద్రన్ తనను ఈ శిబిరానికి తీసుకువెళ్లి తనను తాకరాని ప్రదేశాల్లో తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారని ఫిర్యాదులుచేసి కేసునమోదు చేసింది. ఈ ఏడాది జులై 29వ తేదీ పోలీసులు కేసునమోదుచేసారు. చంద్రన్ న్యాయవాదులు ఈకేసు అంతా అవాస్తవమని, నిందితుడి ప్రత్యర్థులుచేసిన కుట్రగా వాదించారు. కేసు నమోదుకు రెండేళ్లకుపైగా ఎందుకు సమయం తీసుకున్నారని, 2020లో జరిగిన సంఘటనకు రెండేళ్లతర్వాత కేసు నమోదు కావడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయన్న వాదనను పరిగణనలోనికి తీసుకున్న కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేసింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,062, మృతులు 36

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,86,256

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 9,062కేసులు నమోదయ్యాయి. 36 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,86,256కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,54,064 మంది కోలుకోగా 1,05,058మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# శ్రీలంక తీరంలో మా నౌక అందుకే నిలిపాం:చైనా

**చైనా, ఆగస్టు 17:** శ్రీలంకలోని హంబన్‌తోట్టె నౌకాశ్రయంలో చైనాకు చెందిన భారీ నిఘా, పరిశోధన నౌక నిలపడంపై భారత్, యుఎస్ సహా పలు దేశాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే తైవాన్‌లో అమెరికా హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ పర్యటన, అనంతరం దక్షిణ చైనా సముద్రంపై పట్టు కోసం జరుగుతున్న ప్రయత్నాల నేపథ్యంలో చైనా ఓడ శ్రీలంకకు రావడంపై అనుమానాలు మొదలయ్యాయి. దీనిపై చైనా తొలిసారి స్పందించింది. తమ హైటెక్ పరిశోధన నౌక కార్యకలాపాలు ఏ దేశ భద్రతను ప్రభావితం చేయవని, భారత్ సహా మరే ఇతర దేశం కూడా దీనికి అడ్డు చెప్పకూడదని చైనాకోరింది. శ్రీలంక యొక్క వ్యూహాత్మక దక్షిణ నౌకాశ్రయం హంబన్‌తోటలో నౌకను నిలిపివేసింది. దీనిపై భారత్, యుఎస్ అభ్యంతరాలు తెలుపుతున్నాయి. దీనిపై స్పందించిన చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్, యువాన్ వాంగ్ 5 నౌక శ్రీలంక వైపు నుంచి క్రియాశీల సహకారంతో హంబన్‌తోట్టె నౌకాశ్రయంలో విజయవంతంగా నిలిపినట్లు పేర్కొన్నారు. చైనా నుంచి అప్పులు తీసుకున్న యుఎస్‌డి 51 బిలియన్ల విదేశీ రుణంలో దివాలా తీసిన శ్రీలంకకు ఆర్థిక సహాయాన్ని అందించడంపైనా వాంగ్ స్పందించారు. శ్రీలంకకు ఓడ చేరుకున్నప్పుడు, శ్రీలంకలోని చైనా రాయబారి క్వి జెన్‌హాంగ్ హంబన్‌టోటా ఓడరేవులో ఆన్‌సైట్ స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారని వాంగ్ పేర్కొన్నారు. దీనిని చైనా 2017లో అప్పుల జమ కింద 99 యేళ్ల లీజుకు తీసుకుందని ఆయన చెప్పారు. ఎ ి ా ం ద ్ ా మహాసముద్రంలోని హంబన్‌తోట్టె ఓడరేవులో మిలిటరీ అప్లికేషన్‌లు కలిగిన ఈ నౌకపై భారతదేశం, యుఎస్ ఆందోళనలను ప్రస్తావిస్తూ, యువాన్ వాంగ్-5 నౌక సముద్ర శాస్త్రీయ పరిశోధన కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు, సంప్రదాయాలకు, నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపారు. కాబట్టి భారత్ సహా మరే ఇతర దేశం కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అయితే భారత్, యుఎస్ మాత్రం ఈ వాదనను నమ్మేలా కనిపించడం లేదు.

**భారత్, యుఎస్‌కు భయాలొద్దు..**

# రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలే

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ చుట్టూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఇడీ నిందితురాలిగా పరిగణించింది. ఈ మేరకు ఈ కేసులో దాఖలు చేసిన అనుబంధ ఛార్జ్‌షీట్‌లో ఆమె పేరును చేర్చింది. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఇడి వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్ ఇలా దాదాపు రూ.10 కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సుకుశ్‌తో నటికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఇడి విచారణలో తేలినట్లు సమాచారం. గతంలో వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ కేసు విచారణ నిమిత్తం ఇడి పలుమార్లు ఆమెకు సమన్లు జారీచేసింది. ఆ మధ్య జాక్వెలిన్ విదేశాలకు వెళ్లకుండా లుక్‌అవుట్ నోటీసులు కూడా జారీచేసింది. అయితే దీనిపై ఆమె కోర్టుకు వెళ్లగా, విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఈ యేడాది ఏప్రిల్‌లో జాక్వెలిన్‌కు చెందిన రూ.7.27 కోట్ల ఆస్తులను ఇడి అధికారులు అటాచ్ చేసుకున్నారు. ఇందులో రూ.7 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లే ఉన్నాయి. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్లు మల్వీందర్ సింగ్, శివిందర్ సింగ్‌కు బెయిల్ ఇప్పిస్తామని నమ్మించి వారి భార్యల దగ్గర నుంచి ఏకంగా రూ.200కోట్లు వసూలుచేశాడు సుకేశ్ చంద్రశేఖర్. తర్వాత బెయిల్ విషయాన్ని దాటవేస్తుండడంతో శివిందరక్ష్ సింగ్ భార్య అదితి సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు 2021లో సుకేశ్‌ను అరెస్టు చేశారు.



# బీహార్ మంత్రుల్లో నితీష్, తేజస్వి సహా 72% మంది నేరచరితులే

## ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** బీహార్‌లో కొత్తగా ఏర్పాటయిన ప్రభుత్వంలో ప్రమాణస్వీకారం చేసిన మంత్రుల్లో 70 శాతం పైగా నేరారోపణలున్నవారేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్ ) స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ తేజస్వియాదవ్‌లపైనా కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ తెలిపింది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ మధ్యనే బిజెపితో తెగదెంపులు చేసుకుని, ఆర్జెడీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే మంగళవారం 31 మంది కొత్త మంత్రులతో కేబినెట్‌ను విస్తరించారు. ఆగస్టు 10న నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా, తేజస్వీయాదవ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 32 నుండి 33 సభ్యుల నామినేషన్ సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లు పరిశీలించిన ఎడిఆర్ ముఖ్యమంత్రితో పాటు మిగిలిన వారంతా క్రిమినల్ కేసుల్లో ఉన్నవారేనని తేల్చింది. కేబినెట్‌లో చేరిన జెడియుకు చెందిన అశోక్ చౌదరి అనే శాసనసభ్యుడు తన ఆర్థిక వ్యవహారాలు, నేరారోపణలు, ఇతర వివరాలను తన అఫిడవిట్‌లో చేర్చలేదని ఎడిఆర్ నివేదికలో చెప్పింది. 23 మంది మంత్రులపై నేరారోపణల కేసులు ఉన్నాయని, వారిలో 17 మంది మంత్రులపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయని ఎడిఆర్ వెల్లడించింది. 32 మందిలో 27 మంది కరోడ్‌పతులని, దాదాపు 32 మంత్రులు రూ.5.82 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని ఆ సంస్థ తన పరిశీలనలో స్పష్టం చేసింది. మంత్రులందరిలోకి మధుబని నియోజకవర్గం ఎమ్మెల్యే రూ.24.45 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని, అందరిలోకి తక్కువ అనగా రూ.17.66 లక్షల ఆస్తులు చెనారి నియోజకవర్గం ఎమ్మెల్యే మురారి ప్రసాద్ గౌతమ్‌కు ఉన్నాయని తెలిపింది. మంత్రుల్లో 23 మంది మాత్రమే తమ ఆస్తుల వివరాలను వెల్లడించారన్నారు. వీరిలో దర్భాంగ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యుడు లలిత్ కుమార్ యాదవ్ రూ.2.35 కోట్ల ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారన్నారు. అంతేగాక ఎనిమిది మంది మంత్రులు 8వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదివినట్లు తమ విద్యార్హతలను వెల్లడించారన్నారు. మరో 24 మంది గ్రాడ్యుయేట్లు, ఆపై చదివినవారేనన్నారు. 17 మంది మంత్రులు 30 నుండి 50 యేళ్ల వయసు ఉన్నవారని, మరో 15 మంది 51 నుండి 75 యేళ్ల వయసు ఉన్నవారన్నారు. ఈ కౌన్సిల్‌లో ముగ్గురు మహిళా మంత్రులున్నారు. 11 మంది నితీష్‌కుమార్ పార్టీ జెడియుకు చెందినవారని, 16 మంది ఆర్జెడి, ఇద్దరు కాంగ్రెస్ నుండి వచ్చినవారు. హెచ్‌ఎఎంకు చెందిన జితిన్ రామ్ మాంఝి గతంలో ముఖ్యమంత్రిగా చేశారు. ఇంకా స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ఉన్నారు.

# అండర్17 మహిళా కప్ నిర్వహణకు చర్యలు తీసుకోండి

## ఫిఫా సస్పెన్షన్‌పై సంప్రదింపులతో పరిష్కరించండి

## కేంద్రానికి సుప్రీం బెంచ్ సూచనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రపంచ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్యను సస్పెండ్‌చేసినసంఘటనపై సుప్రీంకోర్టుకు దాఖలయిన పిటిషన్‌పై కేంద్రానికి సూచనలు జారీచేసింది. కేంద్రం అక్టోబరులో అండర్17 మహిళా కప్‌ను నిర్వహించేందుకు సానుకూల కార్యాచరణచేపట్టాలని, ప్రపంచ సంస్థతో సంప్రదింపులు జరిపి సర్దుబాట్లుచేయాలని సూచించింది. ఈ ఏడాదిప్రపంచకప్ నిర్వహించడం పై ఫిఫా ఒకవిధమైన అనిశ్చితిని కల్పించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టులో అత్యవసర విచారణకు స్వీకరించిన ఈకేసులో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఈ కేసును ఈనెల 22వ తేదీవరకూ వాయిదా వేయాలని కోరడంతో కోర్టు అంగీకరించింది. ఈకేసులో ఫిఫా సస్పెన్షన్ రద్దుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు సొలిసిటర్ జనరల్ సుప్రీంబెంచ్‌కు తెలిపారు. దీనితో జస్టిస్ డివై చంద్రచూడ్ వాయిదాకు అంగీకరించారు. ప్రభుత్వం ఇప్పటికే ఫిఫా అధికారులతో సమస్య పరిష్కారంకోసం రెండుపర్యాయాలు కలిసిందని, చురుకుగా చర్చలుజరుగుతున్నాయని, అందువల్ల 22వ తేదీవరకూ వాయిదా వేయాలనికోరారు. కమిటీ ఆఫ్‌అడ్మినిస్ట్రేటర్లు కూడా ఫిఫాతో చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఫిఫా ప్రపంచకప్‌నిర్వహణకు సానుకూలంగా ఉందని, పిటిషనర్ రాహుల్‌మెహ్రా వెనుక కొందరు కుట్ర ఉన్నట్లు ఆరోపించారు.



**అజిత్‌దోవల్‌ఇంటివద్ద**

# భద్రతా లోపంపై ఐదుగురిపై వేటు

## ముగ్గురు కమాండోల డిస్మిస్

## మరో ఇద్దరు ఉన్నతాధికారుల బదలీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ నివాసం వద్ద సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో ఉల్లంఘన, నిర్లక్ష్యంచూపించడంతో ముగ్గురు సిఐఎస్‌ఎఫ్ కమాండోలను సర్వీసునుంచి డిస్మిస్‌చేయడంతోపాటు మరో ఇద్దరు ఉన్నతాధికారులను బదలీచేసారు.

డిఐజి స్థాయి అధికారి వివిఐపి సెక్యూరిటీ యూనిట్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆయన తర్వాత ర్యాంకులో ఉన్న సీనియర్ కమాండెంట్ ర్యాంకు అధికారిని కూడా బదిలీచేయాలని సిఐఎస్‌ఎఫ్ ఆదేశాలు జారీచేసింది.

# ప్రతిపక్షంలో చీలికపై హైకోర్టు సంచలన తీర్పు!

**చెన్నై, ఆగస్టు 17:** తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ప్రధాన ప్రతిపక్షం ఎఐఎడిఎంకె చీలికపై మద్రాస్ హైకోర్టు కీలక తీర్పును వెలువడించింది. పార్టీలో ద్వినాయకత్వాన్ని కొనసాగించడంపై ఇదివరకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేసింది. దీన్ని గుర్తించట్లేదని పేర్కొంది. కొత్తగా మళ్లీ జనరల్ కౌన్సిల్ భేటీని నిర్వహించాలని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ పరిణామాలు మాజీ ఉప ముఖ్యమంత్రి ఓ పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి ఊరట ఇచ్చినట్లయింది. ద్వినాయకత్వానికి తెరదించి, పార్టీ ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా తీర్మానం చేయడానికి కిందటి నెలలో ఎఐఎడిఎంకె ప్రధాన కార్యాలయంలో సర్వసభ్య సమావేవం ఏర్పాటైన విషయం విదితమే. ఈ విషయం మీద మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్ సెల్వం మధ్య విభేదాలు తలెత్తాయి. అవి కాస్తా చిలికి చిలికి గాలీవానగా మారాయి. కొట్టుకునే స్థాయికి వెళ్లాయి. పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి పార్టీలో చోటు దక్కలేదు. ఒకరకంగా ఆయనను బహిష్కరించింది పళనిస్వామి వర్గం. పళనిస్వామి, పన్నీర్ సెల్వంతో కూడిన ద్వినాయకత్వాన్ని స్వస్తి పలికి, ప్రధాన కార్యదర్శి పోస్టును భర్తీ చేసేలా బైలాస్‌లో మార్పులు చేయాలంటూ జనరల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించాలని పార్టీ నిర్ణయించగా, అది బెడిసికొట్టింది. పన్నీర్ సెల్వం వర్గం ఈ మార్పులు చేయడాన్ని వ్యతిరేకించింది. ద్వినాయకత్వాన్ని రద్దు చేయడంతో పాటు ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిస్వామి అపాయింట్ అయ్యారు. దీనికి సంబంధించిన తీర్మానాలన్నింటినీ ఆమోదించింది అప్పటి సర్వసభ్య సమావేశం. ఆ తీర్మానాలను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం మద్రాస్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా తన తీర్పును వెలువడించింది హైకోర్టు. స్టేటస్ కో ఇచ్చింది. జూన్ 23కు ముందు నాటి పరిస్థితులను పార్టీలో కొనసాగించాలని ఆదేశించింది. అలాగే పన్నీర్ సెల్వం, ఆయన వర్గానికి అవకాశం ఇవ్వకుండా నిర్వహించిన జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని గుర్తించట్లేదని స్పష్టం చేసింది. తీర్మానాలను ఆమోదించుకోవడానికి కొత్తగా కౌన్సిల్ భేటీని జరపాలని ఆదేశించింది.

# ఒటిటి తరహా సేవలతో యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్!


**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** వీడియో ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ త్వరలో కొత్త సర్వీస్‌లను యూజర్లకు పరిచయం చేయనుంది. ఒటిటి తరహాలో వీడియో స్ట్రీమింగ్ సేవల కోసం యూట్యూబ్ ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. రోకు, యాపిల్ వంటి సంస్థలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్ సేవల్లో భాగంగా కొత్త సర్వీస్‌లను ప్రారంభించనుంది. గత యేడాదిన్నర కాలంగా వీడియో స్ట్రీమింగ్ సేవలకు సంబంధించి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ఈ సేవలను యూజర్లకు పరిచయం చేస్తారని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎక్కువ మంది యూజర్లు కేబుల్, శాటిలైట్ టివి సర్వీసులకు బదులుగా సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ఒటిటి, స్ట్రీమింగ్ సేవలపైపు మొగ్గుచూపుతున్నారు.

# ఒక్కరోజులోనే 5.25 లక్షల మందికి మహమ్మారి వైరస్

## ప్రపంచంలో 59.73 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 64.60 లక్షల మందికి చేరిన మృతులు

**జెనీవా, ఆగస్టు 17:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఒక్కరోజులోనే 5.25 లక్షలమందికికరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,631 మందికి వైరస్ సోకుతుంటే 829 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి 59.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.60 లక్షలమంది చనిపోయారు. మరో 44,415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.14 కోట్లమందివరకూ ఉంటే మరో 1.94 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.91 లక్షలమంది చనిపోయారు. మరో 9459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.51 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.26 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9853 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,384 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 16.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అఈవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.31 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,581 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.20 లక్షలమంది పరిస్థితి ఆందోళనగా ఉంది.



# రెండు వేర్వేరు ఇళ్లల్లో ఆరు మృతదేహాలు

## సత్వర దర్యాప్తుకు జమ్ముకాశ్మీర్‌లో సిట్ ఏర్పాటు

**శ్రీనగర్,ఆగస్టు 17:** జమ్ముకాశ్మీర్‌లోని సిద్రా ప్రాంతంలోని రెండు ఇళ్లల్లో ఆరుగురు మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇందుకోసం సత్వర దర్యాప్తునిర్వహించి విచారణచేపట్టేందుకు జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వం సిట్ నియమించింది. ఈ ఆరుగురుమృతి మిస్టరీగా మారడంతో అధికారులుసైతం పూర్తి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. మృతుల్లో ఐదుగురు దోడాలోని చెనాబ్ లోయలోని మర్మత్‌గ్రామానికి చెందినవారుకగా మరొకరు శ్రీనగర్‌లోని బర్జుల్లా ప్రాంతానికి చెందినవారు. వీరి మృతికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. శ్రీనగర్‌కు చెందిన ఒక వ్యక్తి బంధువుద్వారా ఈ మృతదేహాలను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడు ఎలాంటి కాల్స్‌ను స్వీకరించడంలేదని, గడచిన 24 గంటలుగా తమకు ఎలాంటి సమాచారం లేదని ఫిర్యాదులుచేసారు. లోపలినుంచే రెండు ఇళ్లకు గడయిలు వేసి ఉన్నాయి. రెండు ఇళ్లల్లోను దుర్గంధం వ్యాపించింది. ఎఫ్‌ఎస్‌ఎల్ నిపుణులు, ఫోటోగ్రాఫర్లను నియమించి ఈ సంఘటన మొత్తం దర్యాప్తుచేస్తున్నారు. హబీబుల్లా కుమారుడు నూరుల్ హబీబ్, సాకినా బేగం, గులామ్ హుస్సేన్‌కు సంబంధించి వితంతువుగా ఉంది. ఫరూక్ అహ్మద్ మాగ్రే కుమారుడు సాజద్ అహ్మద్, గులామ్ హసన్‌కుమార్తె నసీమా అక్తర్‌ల మృతదేహాలను ఒక ఇంటిలో గుర్తించినట్లు తెలిపారు. ఈ ఇంటికి సమీపంలోనే ఉన్న మరొక ఇంటిలో మరో రెండు మృతదేహాలు గుర్తించారు. వారిని రూబినా బానో, ఆమె సోదరుడు జఫార్ సలీమ్‌గా పోలీసులు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి ఎస్‌పి ఆధ్వర్యంలో ఒక సిట్‌ను నియమించినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 115.91 | 2,15,278 | 1,32,000 |
| నారాయణపూర్ | 37.64 | 35.32 | 1,25,000 | 1,28,612 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 49,908 | 62,201 |
| జూరాల | 9.66 | 8.38 | 2,47,000 | 2,46,714 |
| తుంగభద్ర | 100.86 | 105.79 | 51,292 | 51,639 |
| శ్రీశైలం | 215.81 | 210.03 | 3,75,689 | 3,56,218 |
| నాగార్జునసాగర్ | 312.05 | 298.59 | 2,70,596 | 3,50,735 |
| మూసీ | 4.46 | 2.95 | 1,001 | 1,304 |
| పులిచింతల | 45.77 | 39.27 | 3,42,942 | 2,91,804 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 99.31 | 58,372 | 66,624 |
| సింగూరు | 29.91 | 28.84 | 5,862 | 3,315 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,120 | 1,120 |
| శ్రీరామసాగర్ | 90.31 | 83.25 | 45,830 | 19,604 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,980 | 3,789 |
| కడెం | 7.60 | 5.82 | 3,064 | 0 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 15.66 | 57,187 | 71,215 |

## బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడిగా డా.లక్ష్మణ్ ఎంపిక పట్ల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్‌ను బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమించడం పట్ల ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ పెరిక సురేశ్ హర్షం వెలిబుచ్చారు. బుధవారం డా.లక్ష్మణ్‌ను కలసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం ఒక్క బీజేపీలోనే సాధ్యమైందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా 11 మంది కీలక నేతలు ఉండే బీజేపీ పార్లమెంటరీ బోర్డులో డా.లక్ష్మణ్‌కు చోటు కల్పించడం రాష్ట్రానికి పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రాధాన్యతను తెలుపుతోందన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షునిగా లక్ష్మణ్ చేసిన సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడమే కాకుండా అత్యంత కీలకమైన పార్టీ పార్లమెంటు బోర్డులో సభ్యునిగా చోటు కల్పించడం అభినందనీయమని సురేష్ పేర్కొన్నారు.



## రెవెన్యూ శాఖలో పెండింగ్ సమస్యలు పరిష్కరించండి
### సీఎం కేసీఆర్‌కు ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ట్రెసా ప్రతినిధి బృందం సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేసింది. బుధవారం శామీర్‌పేటలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నూతన సమీకృత కార్యాలయాల సముదాయం (కొత్త కలెక్టరేట్) ప్రారంభోత్సవం సందర్భంగా ట్రెసా ప్రతినిధులు సీఎం కేసీఆర్‌ను కలసి రెవెన్యూ శాఖలో ప్రస్తుత పరిస్థితులను వివరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ట్రెసా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలో సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడతాననీ, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, కె.గౌతమ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నాగమణి, కార్యదర్శి వాణి, సంయుక్త కార్యదర్శులు ఎల్.వెంకటేశ్వరరావు, గోవర్ధన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, కార్యదర్శి వి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పేస్కేల్ జాతర
### ఉద్యమం యధావిధిగా కొనసాగుతుంది: విఆర్ఏ జేఏసీ సమావేశం కీలక నిర్ణయం





బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న విఆర్ఏ జేఏసీ చైర్మన్ ఎం.రాజయ్య తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 17 ప్రభాతవార్త:** విఆర్ఏలలకు సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత ఉన్న వారికి పదోన్నతులకు సంబంధించిన జీవోలు వెంటనే విడుదల చేయాలని విఆర్ఏ జేఏసీ చైర్మన్ ఎం.రాజయ్య ప్రకటించారు. బుధవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన జేఏసీ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కో చైర్మన్ రమేశ్ బహుదూర్, సెక్రటరీ జనరల్ ఎస్‌కె.దడేమియా, కన్వీనర్ డి.సాయన్న, కోకన్వీనర్లు ఎస్‌కె.మహ్మద్ రఫీ, వై.వెం కటేశ్ యాదవ్, వంగూరు రాములు, ఎన్.గోవింద్, కంది శిరీషారెడ్డి, వై.సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నేటి(గురువారం) నుంచి విఆర్ఏల పేస్కేల్ జాతర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 18,19,20 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో పేస్కేల్ జాతర(దూమ్‌ధామ్) నృత్యాలు, ప్రదర్శనలు, ర్యాలీలు, బోనాలు, బతుకమ్మ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఆగస్టు 22న అన్ని మండల కేంద్రాల్లో ఉద్యోగ సంఘాలు, సామాజిక సంఘాలు, కార్మిక సంఘాలతో కలిసి మానవహారాలు నిర్వహించాలని, 25,26 తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద 48 గంటల పాలు మహాధర్నా(వంటా-వార్పు) నిర్వహించాలని నిర్ణయించారు.

## రూ.కోటి విరాళాల దాతలకు ఆహ్వానం
### సిఎస్ఆర్ ద్వారా విరాళమిస్తే శ్రీవారి ఉదయాస్తమానసేవ టిక్కెట్

**తిరుమల, ఆగస్టు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరు మల తిరుపతి దేవస్థానం సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో అధు నాత న వైద్యసదుపాయాలతో నిర్మించతలపెట్టిన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్ప త్రికి దాతల నుంచి విరాళాలు ఆహ్వానిస్తోంది. ఇప్పటికే ఈ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి భూమిపూజ పూర్తికావడం, టెండర్లప్రక్రియ ముగియడంతో రెండేళ్లలో ఆస్పత్రి భవనాలు నిర్మించేలా టిటిడి ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇప్పటికే ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కోసం కోటి రూపాయలు, 1.50 కోట్ల రూపాయలు విరాళాలిచ్చిన దాతలకు టిటిడి ఉదయాస్తమానసేవా (శుక్రవారం రోజు) టిక్కెట్ దర్శన భాగ్యం కల్పించిన విషయం విదితమే. ఈ పథకం క్రింద 130మంది దాతలు కోటిరూపాయలు, కోటిన్నర రూపాయలు విరాళాలిచ్చి దర్శన అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇంకా ఈ టిక్కెట్లు అవసరమైన దాతలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్)ద్వారా విరాళాలందించినా ఈ అవకాశం లభిస్తుంది. దాతలు విరివిగా విరాళాలందించి శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి వద్ద 500వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వుండగా ఇప్పటికే 130 సేవా టిక్కెట్లు దాతలు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకుంటున్నారు.

## ప్రజాప్రతినిధులమా..లేక నక్సల్స్‌మా,టెర్రరిస్టులమా?
### కాళేశ్వరం,దుమ్ముగూడెం,సీతారామా ప్రాజెక్టుల్లో భారీ అవినీతి: టీఆర్ఎస్‌పై ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం: సిఎల్పీనేత భట్టి



మీడియా సమావేశంలో మాట్లాడతున్న సీఎల్‌పీ నేత భట్టి విక్రమార్క

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:** గోదారి వరద ముంపు ప్రాంత బాధితులను పరామర్శించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్ళాలనే ఉద్దేశ్యంతో తాము ముంపు ప్రాంతాలను తాము సందర్శించేందుకు వెళ్ళగా ప్రభుత్వం నిరంకుశంగ, అప్రజాస్వామికంగ మా సీఎల్పీ బృందాన్ని అడ్డుకుందని శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు సీతక్క,శ్రీధర్‌బాబు,ఎంఎల్‌ఏసీ జీవన్‌రెడ్డిలు దీన్ని తాము తీవ్రంగ ఖండిసున్నమన్నారు.ఈ మేరకు సింగరేణి గెస్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిపక్షల ప్రజాప్రతినిధులకు అసలు విలువ ఇవ్వటం లేదన్నారు.భద్రాచలంలో రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న పోలీసులు తమను తొలుత పాల్వంచ,తరువాత కొత్తగూడెం అని చెప్పి నేరుగా ఇల్లందుకు తీసుకోని వచ్చి నడిరోడ్డు పై వదిలేసారన్నారు.అసలు తాము ప్రజాప్రతినిధులమా నక్సల్‌సమా లేక టెర్రరిస్టులమా అంటు అగ్రహం వ్యక్వం చేశారు.అసలు వరద ముంపు ప్రాంతాల బాధిత ప్రజలను ప్రభువ్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని,ఇక్కడి భాదిత ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తారనే భయంతో మా బృందాన్ని అడ్డుకుటుంన్నారన్నారు.ఇక ప్రాజెక్టుల్లో భారీ అవనితీ అక్రమాలు చోటు చేసుకున్నాయని ఈ విషయం బహిర్గంత చేస్తామని ప్రజలు దీన్ని నిలదీస్తారనే భయంతో ప్రాజెక్టుల సందర్శనను అడ్డుకుంటున్నారన్నారు.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మా పర్యటన అగదన్నారు. ప్రభుత్వం తీరును,ఆరాచాకాలను ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటామన్నారు. ఇదిఇలా ఉండగ అక్రమంగ ఇతర ప్రాంతాలకు తమను తరలిస్తుండగ ఇల్లంఉ స్థానిక నాయకత్వం అడ్డుకోని తమను సింగరేణి గెస్టు హౌజ్‌కు తీసుకోని వెళ్ళారన్నారు.వారికి ప్రత్యే ధన్యవాదాలు తెలిపారు.ఇదిఇలా ఉండగ అక్రమ అరెస్టులను ఖండిస్తు సీఎల్పీ బృంధానికి స్థానిక సీపీఐ నాయకులు బ్రహ్మం,సారయ్య, శంశుద్దీన్, శంకర్,ఐలయ్య,నాగయ్య,వార్డు కౌన్సిలర్ రవీందర్లు కలిసి సంఘీభావం తెలిపారు.కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని కలిసిని వారిలో జానీ,దానియల్,చీమల వెంకటేశ్వర్లు,థల్‌సింగ్, డాక్టర్ రామచంద్రనాయక్, పోషం వెంకటేశ్వర్లు, మహబూబ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఖాళీ అయిందని తెలిసే బిజెపిలోకి వెళుతున్నారు
### కాంట్రాక్టుల కోసమే నేటి ఉప ఎన్నికలు
### మునుగోడులో బిజెపిది మూడో స్థానమే
### రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త:** రాజీనామా చేస్తే ఉప ఎన్నికలే వస్తాయి అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కోసమైతే అదే పార్టీ నుండి ఎందుకు పోటీ చేయ్యడం లేదని మునుగోడు ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాదీవెన సభా ఏర్పాట్లను బుధవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, ఎన్.భాస్కర్‌రావు, టిఎస్ఐసిసి కార్పోరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, శాసనమండలి మాజీ విఫ్ కర్నె ప్రభాకర్, క్రీడాభివృద్ధి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు మంత్రి జగదీష్‌రెడ్డి వెంట పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మునుగోడు ప్రజల విశ్వాసాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మోడీ, అమీత్‌షాల వద్ద తాకట్టు పెట్టారన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మలచుకోవడం కోమటిరెడ్డి బ్రదర్స్‌కు అలవాటు అని ఆయన ఆరోపించారు. ఎవరు కాంట్రాక్టులు ఇస్తే ఆ పార్టీలోకి చేరడం వీరికి పరిపాటి అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతో వారి కుటుంబం అభివృద్ధి అయినదన్నారు. ఆంధ్రా రాజకీయ నేతల వద్ద తెలంగాణ హక్కుల్ని అమ్ముకున్న ప్రబుద్ధులు కోమటిరెడ్డి బ్రదర్స్ అని ఆయన విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా ప్రజల నీటి వాటాను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ దగ్గర అమ్ముకున్న ద్రోహులు కోమటిరెడ్డి బ్రదర్స్ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ఖాళీ అయిందనే తెలిసి బిజెపిలోకి వెడుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర సాధన కోసమే టిఆర్ఎస్ నాడు రాజీనామాలు చేసిందన్నారు. రాజీనామా చేసిన వారందరూ తిరిగి టిఆర్ఎస్ నుండే పోటీ చేశారని మంత్రి జగదీష్‌రెడ్డి గుర్తు చేశారు. కాంట్రాక్టుల కోసమే ఇప్పుడు మునుగోడుకు ఉప ఎన్నికలు వస్తున్నాయన్నారు. మునుగోడులో బిజెపిది మూడో స్థానమేనన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయాలనుకునే దుర్బుద్ధి పరులే వలసలు పోతున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, ఎన్.భాస్కర్‌రావు, టిఎస్ఐసిసి కార్పోరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, శాసనమండలి మాజీ విఫ్ కర్నె ప్రభాకర్, క్రీడాభివృద్ధి చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 21న తెలంగాణవ్యాప్తంగా ప్రత్యేక హరితహారం
### ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి ఇంద్రకరణ్ వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక హరితహారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ శాఖా మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం దీనికి సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అరణ్య భవన్ నుంచి మంత్రి ఇంద్రకరణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ నేలంతా పులకించే విధంగా పల్లె, పట్టణాల్లో, సామూహిక ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల ప్రాంతాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కల లభ్యతకు అనుగుణంగా మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులతో కలసి సమన్వయం చేసుకుని కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. మున్సిపాలిటీల్లో ఎక్కువ మొక్కలు నాటేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు 264 కోట్ల మొక్కలు నాటామనీ, 8వ విడత హరితహారంలో 19.54 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేకంగా చేపట్టిన ఈ కార్యక్రమంతో లక్ష్యానికి మరింతగా చేరువవుతామన్నారు. అనంతరం అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మొక్కలు నాటే అద్భుత అవకాశం వచ్చిందనీ, కెరీర్‌లో ఇంతటి గొప్ప అవకాశం రావడం అరుదని అధికారులంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాకు బెదరింపు కాల్స్ వస్తున్నాయి: చికోటి ప్రవీణ్
### రాజకీయనేతల పేర్లు బయటపెట్టలేను..

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో ఈడీ తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన హైదరాబాద్ వ్యా పారి చీకోటీ ప్రవీణ్ బుధవారం నాడు మరోసారి మీడియా ముందుకు వచ్చారు. ఇదే సమయంలో ఆయన కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాసినో వ్యవహారం అనే ది తెలుగు రాష్ట్రాల్లో నిషేధించబడినా భారత్‌లోని గోవాతో పాటు అనేక దేశాల్లో ఇది చట్టబద్ధంగా కొనసాగుతున్న జూద క్రీడగా ఆయన తెలిపారు. క్యాసినోలు నిర్వహిం చడం వల్ల తాను ఏదో తప్పు చేశానని అనుకోవడం లేదని, ఇదంతా లీగల్‌గానే సాగిందని ఆయన వెల్లడించారు. దీనిపై ఈడీ అధికారులు తనను విచారించిన మాట ని జమేనని, అయితే తనను నమ్ముకుని తనతో పాటు క్యాసినోలకు వచ్చిన వారి పేర్లను తాను ఎక్కడా బయట పెట్టలేదని, ఇది ధర్మం కాదని ఆయన తెలిపారు. తనకు రాజకీయాలతో సంబంధం లేదని, అన్ని పార్టీల నేతలతో పరిచయాలు వున్నాయని ఆయన చెప్పారు.

ఈడీ విచారణ తరువాత తనకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారని, ఈడీ విచారణలో రాజకీయ నేతల పేర్లు చెప్పాలని కోరుతున్నారని ప్రవీణ్ తెలిపారు. అయితే ఈ బెదిరింపు కాల్స్‌కు తాను భయపడే సమస్యేలేదని ప్రవీణ్ తెగేసి చెప్పారు. తాను క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల నుంచి పలువురిని వాటికి తీసుకువెళ్లిన మాట వాస్తవమేనని, ఇందుకు సిగ్గు పడడం లేదని, త నలాంటి చాలా మంది వీటిని నిర్వహిస్తున్నారని ఇదంతా అనేకచోట్ల జరిగేదనని ఆయన తెలిపారు. తాను నిర్వహించిన క్యాసినోలకు విఐపిలు, వివిఐపిలు వచ్చింది నిజ మేనని, అయితే తాను వారి పేర్లు బయట పెట్టబోనని ఆయన తెలిపారు. అయితే తాను ఎక్కడా హవాలా వ్యాపారం నిర్వహించలేదని ప్రవీణ్ తెలిపారు. ఈడీ విచారణ తరువాత తన ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రెక్కీ నిర్వహించారని, ఈ నేపథ్యంలో తనకు భద్రతా కావాలని ఆయన పోలీసులను కోరారు. ఈ విషయమై హై కోర్టులో పిటిషన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఇక సినీ ప్రముఖులతోనూ తనకు సంబంధాలు వున్నాయని, వారి ప్రమోషన్ల కోసం జరిగిన డబ్బుల చెల్లింపులన్నీ నిబం ధనల మేరకే జరిగాయని ఆయన తెలిపారు. తనను ఈడీ అధి కారులు మళ్లీ పిలిచి విచారించే వీలుందనే వార్తలపై స్పందిస్తూ వారు ఎప్పుడు పిలిచినా వెళ్లేందుకు సిద్ధం గా వున్నానని ఆయన పేర్కొన్నాడు. ఇంతకు ముందు ఐదు రోజుల పా టు జరిగిన విచారణలో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని ప్రవీణ్ చెప్పారు.

## గులాంనబీ అసమ్మతి బావుటా
### ముఖ్య పదవులకు రాజీనామా



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌పై సీనియర్ల తిరుగుబాటు రాజుకుంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గులామ్‌నబీ ఆజాద్ పార్టీలోని కీలక పోస్టులన్నింటికీ రాజీనామాచేసారు. జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి ఆయనకు అప్పగించిన కీలక బాధ్యతలకు ఆయన రాజీనామాచేసారు. అంతేకాకుండా పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్‌గాకూడా నియమితులయ్యారు. ఆయన నియామకం జరిగిన వెనువెంటనే ఆయన ఈ పదవినుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించారు.

జమ్ముకాశ్మీర్ రాజకీయ వ్యవహారాల కమిటీకి కూడా ఆయన రాజీనామాచేసారు.తనకు ఇచ్చిన ఈ నియామకాలు రెండూ కూడా తనను తక్కువచేసినట్లుగానే ఆజాద్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలుచెప్పాఇయ అఖిలభారత రాజకీయ వ్యవహారాల కమిటీలో ఆయన సభ్యుడుగా ఉన్నారు. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న ఆయన జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రిగాకూడా పనిచేసారు. కేంద్ర మంత్రిగా అనేక కీలకమైన ముఖ్యమైన శాఖలను పర్యవేక్షించారు. అంతేకాకుండా 23 మంది అసమ్మతినేతల్లో ఆయన కూడా కీలక నేతగా పార్టీచీఫ్ సోనియా గాంధీకి రెండేళ్లక్రితం లేఖరాసిన వారిలోఉన్నారు. పార్టీలో సంస్థాగతమైన ప్రక్షాళన అధికంగా ఉండాలనికోరారు. జమ్ముకాశ్మీర్ పార్టీ యూనిట్‌నుంచి గులామ్ అహ్మద్‌మీర్‌ను తొలగించిన వెంటనే ఆజాద్‌కూడా తన పార్టీపదవులన్నింటికీ రాజీనామాచేసారు.

ప్రస్తుతం కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో మీర్‌స్థానంలో వికార్ రసూల్ వానిని నియమించారు. పార్టీపరంగా ప్రచారకమిటీ, రాజకీయ వ్యవహారాల కమిటీ, సమన్వయ కమిటీ, మేనిఫెస్టోకమిటీ, పబ్లిసిటీనపబ్లికేషన్‌కమిటీ, క్రమశిక్షణ వ్యవహారాలకమిటీ, ప్రదేశ్‌ఎన్నికల కమిటీలను వెనువెంటనే ఏర్పాటుచేసారు. ఓటర్లజాబితాలు సిద్ధం అయిన వెంటనే జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన కొనసాగుతుందని పూర్తికాగానే ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం సిద్ధం అవుతున్నది.

అయితే ఈ ఏడాది ఎన్నికలు నిర్వహించడం కష్టమేనని, పునర్విభజన అనేది కష్టమవుతుందని, ఓటర్లజాబితా సవరణలు కూడా పూర్తికాకపోవచ్చని చెపుతున్నారు. ఎన్నికల సంఘం ఇటీవలేసవరణలు పూర్తిచేసిన ఓటర్ల జాబితాలను నవంబరు 25 కల్లా ప్రకటించాలనినిర్ణయించింది. కేంద్ర పాలితప్రాంతంలో ఇదే మొట్టమొదటిసారి ఓటర్లజాబితా అవుతుందని పార్టీలనేతలు చెపుతున్నారు. ఇక నియోజకవర్గాల సరిహద్దులు మళ్లీ నిర్ణయించాల్సి ఉంటుంది. అందుకే ఇపుడు పునర్విభజన కసరత్తును ముమ్మరంచేస్తున్నారు.

## బిల్కిస్‌బానో రేపిస్టుల విడుదలపై రాహుల్ ఫైర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేసారు. బిల్కిస్ బానో రేపిస్టులను జైలునుంచి విడుదలచేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. గుజరాత్‌ప్రభుత్వ క్షమాబిక్ష పాలసీ ప్రకారం బిల్కిస్‌బానో రేపిస్టులు గోద్రా సబ్‌జైలునుంచి విడుదలైన తర్వాత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రధానిమోడీ చెప్పేదొకటి, చేసేది మరొకటి అని దీన్ని దేశం మొత్తంచూస్తోందని అన్నారు. ఐదునెలల గర్భిణీపై అత్యాచారంచేసి, మూడేళ్లకూతురును చంపినవారిని ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సమయంలో విడుదలచేసారు. మహిళా శక్తిగురించి మాట్లాడుతున్న మోడీ మహిళలకు ఇచ్చే సందేశం ఏమిటి? ప్రధానిగారూ మీ మాటలకు చేతలకుమద్య ఉన్న తేడాలను దేశం మొత్తంచూస్తోందని పేర్కొన్నారు. 2002 గోద్రా అల్లర్ల అనంతరం బిల్కిస్ బానో గ్యాంగ్‌రేప్ ఘటనలో ఏడుగురిని హత్యచేసిన కేసులో 11 మంది నిందితులకు జీవితఖైదు శిక్షపడింది. అయితే గుజరాత్‌ప్రభుత్వం వీరందరికీ క్షమాబిక్ష ఇచ్చింది. పదకొండుమంది గోద్రాసబ్‌జైలునుంచి బయటకు వచ్చారు. దీనిపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అటు మోడీని ఇటు గుజరాత్‌ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు.

## రేపిస్టులందరికి జీవితఖైదు, ఉరిశిక్ష విధించాలి
### బిల్కిస్ బానో అత్యాచార కేసులో శిక్ష అనుభవిస్తున్న 11 మంది దోషులను విడుదల చేయడంపై మంత్రి కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** గుజరాత్ అల్లర్ల సమయంలో గ్యాంగ్ రేప్‌కు గురైన బిల్కిస్ బానో కేసులో దోషులను ఆ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంపై ఐటి శాఖ మంత్రి కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను దేశం మొత్తం సంబురంగా జరుపుకుంటున్న సందర్భంలో హేయమైన చర్యకు పాల్పడిన 11 మంది రేపిస్టులను విడుదల చేయడం బాధకరం అన్నారు. ఐద నెలల గర్భవతి అయిన బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసిన రేపిస్టులను విడుదల చేసి గుజరాత్ ప్రభుత్వం తన హీన మనస్తత్వాన్ని భయటపెట్టుకుందన్నారు. గుజరాత్ ప్రభుత్వ చర్యతో వ్యవస్థల మీద నమ్మకం పోతుందని మంత్రి అన్నారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి తక్షణం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్త్రీలను గౌరవించాలని ఆగస్టు 15న ఎర్రకోట మీది నుంచి దేశానికి నిర్దేశించిన ప్రధానమంత్రి నరేంద్రమోడి తన మాటాల్లోని నిజాయితీని నిరూపించుకోవాల్సి న సమయం ఇదే అన్నారు. 11 మంది రేపిస్టులను విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వులను రద్దుచేసి వాళ్లను తిరిగి జైలుకు పంపి ప్రధాని మోడి తన చిత్తశుద్ధి, నిబద్ధతను దేశానికి చూపించాలన్నారు.

## కాళేశ్వరం నిర్మాణంలో హద్దులు దాటిన అవినీతి
### కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు17:** కాళేశ్వరంలో హద్దులు దాటి అవినీతి జరిగిందని, తెలంగాణ ప్రజల డ్రీమ్ ప్రాజెక్టు పేరుతో అబద్దాలు చెప్పి జనాన్ని మోసం చేస్తున్నారని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆరోపించారు. భారీ వర్షాలకు మూడు పంపు హౌజ్‌లు మునిగిపోయాయని, పంపులను టెక్నికల్‌గా సరైన పద్ధతిలో అమర్చలేదని పేర్కొన్నారు. బుధవారంనాడు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మించినప్పుడే వేల కోట్ల అవినీతి జరిగిందని, పంపుల రిపేర్లలోనూ అవినీతి జరిగిందని పేర్కొన్నారు. మోటార్లు బిగించిన సంస్థకు టెక్నికల్ సామర్థ్యం లేదన్నారు. అమర్చడంలోనూ సరైన పద్ధతి పాటించలేదన్నారు. సరైన అనుమతులు తీసుకోకుండా ప్రాజెక్టు నిర్మించారని ఆరోపించారు. భారీ వర్షాలకు 3 పంప్‌హౌజ్‌లు మునిగిపోయాయని పేర్కొన్నారు.

## మంత్రి కొప్పులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు17:** మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి కొప్పుల ఈశ్వర్ వేసిన పిటీషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది. 2018 ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల అవతవకలపై హైకోర్టులో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిటీషన్ వేశారు. వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలని లక్ష్మణ్ కుమార్ అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పిటీషన్ కొట్టివేయాలని మంత్రి కొప్పుల హైకోర్టు మధ్యంతర పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై మంత్రి కొప్పుల అభ్యర్థనను న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టు ఆర్డర్‌ను సవాల్ చేస్తూ కొప్పుల ఈశ్వర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఇరువురి వాదనలు విన్న అనంతరం మంత్రి పిటీషన్ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## ముంపు మండలాల్లో అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరుగుతుంటడంతో వరద ముంపులో ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అధికార యంత్రాంగం బుధవారం బాసటగా నిలిచింది. వరదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్, డ్వామా పీడీ రాంబాబు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి బుధవారం హుటాహుటీన వేలేరుపాడు చేరుకున్నారు. అక్కడ తహసీల్దార్ చెల్లన్న దొరతో కలిసి నివాసిత ప్రాంతాల్లోని ప్రజలతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వీఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, గ్రామస్థాయి అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి, తక్షణం తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను అత్యవసరంగా కూరగాయలు, వాటర్ ప్యాకెట్లు, పాలు, నిత్యావసర సరుకులను అందించారు. రవాణా సదుపాయం లేని గ్రామాలకు సిబ్బంది పడవలలో వెళ్ళి అందించి, వారికి ధైర్యం చెప్పారు. వరద నీరు పెరిగే సమయంలో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చి పునరావాస శిబిరాలలో వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. గురువారం కూరగాయలు, నిత్యావసర సరుకులు అందించేందుకు 13 టన్నులు కూరగాయలు, లక్షవాటర్ ప్యాకెట్లు, 2100 లీటర్ల పాల ప్యాకెట్లు, 20 వేల క్యాండిల్స్, 250 గ్యాస్ సిలిండర్లు సిద్ధం చేశామని, గురువారం ఉదయం నుంచి వరద ముంపు ప్రాంతాల్లోని కుటుంబాలకు పంపిణీ చేస్తామని జెడ్పీ సీఈవో రవికుమార్ తెలిపారు. వరద ముంపు ప్రమాదం తొలగిపోయే వరకు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమయంలోనైనా ఎటువంటి పరిస్థితులనైనా ఎదర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని గ్రామ, మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. వరద నీటిలో ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం లేదని, వరద ఉధృతి మరింత పెరిగితే తీసుకోవలసిన అత్యవసర చర్యలపై గ్రామ, మండల స్థాయి అధికారులతో సమీక్షించడం జరిగిందని సీఈవో రవికుమార్ తెలిపారు.


## రైల్వే డివిజన్‌లో నేడు జాతీయ ముఖ్య భద్రతా కమిషనర్ తనిఖీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 17 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పూర్తైన వివిధ అభివృద్ధి పనులను రైల్వే జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించనున్నారు.డివిజన్ పరిధిలో, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్, జంగాల పల్లి-ప్రసన్నాయనపల్లిల మధ్య పూర్తైన 9.30 రూట్‌కిలోమీటర్లు, ప్రసన్నాయనపల్లి-అనంత పురంల మధ్య పూర్తైన 4.92 రూట్ కిలోమీటర్లు, అనంతపురం-తాటిచెర్లల మధ్య పూర్తయిన 7.47 రూట్ కిలోమీటర్లు వెరసి మొత్తం 21.69 రూట్ కిలోమీటర్లతో పాటు, ఈ రైల్వే స్టేషన్లలో యార్డు లలో పూర్తి చేసిన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ట్రాక్ కిలోమీటర్లను నిర్వహజంచే నిమిత్తం అనుమతించేందుకు, కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతించాల్సి ఉంది. జాతీయ స్థాయి ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పైర్తైన డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను పరిశీలించి అనుమతించాల్సి ఉంది.



# ఫ్యాన్స్‌కు పండగే!

ఇండస్ట్రీలో ఇదొక విశేషమ..సుమారు 40 ఏళ్ల క్రితం విడుదల కావాల్సిన సినిమా ఒకటి ఇపుడు విడుదల కాబోతోంది. లెజండరీ హీరో దివంగత అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ కలిసి నటించిన చిత్రం 'ప్రతిభింబాలు'.. ఈసినిమా ఎందుకో అపట్లో రిలీజ్ కాలేదు.. కారణాలు ఏమైతేనే. ఇపుడు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇది అక్కినేని, సినిమా ప్రేమికులకు మంచి సంతోషం కల్గించే వార్త.. ఎఎన్నార్ జయంతి పురస్కరిచుకుని ఈ ఏడాది సెప్టెంబర్20న ఈసినిమాన విడుదల చేయబోతున్నట్టు నిర్మాత రాధాకృష్ణమూర్తి తెలిపారు.. ఈ సినిమా థియేటర్లద్వారానే రిలీజ్ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ మూవీలో ఇంకా తులసి, గుమ్మడి, కాంతారావు వంటి సీనియర్ నటీనటులు నటించారు.. సింగీతం శ్రీనివాసరావు , కెఎస్ ప్రకాష్ రావు దర్శకత్వం వహించిన చిత్రమిది. ఈచిత్రానికి చక్రవర్తి సంగీతం సమకూర్చారు..



# బేబీ బంప్‌తో కత్రినా!

కత్రినాకైఫ్.. 'మల్లీశ్వరి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూర గొన్న అందాల భామ.. ఈచిత్రం విడుదలై 18 ఏళ్లు అయ్యింది.. విక్కీ కౌశల్‌ను వివాహామాడిన ఈ అందాల బొమ్మ లైఫ్‌లో సెటిల్ అయ్యిం ది..ఇదిలా ఉండగా పెళ్లైన తర్వాత ఓ ఫొటో గ్రాఫ్‌ను షేర్ చేసి ఇదిగో కత్రిన బేబీ బంప్ అంటూ ముంబై మీడియా ఓ ప్రచారాన్ని ఊదర గొట్టింది. కానీ ఇన్ని రోజులు ప్రతిసారీ సోషల్‌మీఇయాలోఈ పుకార్లను కొట్టిపారే సిందీ భామ.. ఇపుడు తాజాగా కత్రినా వదులుగా ఉన్న బ్రౌజర్ స్వెట్ షర్ట్ ధరించి ఎయిర్‌పోర్ట్‌లో కన్పించింది.. ఈ లుక్ ప్రెగ్నెన్సీ పుకార్లకు ఉసిగొల్పింది.. దీంతో ఓ నెటిజన్ ఆమె గర్భవతిగా కన్పి స్తోంది. ఇది మంది విషయం.. అని పేర్కొనగా, మరొకరు మాత్రం ఫిట్ ఫ్లాట్ టమ్మీ ఉన్న నటీమణుల్లో ఆమె ఒకరు.. కనుక ఇది (బేబీ బంప్) ఇపుడు స్పష్టంగా కన్పిస్తోంది త్వరలోనే ప్రకటిస్తారని ఆశిస్తున్నాను .అంటూ పేర్కొన్నారు. త్వరలో వీరి జంట అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటిస్తారని ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఇది బిగ్ అచీవ్‌మెంట్...

క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయకు సీక్వెల్‌గా వచ్చిన కార్తికేయ2 చిత్రాన్ని టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మించారు.. ఈనెల 13న థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా చిత్రయూనిట్ సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు డైరెక్టర్ శ్రీవాసు, మైత్రీ అధినేత నవీన్ ఎర్నేని తదితరులు పాల్గొ

**కార్తికేయ2 సక్సెస్‌మీట్‌లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్**



న్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమాను హిందీలో సరదాగా రిలీజ్ చేద్దామని 50 థియేటర్లలో రిలీజ్ చేస్తే అది రెండో రోజుకు 700 థియేటర్లలో ఆడుతుంది.. అంటే ఇవాల సినిమా లాంగ్వేజ్ అనే బారికేడ్లను క్రాస్ అయ్యి ప్రజల గుండెల్లోకి వెళ్లింది అంటే సినిమాలోసత్తా లేకపోతే అన్ని థియేటర్లలో ఆడదు కదా.. కాబట్టి ఈసినిమా ఇంకా పెద్ద విజయం సాధించాలని అన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఇండియా వైజ్ అందరి ప్రేక్షకులకు రీచ్ చేసిన కార్తికేయ2 సినిమా హోల్ టీంకు కంగ్రాట్స్ అన్నారు.. ఆగస్టు నెల ఇండ్రస్టీకి ఊపిరి పోసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చిత్ర నిర్మాత జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మా సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. చందు మొండేటి చాలా హార్డ్‌వర్క్ చేశారని, నిఖిల్, అనుపమ, టీం అలాగే టెక్నికల్ టీం అందరూ బాగా సపోర్ట్ చేయటంతో సినిమా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో అఖిల్, శ్రీవాస్, చిత్ర దర్శకుడు చందు మొండేటి తదితరులు మాట్లాడారు.

# రామ్‌కమల్ ముఖర్జీ ...'1770'

ప్రముఖ బెంగాలీ రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన ఆనందమర్ అనే నవల రచించిన వందే మాతర గీతాన్ని మన జాతీయ గేయంగా మనం స్వీకరించాం... ఆ పాట రాసి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను నిర్మాతలు శేలేంద్రకుమార్, సంజయ్ కుట్టి, కృష్ణకుమార్ బి. సూరజ్ శర్మ విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రతిష్టాత్మక



ప్రాజెక్టు 1770ను ప్రకటించారు.. ఎస్ఎస్1 ఎంటర్‌టైన్‌మెంట్, పికె ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై బహుభాషా చిత్రంగా ఈచిత్రాన్ని బకించంద్ర చటర్జీగారు రాసిన ఆనంద్ మఠ్ అనే నవలను ఆధారంగా చేసుకుని రూపొందించబోతున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు రాజమౌళి దర్శకత్వ శాఖలో ఈగ, బాహుబలి వంటి భారీ చిత్రాలకు పనిచేసిన అశ్విన్ గంగరాజు ఈసినిమాను డైరెక్టు చేయబోతున్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్విన్ గంగరాజు, రామ్‌కమల్, శైలేంద్ర, పికె ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత సూరజ్ శర్మ, సుజోయ్ కుట్టి, కృష్ణకుమార్.బి తదితరులు మాట్లాడారు. 1770 చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో రూపొందిస్తున్నారు.. ఈసినిమాలో ప్రధాన తారగణంను దసరాకు ముందుగానే నిర్ణయించ నున్నారు.. దీపావళినాటికి మొత్తం నటీనటులు, సాంకేతిక నిపుణులను ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం దర్శకుడు అశ్విన్ తన టీంతో ఈచిత్రాన్ని పీరియాడిక్ సినిమాగా యూనిక్‌గా రూపొందించటానికి రీసెర్చ్‌చేస్తున్నారు.



పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వర రావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రం ఫస్ట్‌డే ఫస్ట్‌షో. మిత్రవింద మూవీస్ సహ నిర్మాతగా వ్యవహ రిస్తోంది. ఈచిత్రాన్ని ఏడిదశ్రీరామ్ సమర్పి స్తున్నారు.

# ఫుల్ ఎంటర్‌టైనర్

**-దర్శకులు వంశీధర్, లక్ష్మీనారాయణ**

శ్రీకాంత్‌రెడ్డి, సంచిత భాషు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 2న చిత్రం విడుదల కానున్న సందర్భంగా చిత్ర దర్శకులు వంశీధర్‌గౌడ్, లక్ష్మీనారయణ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే.. ఈ కథ మాకు చాలా ఎక్సయిట్ చేసింది.. దర్శకులుగా లాంచ్ అవ్వటం కంటే కథను అద్భుతంగా తీయాలనే ఆలోచనపైనే దృష్టిపెట్టాం.. తొలిసారిగా డైరెక్టర్‌గా అనుభవం లేదు.. మరొకరు ఉంటే బాగుంటుందని అనుకున్నాం.. దీంతో మేమిద్దరం అద్భుతమైన సమన్వయంతో పనిచేశాం.. ఇందులో హీరో పేరు శ్రీను. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ అభిమాని... కాలేజీలో ఒక అమ్మాయిని ఇష్టపడుతుంటాడు. ఆ అమ్మాయి చాలా రోజుల తర్వాత శ్రీనుతో తొలిసారి మాట్లాడుతుంది.. పవన్‌కల్యాణ్ ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షో టికెట్లు కావాలని అడుగుతుంది.. ఆ టికెట్లు సంపాదించటానికి శ్రీను ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. ఈ కథ మొత్తం రెండు రోజుల్లో జరుగుతుంది.. హీరో గోల్,. ఫస్ట్‌డే ఫస్ట్‌షో టిక్కెట్లు సంపాదించటం . ఆగోల్ రీచ్ అయ్యే క్రమంలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటా యి . కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. ఇందులో చాలా అంశాలు రీక్రియేట్ చేశాం..సీనియర్లతో పనిచేయటం చాలా మంచి అనుభవం... వారి అనుభవంతో యాడ్ చేసిన ఫ్లేవర్ అద్భుతం అన్పించింది. వారితో పనిచేయటానికి కాస్త భయపడ్డాం.. తనికెళ్ల భరణిగారు లాంటి సీనియర్ నటులకు మనం ఏం చెప్పగలం.. అన్పించేది.. అయతే వాళ్లు గొప్ప ప్రోత్సాహం ఇచ్చారు. అంద రి సీన్స్ అద్భుతంగా వచ్చాయి. యంగ్‌టీంతో పనిచేయటాన్ని వాళ్లు ఎంజాయ్ చేశారు. పూర్ణో దయ అంటేనే క్లాసిక్.. సినిమాను ప్రేమించే నిర్మాతలు. సినిమాలో స్వర్ణయగం చూశారు.. శ్రీజ గారు చాలా ఉత్సాహంగా ఉంటారు. కొత్తగా చేయబోతున్న సినిమాల్లో చాలా కొన్ని ఆలోచనలు ఉన్నాయి. ఇంకా ఏదీ ఖరారు కాలేదు..

# 'ఒకే ఒక జీవితం' వీడియో

హీరో శర్వానంద్ 30వ సినిమాగా తెరకెక్కుతున్న చిత్రం ఒకే ఒక జీవితం... నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను అలరించే ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈచిత్రంతో తెలుగు అడుగుపెడుతోంది.. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈచిత్రం సెప్టెంబర్ 9న థియేటర్లలో విడుదల కాబోతోంది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒకటే కదా.. సాంగ్ లిరికల్ వీడియోను విడుదల



చేశారు. ఈపాట కథానాయకుడి జీవితం సోల్‌మేట్ సెర్చింగ్ నేపథ్యంలో చాలా ఆసక్తికరంగా సాగింది.. జేక్స్ బిజోయ్ ఈ పాట కోసం యూత్‌ఫుల్ ట్రెండీ ట్యూన్‌ను కంపోజ్ చేయగా, పాటకు కృష్ణకాంత్ అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. గౌతమ్ భరద్వాజ్ పాటను ఎనర్జిటిక్‌గా పాడిన విధానం ఆకట్టుకుంది. ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమ్మ పాట అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ మూవీకి తరుణ్ భాస్కర్ డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# అందరూ ఎంజాయ్ చేస్తారు: రజనీ తాళ్లూరి

కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'కళాపురం'.. ఈచిత్రం ఈనెల 26న రిలీజ్ అవుతోంది.. ఇటీవల డిఫరెంట్‌కాన్సెప్ట్ కథలతో సినిమాలను ఎంపిక చేసుకుంటున్న కరుణకుమార్ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ , ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్





బ్యానర్‌పై రజనీతాళ్లూరి నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత రజని మాట్లాడుతూ, తన భర్త ఈచిత్ర నిర్మాణంలో ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. టీం కష్టపడి పనిచేసిందన్నారు. ఆగస్టు 26న ఈచిత్రం విడుదల కాబోతోందని తెలిపారు.. అందరూ ఈ మూవీని ఎంజాయ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు కరుణకుమార్, జీస్టూడియో నిమ్మకాయల ప్రసాద్, సత్యం రాజేష్, చిత్రశీను తదితరులు మాట్లాడారు.

**న్యూ ఇన్‌స్టా పిక్ కేతిక శర్మ**




# ఆది కెరీర్‌లో బెస్ట్ మూవీ

ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం తీన్‌మార్ ఖాన్.. విజన్ సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం3గా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి ఈసినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇందులో పాయల్ రాజ్‌పుత్‌హీరోయిన్‌గా నటిస్తోంది. నాటకం వంటి విభిన్న కథాంశంతో కూడుకున్న చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కళ్యాణ్. జి.గోగణన దర్శకత్వంలో ఈమూవీ రూపొందింది.. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్లకు మంచి




స్పందన వచ్చింది. ఆగస్టు 19న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసంద ర్భంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. నిర్మాత నాగం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కల్యాణ్ స్టోరీ చెప్పగానే సింగిల్ టేక్‌లో ఓకే చెప్పానని, ఆ తర్వాత ఆది బాబు దగ్గరకు వెళ్లి కథ చెప్పటం జరిగిందన్నారు. ఆయన వెంటనే ఓకే అన్నారని అన్నారు. ఆదిగారి కెరీర్ బెస్ట్ సినిమా ఇస్తానని అన్నానని, ఒక్కరోజు షూటింగ్ వెళ్లటంతో ఆది బాబుతో నాకు మంచి ర్యాపో ఏర్పడింది.. మంచి స్నేహితుడిగా మారిపోయాడని అన్నారు.. సాయికార్తీక్ వల్లే ఈసినిమాకు బీజం పడిందన్నారు.. సినిమాకు సంగీతంతో ప్రాణం పోయాలని సాయికార్తీక్‌తో అంటే ప్రాణం పెట్టాడు అన్నారు. తీన్‌మార్ ఖాన్ అనేది మా టీంకు బెస్ట్ మూవీ అవుతుందన్నారు. ఆగస్టు 19న ఈచిత్రం విడుదల కాబోతోందన్నారు.. కార్యక్రమంలో సంగీత దర్శకుడు సాయికార్తీక్, సాయికుమార్, ఆది సాయి కుమార్, సిద్దు జొన్నలగడ్డ, అడివి శేష్, సుధీర్‌బాబు, దర్శకుడు కళ్యాణ్ జి.గోగణ, శ్రీకాంత్ అయ్యంగార్, పాయల్ రాజ్‌పుత్ తదితరులు మాట్లాడారు.

# సినిమాను సక్సెస్ చేయాలని కోరుతున్నా

డిఫరెంట్ టైటిల్, నేటితరం ఆడియనన్స కోరుకునే థ్రిల్లింగ్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అం.అ: మూవీ. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ కథకు తెరరూపమిస్తూ డైరెక్టర్ శ్యామ్ మండల ఈసినిమాను రూపొందిస్తున్నారు.. సుధాకర్ జంగం, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం అం అ: .. రంగస్థలం మూవీ మేకర్స్ శ్రీపద్మఫిలిమ్స్ బ్యానర్‌పై జోరిగె శ్రీనివాస్‌రావు




ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెట 19న విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రారంభించటానికి చాలా టైం పట్టిందన్నారు. ఈ కథకు కొత్తవాళ్లు అయితే బాగుంటుందని అన్పించిందన్నారు. ఆ టైంలో సుధాకర్ కన్పించారన్నారు. రెండు పాండమిక్స్ వచ్చినా తట్టుకున్నామన్నారు.. దర్శకుడు ఎంతో కష్టపడి సినిమాను తెరకెక్కించారని అన్నారు. అందరూ చాలా కష్టపడి పనిచేశారన్నారు.. ఆగస్టు 19న విడుదల కాబోతోందని, ఈ సినిమాను అన్నివర్గాల ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, దర్శకుడు శ్యాం మండల, హీరోయిన్ సిరి కనకాల, ఎడిటర్ జెపి, కెమెరామెన్ శివారెడ్డి తదితరులు మాట్లాడారు.

# 'మూడు చేపల కథ'



సమంత ఫేమం ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహించిన రెండో చిత్రం మూడు చేపల కథ.. విడుదలకు రెడీ అవుతోంది.. రియలిస్టిక్ డాక్యుమెంటరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ట్రైలర్ ఆవిష్కరణ సంస్థ కార్యాలయంలో నిరాడంబరంగా జరిగింది.. దర్శకుడు ముఖేష్ కుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా, కదిరిలో జరిగిన యదార్ధ సంఘటనల ఆధారంగా మూడు చేపల కథ ను రూపొందిం చామన్నారు.. అందరినీ అమితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. అతి త్వరలో విడుదల చేసేందకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అప్పాజీ, జీలన్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు.. పృధ్వీ, అర్షద్ షేక్, బాలాజీ, సాయినాథ్, హర్ష, రెహ్మనన్ తదితరులు నటిస్తున్నారు.

# దసరాకు 'ఐక్యూ' రిలీజ్

కఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల రాజేశ్వరి సమర్పించు సాయి చరణ్, పల్లవి జంటగా శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఐక్యూ... ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని దసరాకు విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్ మాట్లాడారు.. ఈనెల 25తో షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నారు. ఒక



ఐటమ్‌సాంగ్ సత్యప్రకాస్‌గారితో చేస్తున్నామని, గతంలో కూడ మూడు షెడ్యూల్స్‌లోచిత్రం పూర్తయిపోయిం దన్నారు. రెండు సాంగ్స్ చాలా బాగా వచ్చాయన్నారు. వరికుప్పల యాదగిరి, నాగేంద్రప్రసాద్ ఒక పాట రాస్తున్నారన్నారు. చాలా బాగా వచ్చాయన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను చేశామని, ప్రొడ్యూసర్‌గారు ఎంతో సహకరించారన్నారు. కార్యక్రమంలో నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ, తన సోదరుని కుమారుడు సాయి చరణ్ హీరోగా నటిస్తున్నాడని, వైజాగ్‌లోని ఓ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సులో శిక్షణ పొందినట్టు తెలిపారు.

# ఆకాశ వీధుల్లో మన మహిళలు

స్వాతంత్ర్య అమృత మహోత్సవం 75

75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో సమానత్వం కోసం మనమింకా పోరాడుతేనే ఉన్నాం. ఈ విషయంలో విదేశాలన్నీ పురోగతి సాధిస్తున్నా.. మనమింకా నిరూపించుకుంటూనే ఉన్నాం. లింగ సమానత్వంలో 146 దేశాల్లో 135వ స్థానం మనది. అలాంటి మన దేశం వైపు ఒక విషయంలో మాత్రం ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. అదే ఏవియేషన్ రంగం. ఎంతో ధైర్యం, సాహసం, చాకచక్యం అవసరమైన దీనిలో.. ప్రపంచంతో పోలిస్తే మనదే హవా మరి!



**ప్రేమ్ మాథుర్..** అమ్మాయిలు.. పైలట్లు అన్న విషయం మనల్ని పెద్దగా ఆశ్చర్య పరచదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో ఎంతో మంది మహిళలు పైలట్లుగా రాణిస్తున్నారు. ప్రేమ్ మాథుర్‌ని ఏకంగా ఎనిమిది వైమానిక సంస్థలు తిరస్కరించాయి. అయినా పట్టు వదలక 1947లో హైదరాబాద్‌లోని డెక్కన్ ఎయిర్‌వేస్‌లో 38 ఏళ్ల వయసులో ఉద్యోగం సాధించింది. తను తొలి భారత మహిళా కమర్షియల్ పైలట్. ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్ర, మౌంట్ బాటెన్ వంటి ప్రముఖు లెందరో ఈమె ప్రయాణికులే. ఈవిడ జేడీ బిర్లా ప్రైవేట్ జెట్ పైలట్ కూడా.

**దర్బా బెనర్జీని..** విమానాన్ని నడపాలనుకున్న దర్బా బెనర్జీని ఫైట్ అటెండెంట్‌గా చేర్చుకున్నారు. 1950ల నాటి మాటిది. కానీ ఆవిడ లక్ష్య మది కాదు! పట్టుబట్టి పైలట్ కొలువు సాధించడమే కాదు. 1956లో ఇండియన్ ఎయిర్‌లైన్‌లో కెప్టెన్ అయ్యింది. టోర్నడో ఎ-200 ఎయిర్‌క్రాఫ్ట్‌ను నడిపిన తొలి మహిళగా కూడా ఎదిగింది.



**నివేదితా భాసిన్ ..** మూడు దశాబ్దాల క్రితమే. మన నివేదితా భాసిన్ ప్రపంచంలోనే అతి పిన్న కమర్షిల్ ఎయిర్‌లైన్ కెప్టెన్‌గా నిలిచింది. కానీ తొలినాళ్లలో ఆమె పరిస్థితేంటో తెలుసా? విమాన సిబ్బంది ఆమెను 'ప్రయాణికులకు కన బడకుండా కాక్‌పిట్‌లోనే ఉండ'మనే వారట. అదేమంటే. 'ఒక ఆడపిల్ల విమానం నడుపుతోందంటే ప్రయాణికులు భయపడతార'ని చెప్పేవారట.



**సరళ టకరాల్..** దేశంలో మొదటి ఎయిర్‌క్రాఫ్ట్‌ని నడిపింది సరళ టకరాల్. అమె చీర కట్టులో, పెళ్లయ్యాక. 21 ఏళ్ల వయసులోనే పైలట్ లైసెన్స్ సాధించింది. ఈవిడ. వెయ్యి గంటల పాటు విమానాన్ని నడిపి 'ఎ' లైసెన్స్ పొందిన తొలి భారతీయ మహిళగా నిలిచిది. తొలి భారత మహిళా ఎయిర్ మెయిలహ్ పైటల్ కూడా.



**హరిత కౌర్..** వీరంతా మగవాళ్లతో కలిసి విమానం నడిపిన వారే. 1992 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో పూర్తిగా మహిళలే విమానాన్ని నడిపే అవకాశం దక్కలేదు. 1994లో హరిత కౌర్ దేశంలో ఆ అవకాశాన్ని దక్కించుకుని తొలి మహిళా సోలో పైలట్ అయ్యింది. అప్పటికి తన వయసు 22 ఏళ్లే.



**జోయా అగర్వాల్..** గత ఏడాది పూర్తి మహిళా బృందంతో 17 గంటలపాటు శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బెంగళూరుకు నాన్‌స్టాప్ ఫ్లైట్‌ను నడిపి, ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

- ఈ ప్రయాణంలో మరో ముందడుగు పడి 2019లో ఫైటర్ పైలట్ హోదానూ దక్కించుకున్నాం. భావనాకాంత్, మోహనా సింగ్, అవనీ చతుర్వేది తొలి భారతీయ మహిళా ఫైటర్ పైలట్లుగా నిలిచారు. ఇవన్నీ ఈ రంగంలో మన సత్తాని నిరూపిస్తున్న ఉదాహరణలు. ఇవే ప్రపంచం మనవైపు ఆసక్తిగా చూడటానికీ కారణమవుతున్నాయి. 12.4.. మనదేశంలో మహిళా పైలట్ల శాతమిది. ప్రపంచంలోనే అగ్రస్థానం కూడా. ఏవియేషన్ రంగంలో అగ్రగాములైన అమెరికా, ఆస్ట్రేలియాలు ఈ విషయంలో మన దరిదాపుల్లో లేవు. ఎందుకంటే వాటి శాతాలు 5,5,4.7 మాత్రవే.

**ఏంటీ.. ప్రత్యేకత ..** 1983-1997 మధ్య ప్రమాదానికి గురైన విమానాలపై ఓ పరిశోధన జరిగింది. ఆ నివేదిక ప్రకారం.. వాటిని నడిపిన వారిలో మగ పైలట్లె ఎక్కువ. మహిళలు రిస్క్ ఆవకాశాలను పలుమార్లు అంచనా వేసి, ఆ తర్వాతే పనిలోకి దిగుతారట. అందుకే ప్రమాదాలు తక్కువనేది నిపుణుల మాట. పైగా వీరికి ఆంక్షలు. సమాజ కట్టుబాట్లు ఎక్కువ. అందుకే తమని తాము నిరూపించుకోవాలన్న తపనతో ఎక్కువ కష్టపడతారట. తప్పుకు ఆస్కారమివ్వొద్దని ప్రతి విషయాన్నీ సూక్ష్మ పరిశీలన చేస్తారట. సంస్థలు కోరుకునే లక్షణాలు ఇవేగా మరి. అందుకే అవీ అమ్మాయిలకు ప్రోత్సాహమిస్తున్నాయి.

**ఎన్నో సదుపాయాలు..** అదే సమయంలో.. మహిళలకుండే ఆదనపు బాధ్యతలను ఎయిర్‌లైన్స్ సంస్థలూ అర్థం చేసుకుంటున్నాయి. వీలున్న సమయాల్లోనే పనిచేసే అవకాశం కల్పిస్తున్నాయి. గర్భధారణ సమయంలో తగిన విశ్రాంతిని ఇస్తున్నాయి. జీతంతో 26 వారాల ప్రసూతి సెలవులు ఇస్తున్నాయి. పిల్లల కోసం క్రెష్‌లనీ ఏర్పాటు చేశాయి. పాపయికి అయిదేళ్లు వచ్చే వరకూ నెలలో 2 వారాలు సెలవునీ తీసుకోవచ్చు. మహిళా పైలట్లు ప్రసవం తర్వాత తిరిగి విమానం నడిపే వరకూ గ్రౌండ్, అడ్మినిస్ట్రేటివ్ విభాగాల్లో తాత్కాలికంగా పనిచేసే వీలునీ కొన్ని కల్పిస్తున్నాయి. కొన్ని సంస్థలు అర్థరాత్రి వేళల్లో విధులయ్యాక మహిళా పైలట్లను ఇంటి దగ్గర సురక్షితంగా దింపేలా భద్రతా సిబ్బందినీ తోడిచ్చి పంపుతున్నాయి. ఇంట్లోవాళ్లూ అమ్మాయిలకు మద్ధతిస్తున్నారు. రోజుల తరబడి ఇంటికి దూరంగా ఉండటానికి అనుమతిస్తున్నారు. ఇవన్నీ మనకు కలిసొస్తున్న అంశాలే. విమానయాన సంస్థలు కొన్ని తగినంత సిబ్బంది లేక విమానాల్ని రద్దు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. బోయింగ్ సంస్థ లెక్కల ప్రకారం.. వచ్చే రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా ఆరు లక్షలకుపైగా పైలట్లు కావాలి. దేశంలోనూ.. 2025 నాటికి 220 కొత్త ఎయిర్‌పోర్ట్స్ ప్రారంభించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. దీనికి తగ్గట్టుగా శిక్షణ సంస్థలూ ఏర్పాటవుతున్నాయి. వీళ్ల మొగ్గు ఎక్కువగా మనవైపే! అంటే లెక్కలేనన్ని అవకాశాలు మన ముందు ఉన్నాయన్నమాట. ఈ స్ఫూర్తి ప్రదాతలను ప్రేరణగా తీసుకొని సత్తా చాటడమిక మనవంతు సిద్ధమా మరి?.. ❑

## పిల్లలు కుయుక్తులు చేస్తున్నారా..



కొంత మంది పిల్లలు అప్పటివరకు బాగానే ఉంటారు. స్కూల్‌కు టైం అవుతున్నప్పుడు అకస్మాత్తుగా కలుపు నొప్పి అని ఏడుస్తాడు. తీరా స్కూల్ బస్ వెళ్లిన తర్వాత మామూలుగా ఉంటారు. ఇలాంటి ప్రవర్తన వెనుక ఉండే కారణాలను తల్లిదండ్రులు గుర్తించి, పిల్లలెదుర్కొనే నిజమైన సమస్యలను పరిష్కరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

చదువులో బాగా అలసినట్లు అనిపించినా, పాఠశాలలో అసౌకర్యంగా ఉన్నా, టీచర్లు లేదా సహ విద్యార్థులతో ఇబ్బంది ఎదురైనా పిల్లలు స్కూల్‌కు వెళ్లడానికి ఇష్టపడరు. వారి సమస్యలను చెప్పడం తెలియక అబద్ధం ఆడటానికి ప్రయత్నిస్తారు. ఏది చెబితే అమ్మ ఆగిపోతుందో ఆ దిశగా నటిస్తారు. లేదా ప్రణాళికగా సమయాన్ని చూసి మరీ కొత్త ప్లాన్స్ వేయడానికి సిద్ధపడుతుంటారు. అలా వీరి ప్రవర్తన వెనుక కారణాలను పెద్ద వాళ్లు కనిపెట్టగలగాలి. దానికి తగిన పరిష్కారాన్ని అందిస్తే క్రమేపీ ఈ తరహా ఆలోనల నుంచి పిల్లలు బయటపడతారు.

**నిజమేమో ...** కొన్ని సందర్భాల్లో పిల్లలు ఆరోగ్యపరంగా నిజంగానే ఇబ్బంది పడుతుండొచ్చు. ఇంట్లో ఆహారాన్ని తీసుకోవమే కాదు. స్కూల్‌కు తీసుకెళుతున్న లంచ్‌ను తింటున్నారా లేదా కనుక్కోవాలి. అలాగే పెద్దవాళ్లకు తెలియకుండా చాక్లెట్స్ వంటి తీపి పదార్థాలెక్కువగా తీసుకున్నా కూడ కడుపునొప్పి రావడం సహజం. ఈ కోణంలో కూడా తల్లిదండ్రుల పరిశీలన చాలా ముఖ్యం. ఆరోగ్యపరంగా వారిలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాతావరణానికి తగిన ఆహారాన్ని అందించాలి. మంచి ఆహారపుటలవాట్లను అలవరచాలి. అప్పటికీ ఈ సమస్య ఉంటే వైద్యులను సంప్రదిస్తే మంచిది.

**స్నేహితులు...** పిల్లల ప్రవర్తన ఇంట్లోలా బయట ఉండకపోవచ్చు. స్నేహితుల ప్రభావంతో వారిలో మార్పు రావడానికి అవకాశం ఉంది. చదువు, క్రీడలపై ఆసక్తి ఉండే స్నేహితులైతే సమస్య లేదు. అలా కాకుండా చదువంటేనే శ్రద్ధలేని పిల్లలతో మీ చిన్నారులు స్నేహం చేస్తే మాత్రం ఆ ప్రభావం వారిని తప్పుదోవ పట్టిస్తుంది. అబద్ధాలు ఆడటం, చదువులో వెనుకబడుతున్న విషయం ఇంట్లో తెలియకుండా ఉండటానికి రకరకాల కుయుక్తులు మొదలు పెడతారు. ఆదిలోనే దీన్ని గుర్తిస్తేనే, పిల్లలను ఇందులోంచి బయటకు తేవొచ్చు. తెలిసీ తెలియని వయసులో వారు వేసే తప్పటడుగులను గుర్తించి, వారిపై కోపాన్ని ప్రదర్శించకుండా, సున్నితంగా మాట్లాడాలి. భవిష్యత్తుపై అవగాహన కలిగించి మార్చడానికి కృషి చేయాలి. అదీ ఒక రోజు రాదు. ఓర్పుతో క్రమంగా వారిలో మార్పు తేవడానికి ప్రయత్నించాలి. ❑

### చెలి చిట్కా

చాకు జిగురుగా మారి తరగడానికి వీలుగా లేకపోతే, వెనిగర్‌లో ముంచిన స్పాంజితో తుడిస్తే సరి. ❑



## చక్కని పెయింటింగ్‌తో రాగి





రాగి గ్లాసులో నీళ్లు తాగడం మంచిదని తెలిసినా.. వాటిని మాటిమాటికి శుభ్రం చేసుకోవాలి. లేకపోతే రంగుమారి చూడ్డానికి బాగోవు. ఆ బాధలేకుండా.. ఇప్పుడు రాగి జార్‌లు.. గ్లాసులు చక్కని పెయింటింగ్స్‌తో వస్తున్నాయి.చూడ్డానికి బాగుంటాయి. ఆరోగ్యానికి మంచివి. మీరూ చూసేయండి ఒకసారి.















## గుప్పెడంత పప్పులు కొండంత బలం



నట్స్ తరచూ తీసుకోవడంవల్ల గుండె జబ్బులూ, టైప్ 2 మధుమేహం లాంటివి దూరం చేస్తాయని చాలా అధ్యయనాల్లో తేలింది. అయితే రోజూ వీటిని ఓ గుప్పెడు తీసుకుంటే, మహిళల్లో రొము ్మ క్యాన్సర్ ముప్పుని సగానికి తగ్గాస్తాయని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ క్యాన్సర్‌తో తాజాగా ప్రచురితమైన ఓ అధ్యయనం చెబుతోంది. అంతేకాదు, మరణించే ముప్పుని మూడో వంతుకు తగ్గిస్తాయట. బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, వేరు సెనగ.. లాంటి అన్ని రకాల నట్స్‌కీ ఇది వర్తిస్తుంది. నట్స్‌లో ప్రొటీన్, అసంతృప్త ఫ్యాటీయాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, ఖనిజ లవణాలు అధిక మోతాదులో ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే కణాల ఎదుగుదలను అడ్డుకుంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం మర్చిపోవద్దు మరి. ❑

## భయం, ఆందోళనకు వివేకమే విరుగుడు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


నన్ను భయం బాధిస్తోంది. ఆందోళన వేధిస్తోంది. నేను సహజంగా ధైర్యవంతురాలిని. ఎన్నో ఆటు పోట్లకు ఎదుర్కొన్నాను. నా 50 యేళ్ళ వయసులో ఎంతో అనుభవం గడించాను. అయితే కొన్ని సమస్యలు, కేసులు ఎదుర్కొనే క్రమంలో మనసు బలహినపడింది. భయం, ఆందోళన ఎక్కువ అవడంతో గుండెదడ, ఒంటిలో వణుకు ప్రారంభమయ్యింది. ఎంత ప్రయత్నించినా నియంత్రించుకో లేకపోతున్నాను. మాది మధ్యతరగతి కుటుంబం. చిరు వ్యాపారమే జీవన ఆధారం. నేను, మా వారు ఇద్దరం పదవ తరగతి వరకు చదువుకున్నాము. చిన్న చిల్లరకొట్టుతో జీవితం ప్రారంభించాము. క్రమంగా వ్యాపారాన్ని విస్తరించాము. మాకు ఒక బాబు, ఒక పాప పుట్టారు. ఇద్దరినీ డిగ్రీ వరకు చదివించాము పిల్లలు ఎదిగిన తరువాత ఇంకొంత సంపాదన ఉంటే మంచిదని భావించి షేర్ మార్కెట్టులో పెట్టుబడి పెట్టడం ప్రారంభించాము. ఆ క్రమంలో ఒక వ్యక్తి పరిచయం అయ్యారు. మా కుటుంబానికి సన్నిహితుడయ్యారు. అందరం ఆయనను నమ్మి ఆయన ద్వారా షేర్‌లు కొనడం, అమ్మడం ప్రారంభించాము. క్రమంగా ఆయన మీదనే పూర్తిగా ఆధారపడ్డాము. ఆయన మాకు తెలియకుండానే మా డబ్బు ఆయన ఖాతాలోకి మార్చుకుంటూ వచ్చారు. మాకు మాత్రం అంత లాభం, ఇంత లాభం అంటూ చెప్పి భ్రమలు కల్పిస్తూ వచ్చారు. మేము ఆశపడి అక్కడ, ఇక్కడ అప్పులు చేసి, చిట్టిలు పాడి లక్షల సొమ్ము ఆయన చేతిలో పోశాము. రెండు మూడేళ్లు బాగానే జరుగుతున్నట్టు మమ్మల్ని నమ్మిస్తూ వచ్చారు. మా పిల్లలు పెద్దవారైన తరువాత అనుమానం వచ్చి ఆరాతీయడం ప్రారంభించారు. అప్పటికే పూర్తిగా మునిగిపోయామని గ్రహించారు. అతన్ని నయాన భయాన ప్రాధేయపడి చూశాము. కానీ ప్రయోజనం లేకపోయింది. ఆఖరికి పోలీసులను ఆశ్రయించాము. పోలీసులు అతనితో కుమ్మక్కుఅయ్యారు. మేము పట్టించినా అతని వదిలిపెట్టి బెయిలు తెచ్చుకోవడానికి సహకరించారు. కేసును నేరుగార్చి తప్పుల తడకగా చార్జిసీటు కోర్టులో ఫైల్ చేశారు. దానిపై మేము అభ్యంతరాలు తెలుపగా మేజిస్ట్రేట్ తిరిగి పరిశోధించి అదనపు చార్జిసీటు వేయమని ఆదేశించారు. అయినా వారు మరొక విధంగా నీరుగార్చారు. ప్రభుత్వ న్యాయవాధిని సంప్రదించినా పెద్దగా ఫలితం లేకపోయింది. నాలుగేళ్ల తరువాత కేసులు విచారణకు వచ్చింది. పది రోజుల క్రితం కోర్టుకు వెళ్ళాను. కేసులులో ఉన్నట్టే మేజిస్ట్రేటుకు చెప్పాలని పోలీసులు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది అలాగే చెప్పమన్నారు. వారు చెప్పిన ప్రకారం చెపితే కేసు నిలవదనిపించింది. దాంతో మరొక వాయిదా కోరాను. ఆ సమయంలో నేను తీవ్రంగా భయపడ్డాను శరీరమంతా చెమట పట్టింది. గుండెదడ పెరిగింది. కళ్ళు తిరిగి క్రిందపడిపోతానేమో అనిపించింది. అయితే ఎలాగో తమాయించుకుని ఇంటికి చేరుకున్నాను. అప్పటి నుంచి రోజులు పలు దఫాలు చేతులు కాళ్లు వనకడం, గుండె వేగంగా కొట్టుకోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితులనుంచి బయటపడి కేసు గెలిచేమార్గం చెప్పండి. - ఒక సోదరి, కడప




అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. ఎంత ధైర్యం, ఆత్మ విశ్వాసం ఉన్న వారైనా ఒక్కోసారి పరిస్థితులకు తలవంచక తప్పదు. వరుస పరాజయాలు, నష్టాలు పరిష్కారం కాని సమస్యలు మనిషిలో భయం, ఆందోళన కలిగిస్తాయి. దీంతో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఈ దశలో నాడీవ్యవస్థ కూడ తీవ్రంగా స్పందిస్తుంది. ఈ సమస్యలు దీర్ఘ కాలం కొనసాగితే డిప్రెషన్ ఆవహించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ పరిస్థితులను అధిగమించడానికి అవగాహన, వివేకం పెంపొందిచుకుని పరిష్కార మార్గాలు అన్వేషించడమే చక్కని మార్గం. మీ కేసులు పోలీసులు, ప్రభుత్వ న్యాయవాది కూడ నిందితునితో లాలూచీ పడ్డారని చెప్పారు. అంత మాత్రాన భయపడ వలసిన పనిలేదు. మేజిస్ట్రేట్ అనుమతితో మంచి అనుభవం ఉన్న వ్యక్తిగత న్యాయవాదిని పెట్టుకోండి. మీ కేసు వివరాలను పూర్తిగా చెప్పండి. విచారణ సమయంలో ఆయన మొత్తం వివరాలు లాగడానికి ప్రయత్నిస్తారు. తార్కికంగా ఆలోచించి ఆర్గుమెంటు చేస్తారు. సహజంగా తప్పు చేసిన వారు తప్పించుకోలేడు. ఒక చోటదొరికిపోతారు. అంతా చక్కగా సాగితే కేసు మీకు అనుకూలం అవుతుంది. కాగా ఎవరైనా మధ్యవర్తుల ద్వారా పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయేమో ప్రత్నించండి. దీంతో మీ మనసు కుదటపడి, ఊరట చెందుతుంది. పరిష్కార మార్గాలు స్ఫురించడంవల్ల భయం, ఆందోళన తగ్గి ఆశావాదం బలపడుతుంది. దీంతో ఒత్తిడి తగ్గి ఉత్సాహం కలుగుతుంది. దీనితో పాటు వాకింగ్, యోగ, ధ్యానం సాధన చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. సమతుల ఆహారం సరైన నిద్రకు ప్రాధాన్యత ఇవ్వండి. ఇవన్ని పాటించినా మీలో ఆందోళన తగ్గక పోతే తీవ్రంగా ఉందని గుర్తించి సైకాలజిస్టు ద్వారా సైకోథెరఫీ, కౌన్సెలింగ్ చేయించుకొండి. అదీ ఫలితం ఇవ్వకపోతే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించుకొండి తప్పక మార్పు వస్తుంది. ❑

వ్యథ

## నీవే నా తోడు నీడ



**రామకృష్ణ పరమహంస** తన చిత్రాన్ని చూపిస్తూ 'ఇది రైలు పెట్టెలలో, సముద్రం మీద, ఓడలలోను పయనిస్తుంది. ప్రజలు జేబులలోను, తమ చేతి గడియారాలపైనా ఉంచుకుంటారు' అన్నారు. అది సత్యమైంది. సాయిబాబా విషయంలోను అది సత్యమే అయ్యింది. హరిసీతారాం దీక్షిత్‌కు 16 జనవరి, 1925న ఒక సాయిభక్తుడు 'మీరు నాకు శ్రీ సాయిబాబా ఫోటోను, ఊదిని ఇచ్చారు. ఆ ఫొటోను, ఊదిని నేను ఎప్పుడు వెంట ఉంచుకోవటం వలన ఎన్నో సమస్యల నుండి బయటపడ్డాను' అని రాశాడు. 1925 నాటికే సాయి చిత్రం, ఊది సాయి భక్తునికి తోడు నీడ అయి కూర్చున్నాయి. 90 ఏళ్ల అనంతర పరిస్థితి చెప్పనక్కర లేదు. నాసిక్‌లోని న్యాయవాది ధూమాల్ సాయిబాబా చిత్రాన్ని రాధాకృష్ణ మాయి వద్ద నుండి గైకొన్నాడు. దానిని తన వాడాకు తీసుకుపోవుచుండగా సాయిబాబా చూచాడు. 'భావ్! అది ఏమిటి? అని అడిగాడు. ధూమాల్ 'బాబా! నీవు ఇందు గలవు' అన్నాడు. సాయి 'నాకిమ్ము' అని ఆ చిత్రాన్ని తీసుకొని 'దీనిని భద్రముగా ఉంచుకొనుము' అన్నాడు. ఇటువంటి మహద్భాగ్యము కొరకే అతడు చాలా కాలము నుండి వేచియున్నాడు. ప్రతి నిత్యము దానిని పూజించుచున్నాడు. అయితే ఒక చిక్కు వచ్చింది. ధూమాల్ నాసిక్, దేవార్‌ల మధ్య అనేక సార్లు ప్రయాణం చేయవలసి వచ్చేది. ఆయన తన వెంట ఆ సాయి చిత్రమును తీసుకు వెళ్లేవారు. అంటే సాయినాథుడు ధూమాల్‌కు తోడు, నీడ అయినాడు. ప్రతిసారి ఆ చిత్రమును, ఇతర చిత్రములను వెంట తీసుకు వెళ్ళేవాడు. కొందరు ఆయనను 'వాటిని అక్కడ ఉంచవచ్చును గదా' అన్నారు. ఆ విషయంలో సాయి నిర్ణయం ఏమిటో తెలుసుకుందామని చీటీలు వేశేవాడు. ప్రతిసారి పటాలను వెంట తీసుకు వెళ్లమనే వచ్చింది. ఆ చీటీల ద్వార సాయి ఆదేశం ఇచ్చారు. దత్తాత్రేయ దామెదర్‌రాస్నే తన కుటుంబంతో తీర్థ యాత్రలకు వెళ్లాడు. అప్పుడు కూడా ఆయన వెంటన సాయి చిత్రం ఉండేది. ముత్రా అనే ప్రదేశములో ఆయనకు కలరా సోకింది. జీవించటమే కష్టమనిపించింది. సాయిబాబా ఫోటోను తల వద్ద పెట్టి సాంబ్రాణి కడ్డీలు వెలిగించాడు. ఇప్పటికే బాబా మహా సమాధి చెందారు. అయినా సాయి ఊరుకొనడు, దత్తాత్రేయుడు స్వస్తత పొందాడు. సుఖంగా జీవించాడు. అంతే గాక ప్రతి మనిషి జేబూలో, గడియారంపై, పర్సులలో ఇంకా అనేకమైన వాటిల్లోంచి తొంగి చూస్తేనే ఉంటానన్నాడు సాయి.



- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం



# నేటినుంచి భారత్ వర్సెస్ జింబాబ్వే

## అరుదైన రికార్డుకోసం దీపక్ హుడా తహతహ

**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్ గురువారంనుంచి ప్రారంభం అవుతోంది. మొత్తం మూడు మ్యాచ్‌లను హరారే లోనే నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అయ్యే మొదటిమ్యాచ్‌కు సంబంధించి టీమిండియా జట్టుమొత్తం ఇపుడు హరారేలోనే మకాంచేసింది. నీటికొరత కారణంగా ఎక్కువ స్విమ్మింగ్ పూల్స్‌లో ఉండవద్దంటూ బిసిసిఐ కూడా క్రికెటర్లకు ఆదేశాలు జారీచేసింది. ఇదిలా ఉంటే మొదటి వన్డేలో విజయంసాధిస్తే దీపక్ హుడా అరుదైన రికార్డు సాధిస్తాడు. గత ఫిబ్రవరిలో జట్టులోకి అరంగేట్రంచేసిన దీపక్ హుడా ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో తొమ్మిది టి20లు, ఐదు వన్డేలు ఉన్నాయి. ఈ 14 మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయం సాధించింది. దాంతో దీపక్‌హుడా టీమ్‌లో ఉంటే టీమిండియా గెలుపు ఖాయమన్న ప్రచారం ముమ్మరం అయింది. హుడా కూడా విధ్వంసక హిట్టింగ్‌తో టీమ్‌స్కోరును పెంచుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎంట్రీ అయ్యాక 14 మ్యాచ్‌ల్లో విజయాలను చవిచూసిన భారత ఆటగాడు ఎవరూ లేరు. ఓవరాల్‌గా మాత్రం ఈ రికార్డ్‌లో రొమేనియాకి చెందిన సాత్విక్ నదిగొట్ల 15 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. సాత్విక్ దీపక్‌హుడా తర్వాత ఈరికార్డులో దక్షిణాఫ్రికా డేవిడ్‌మిల్లర్ 13 మ్యాచ్‌లతో ఉన్నాడు. ఇపుడు హరారేమ్యాచ్‌లతో దీపక్ హుడా మరో రికార్డుసాధించేపనిలో ఉన్నాడు. ప్రస్తుతం జట్టులో కెఎల్‌రాహుల్‌శిఖర్‌దావన్ రుతురాజ్‌గైక్వాడ్, శుభమన్‌గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్‌వంటివారు జింబాబ్వే వన్డే సిరీస్‌లో ఎంపికయ్యారు. అయితే ఈ వన్డేసిరీస్‌లో జింబాబ్వే జట్టును తేలిగ్గా అంచనావేయవద్దని క్రికెట్ పండితులు చెపుతున్నారు. బంగ్లాదేశ్‌ను చిత్తుచేసి వన్డే, టి20 సిరీస్‌సొంతంచేసుకుంది. కోచ్‌గా లక్ష్మణ్ ఇప్పటికే జట్టుసభ్యులకు సూచనలిస్తున్నాడు. ఇప్పటివరకూ ముఖాముఖీ 673 వన్డేమ్యాచ్‌లు ఆడాయి. భారత్ 51 విజయాలుసాధిస్తే జింబాబ్వే 10మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండుమ్యాచ్‌లు ఎటూ ఫలితం తేలలేదు. ఇరుజట్లు ఎనిమిది ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఢీకొనగా ఏడింటిని భారత్, ఒకసిరీస్‌ను జింబాబ్వే సొంతంచేసుకున్నాయి.

## నన్ను బలిపశువుచేసే కుట్రజరుగుతోంది

### విండీస్ మేనేజ్‌మెంట్‌పై ఆండ్రూ రస్సెల్ ధ్వజం



న్యూఢిల్లీ: వెస్టిండీస్ టీమ్‌మేనేజ్‌మెంట్‌పై ఆ దేశ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ మండిపడ్డాడు. వెస్టిండీస్ క్రికెట్ జట్టులో తనను బలిపశువుచేసే ప్రయత్నాలుచేస్తున్నారని ఆరోపించాడు. జట్టుకోచ్ ఫిల్ సిమ్మన్స్ సీనియర్ ఆటగాడు ఆండ్రూ రస్సెల్‌మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది. సిమ్మన్స్ తన మాటల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించడంకంటేఫ్రాంచైజీ క్రికెట్ ఆడేందుకు చాలామంది ఇష్టడపడుతున్నారని తెలిపాడు. అలాగే టీమ్‌కు ఆడాలని ఎవరినీ రిక్వెస్ట్‌చేయమని కూడా చెప్పాడు. ఈ వ్యాఖ్యలపై రస్సెల్ స్పందించాడు. ఇలాంటిపరిస్థితి వస్తుందని ముందే నాకు తెలుసని, ఇపుడు నిశ్శబ్దంగా ఉండటమే మేలని ట్వీట్‌చేసాడు. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ది హండ్రెడ్ టోర్నమెంట్ ఆడుతున్న రస్సెల్ మరోసారి కీలకంగా మాట్లాడాడు. తనను బలిపశువునుచేసేందుకు విండీస్ మేనేజ్‌మెంట్ ఇలాంటి ఆరోపణలుచేస్తోందనిముందే ఊహించానని చెప్పాడు. విండీస్ కోచ్ వ్యాఖ్యలపట్ల సైలంట్‌గా ఉంటా. అంతకుముందు జరిగిన చర్చల్లో స్పష్టంగా మాట్లాడుకున్నాం. అందుకే ఇప్పుడు చెడ్డవాడిగాచేసి బలిపశువులా బస్సు కిందకు తోసేయాలనిచూస్తున్నారు. విండీస్‌జట్టుతో ఆడాలని, రెండుప్రపంచకప్‌లను గెలవాలని ఉంది. అయితే అలాంటి అవకాశం ఉందని మాత్రం చెప్పలేను. నిజాయితీగా చెప్పాలంటేఫ్రాంచైజీతరపున ఆడేటపుడు రెండు సెంచరీలుచేసానని చెప్పాడు. మాకు కూడా కుటుంబాలున్నాయని, కెరీర్‌లో వచ్చిన అవకాశాలు అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఇపుడు తనకు 34 ఏళ్లు అని ఇప్పటికీ విండీస్‌కోసం ప్రపంచకప్‌లను గెలిపించాలనే లక్ష్యంతోఉన్నానని రస్సెల్ పేర్కొన్నాడు.

## తండ్రి కాబోతున్న యుజ్వేంద్రచాహల్?



**న్యూఢిల్లీ:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ త్రండి కాబోతున్నాడు. ఆతని సతీమ ణికొరియోగ్రాఫర్ ధనశ్రీవర్మ గర్భిణీ అని తెలుస్తోంది. అందరితో సరదాగాను, విభిన్నపోస్టులతో ఫాన్స్‌కు సైతం మతిపోగొట్టే చాహల్ ఇటీవల ఒక సీరియస్ పోస్టుతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఎన్నడూ లేనివిధంగా ఓక్రియేటివ్ పిక్చర్‌ను షేర్‌చేసాడు. దానిపై న్యూలైఫ్ లోడింగ్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దాంతో ఆతని సతీమణి ప్రెగ్నెంట్ అయినట్లుందని ఫ్యాన్స్ కామెంట్‌చేస్తున్నారు. త్వరలోనే చాహల్ తండ్రి కానున్నట్లు ఆతడికి అభినందనలు చెపుతున్నారు. రెండురోజులక్రితమే చాహల్ సోషల్‌మీడియాలో జుగుప్సాకరమైన ట్రోలింగ్ చవిచూసాడు. ఆతని సతీమణి పై కొందరు ఆకతాయిలు హద్దులు దాటి విమర్శించారు. జాగ్రత్తగా ఉండాలనిసూచించారు. లేకుంటే వెటరన్ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సూర్య ఇచ్చిన పార్టీకి ధనశ్రీ చాహల్‌తోకాకుండా సూర్యకుమార్‌యాదవ్‌తో హాజరవడమే ఈ సందేహాలకు తావిచ్చింది. వీటన్నింటినీ కొట్టిపారేసిన చాహల్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్ ఇపుడు తాను తండ్రి కాబోతున్నట్లు పరోక్షంగా చెప్పినట్లయింది.

## కెకెఆర్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్ పండిట్ ఎంపికయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో కోల్‌కత్తా హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్‌బ్రెండన్ మెక్‌కలమ్ వ్యవహరించాడు. కానీ ఈ ఏడాద ఐపిఎల్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. మరోవైపు మెక్‌కల్లమ్ ఇటీవల ఇంగ్లండ్ టీమ్‌కి హెడ్‌కోచ్‌గా వెళ్లాడు. దాంతో ఆతని స్థానంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ హెడ్‌కోచ్‌గా చంద్రకాంత్‌ని నియమించినట్లు కెకెఆర్ బుధవారం వెల్లడించింది. కోచ్‌గా రంజీల్లో చంద్రకాంత్‌కి తిరుగులేని రికార్డు ఉంది. ఆతని పర్యవేక్షణలో ముంబయి టీమ్ మూడుసార్లు రంజీ టైటిల్‌ని గెలవగా విదర్భ రరెండుసార్లు అదికూడా బ్యాక్‌టు బ్యాక్ విజేతగా నిలిచింది. అలాగే మధ్యప్రదేశ్‌కూడా ఒకసారి చంద్రకాంత్‌కోచింగ్‌లో రంజీటైటిల్ గెలిచింది.

## ఫాన్స్‌తో రోహిత్ సెక్యూరిటీకి పాట్లు

**ముంబయి:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మని చూసేందుకు ముంబయిలో ఫాన్స్ ఎగబడ్డారు. గురువారం నుంచి జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌ని భారత్‌జట్టు ఆడుతుండగా ఇప్పటికే కెఎల్‌రాహుల్ కెప్టెన్సీలోని టీమిండియా అక్కడికిచేరుకుంది. కానీ ఈ టూర్‌కి రోహిత్‌శర్మని ఎంపికచేయని భారత్ సెలక్టర్లు ఆతడికి రెస్ట్ ఇచ్చారు. ఈనెల 27 నుంచి ఆసియా కప్‌ప్రారంబం కానుండటంతో రోహితతోపాటు కోహ్లీ, రిషబ్‌పంత్, రవీంద్రజడేజా తదితరులకు రెస్ట్ ఇచ్చారు. ఈ విరామంలో రోహిత్ ఫ్యామిలితో ఎంజాయ్‌చేస్తున్నాడు. ముంబయిలోని ఒక రెస్టారెంట్‌లోభోజనానికి రోహిత్‌శర్మ వెళ్లాడు. కానీ అక్కడికి వచ్చిన సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో రెస్టారెంట్‌కు చేరుకున్నారు. వారిని కట్టడిచేయడం సెక్యూరిటి సిబ్బందికి భారంగామారింది. అదేసమయంలో రోహిత్‌శర్మ తనభోజనంముగించుకుని రెస్టారెంట్ వెలుపలికి వచ్చాడు. కనిపించగానే ఫాన్స్ గట్టిగా కేకలువేస్తూ ఆతని వద్దకు వచ్చేందుకు దూకుడుగా వచ్చారు. దాంతో సెక్యూరిటీ వారిని అదుపుచేయలేకపోయారు. వెంటనే రోహిత్ శర్మ వద్దకివెళ్లిన సెక్యూరిటీసిబ్బంది రెస్టారెంట్‌లోపలికి మళ్లీ వెళ్లాలని విజ్ఞప్తిచేసారు. దాంతో హిట్‌మాన్ మళ్లీ లోపలికి వెళ్లాడు. ఫాన్స్‌ను అక్కడినుంచి పంపించేసిన తర్వాత రోహిత్ ఇంటికివెళ్లాడు. ఇపుడు ఈ విడియో నెట్‌లో చక్కర్లు కొడుతోంది.












## జీవనభృతికోసం వినోద్ కాంబ్లి తంటాలు

### పనిప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి

**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఒకప్పటి సహచర ఆటగాడు వినోద్ కాంబ్లి పనికోసం ఇపుడు ముంబయి క్రికెట్ అసోసియేషన్‌ను అభ్యర్థిస్తున్నాడు. సచిన్‌తోకలిసి స్కూల్‌డేస్‌లోనే ప్రపంచ రికార్డుస్థాపించిన కాంబ్లి అంతర్జాతీయ క్రికెట్‌లోను తన ఎంట్రీని ఘనంగా చాటుకున్నాడు. భారత్ తరపున ఆడిన మొదటి ఏడు టెస్టుల్లోనే 113.29 సగటుతో 793 పరుగులుచేసాడు. వీటిలో రెండు డబుల్ సెంచరీలున్నాయి. జట్టులోకి వచ్చిన కొత్తలోనే ఆతడు వ్యసనాల బారినపడ్డాడు. అతిగా మద్యంసేవించడం, గొడవలు ఆతడిని భారత్‌జట్టుకి క్రమంగా దూరంచేసాయి. 1993లో టెస్టుల్లోకి అరంగేట్రంచేసిన వినోద్ కాంబ్లి 1995 తర్వాత మళ్లీ ఐదురోజుల ఫార్మాట్‌లో ఆడలేకపోయాడు. అలాగే 2000 తర్వాత వన్డేలకీ దూరం అయ్యాడు. ఓవరాల్‌గా ఆతని కెరీర్‌కేవలం తొమ్మిదేళ్లలోనే ముగిసింది. మరోవైపు ఆతని సహచర క్రికెట్ సెచిన్ టెండూల్కర్ ఏకంగా 2 4ఏళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన సంగతి తెలిసిందే. కాంబ్లి రిటైర్మెంట్ తర్వాత పూర్తిగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. వినోద్‌కాంబ్లి కేవలం బిసిసిఐ అందిస్తున్న 30వేల పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్నాడు. ఈ పింఛన్ ఎంతమాత్రం సరిపోవడంలేదని అందుకే కుటుంబాన్ని చూసుకునేందుకు తనకు క్రికెట్‌పరంగా కోచ్ లేదా ఏదైనా పని ఇప్పించాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తిచేస్తున్నట్లు చెప్పాడు. కోచ్ లేదా మరేదైనా పనిలోచేరాలని నిర్ణయించుకున్నట్లు 50 ఏళ్ల కాంబ్లి చెప్పాడు. కోచ్‌గా పనిచేసేందుకు బరువు తగ్గిన కాంబ్లీ తెల్లగడ్డంతో గుర్తుపట్టలేనివిధంగా మారాడు. ఒకవైపు స్క్రీన్ దెబ్బతిన్న ఫోన్‌నే వాడుతున్నాడు. క్రికెట్ క్లబ్‌కు క్యాబ్‌లో వెళ్లలేని దుస్థితి. ఆతడి సన్నిహితుడు నదీమ్ మెమన్ తన కార్లో బాంద్రా వెస్ట్‌లోని ఆతడినివాసంలో పికప్‌చేసుకుంటాడు. ఇంటికెళ్లేందుకుకూడా డబ్బులకోసం మిత్రునివద్ద చేతులు చాచేపరిస్థితి వచ్చిందని కాంబ్లి వాపోతున్నాడు.

# వాణిజ్యం

## ఆర్‌బిఐ సావరిన్ గోల్డ్ బాండ్ల జారీ


ముంబై, ఆగస్టు 17: ఈ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి ప్రారంభమవుతోంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సావరిన్ గోల్డ్ స్కీమ్ రెండవ సిరీస్ ఆగస్టు 22 నుంచి 26 వరకు తెరవబడుతుంది. అంటే ఈ ఐదు రోజుల పాటు తక్కువ ధరకే బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. అయితే సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ 2022-23 సిరీస్-2 కోసం బంగారం ధరను ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్ సిరీస్ జూన్ నెలలో ప్రారంభించబడింది. దీని కింద జూన్ 20 నుంచి 24 వరకు చౌకగా బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ప్రజలకు అవకాశం కల్పించారు. మొదటి సిరీస్ సమయంలో బంగారం ధర గ్రాముకు 5,091 రూపాయలుగా




ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఫిజికల్ గోల్డ్ డిమాండ్‌ను తగ్గించాలనే ఉద్దేశ్యంతో మొదటగా ప్రభుత్వ గోల్డ్ బాండ్ పథకాన్ని నవంబర్ 2015లో దేశంలో ప్రవేశపెట్టింది. దీని కింద ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా 500 గ్రాముల బంగారు బాండ్లను కొనుగోలు చేయవచ్చు. కొనుగోలుదారులు కేవలం ఒక్క గ్రాము నుంచి తమ పెట్టుబడులను ప్రారంభించవచ్చు. ఈ బంగారు బాండ్ కోసం ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి డిజిటల్ మార్గంలో చెల్లించే పెట్టుబడిదారులు కూడా తగ్గింపు పొందుతారు. దీనివల్ల గ్రాముకు రూ.50 తగ్గింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు నిర్ణయించింది. దీని వల్ల ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం లాభదాయకమని చెప్పుకోవాలి.

## చక్కెర సంస్థపై ఎస్‌బిఐ దివాలా పిటీషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 17: దేశీయంగా అతి పెద్ద చక్కెర, ఇథనాల్ తయారీ సంస్థ బజాజ్ హిందుస్థాన్ షుగర్‌పై దివాలా చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎస్‌బిఐ పిటీషన్ వేసింది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అలహాబాద్ బెంచ్‌లో ఈ మేరకు అభ్యర్థన దాఖలు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రుణ వాయిదా, కూపన్ రేటు వడ్డీ చెల్లింపుల్లో జాప్యం చేయడంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం కంపెనీ ఖాతాను మొండి పద్దు కింద వర్గీకరించినట్లు




ఎస్‌బిఐ పేర్కొంది. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 5,607 కోట్ల రూపాయల టర్నోవర్‌పై 268 కోట్ల రూపాయల నికర నష్టం ప్రకటించింది. బజాజ్ హిందుస్థాన్ షుగర్‌కు ఉత్తరప్రదేశ్‌లో 14 ప్లాంట్లు ఉన్నాయి.

## మిరే అసెట్ ఎంఎఫ్ నుంచి రెండు కొత్త ఫండ్స్


**ముంబై, ఆగస్టు 17:** మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్, భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ సంస్థల్లో ఒకటి, తమ రెండు కొత్త ఫండ్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అవి మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికల్స్ ఇటిఎఫ్‌సి ఫండ్ ఆఫ్ ఫండ్ మరియు మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్. భారతదేశంలోని మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో భవిష్యత్తు సాంకేతికతతో ప్రమేయం ఉన్న కంపెనీల ఆధారితమైన ఇటువంటి ఫండ్స్‌ను ప్రారభించడం ఇదే మొదటి సారి. మిరే అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికల్స్ ఇటిఎఫ్‌సి ఫండ్




అండ్ ఫండ్ వివిధ భౌగోళిక ప్రదేశాల్లో ఎలక్ట్రిక్ మరియు అటానమస్ వాహనాలను, వాటికి సంబంధించిన సాంకేతికత, విడిభాగాలు, మెటీరియల్స్ అభివృద్ధి కోసం పనిచేసే కంపెనీల ఆధారితమైన విదేశీ ఇటిఎఫ్‌లలో మదుపు చేస్తుంది. మిరే అసెట్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ ఫండ్ అండ్ ఫండ్ గ్లోబల్ ఎక్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ టెక్నాలజీ ఇటిఎఫ్ యూనిట్లలో మదుపు చేస్తుంది. కనీస మొత్తం ఐదువేలుగా మదుపుచేయాల్సి ఉంటుంది. తర్వాత రూ.1తో పెంచుకోవచ్చు. ఈ రెండు వైవిధ్యభరితమైన పోర్టుఫోలియోతో సంబంధిత ఫండ్స్‌లోని విద్యుత్, మరియు ఆటానమస్ వాహణాలు, కృత్రిమ మేధ టెక్నాలజీల్లో వివిధ దేశాలకు, పర్యావరణ వ్యవస్థకు చెందిన కంపెనీలపై అవగాహతో మదుపుచేస్తుందని సంస్థ మేనేజర్ సిద్ధార్థ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గడచిన ఏడేళ్లలో 20.4శాతం రాబడిని ఎఐక్యూ సూచి అందించిందని సిద్ధార్థ్ వెల్లడించారు.

## గూగుల్ ఉద్యోగులకు షాక్ !

**వాషింగ్టన్, ఆగస్టు 17:** ఆర్థిక మాంద్యం ప్రపంచ దేశాల్ని ఆందోళనకు గురి చేస్తుంది. దీంతో అన్నీ రంగాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలిగించనున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గూగుల్ ఇటీవల రెండవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఆదాయాలు, రాబడుల పరంగా అంచనాల కంటే బలహీనంగా ఉండడంపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల పనితీరును ప్రశ్నించారు. ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నా, వారిలో పనిచేసేది కొంతమందేనంటూ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో జరిగిన ఇంటర్నల్ మీటింగ్‌లో పిచాయ్ అన్నట్లు తెలుస్తోంది. పిచాయ్ వ్యాఖ్యలతో గూగుల్




త్వరలో ఉద్యోగుల్ని తొలగించనుంది అంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఉద్యోగుల్ని తొలగించేందుకు గూగుల్ సిద్ధమైంది. వచ్చే వార్షిక ఫలితాల విడుదల సమయానికి ఉద్యోగుల సేల్స్, ప్రొడక్టివిటీ విభాగాల్లో పర్‌పార్మెన్స్ బాగుంటే సరేసరి. లేదంటే వేటు తప్పదని గూగుల్ క్లౌడ్ సేల్స్ విభాగానికి చెందిన ఉద్యోగులతో తెలిపారు. ది న్యూయార్క్ పోస్ట్ కూడా గూగుల్ ఉద్యోగాల నియామకాన్ని నిలిపివేయడం, అదే సమయంలో తొలగింపుపై ఉద్యోగులు ఆందోళక వ్యక్తం చేస్తున్నారని తెలిపింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

## స్టాక్ సూచీలకు కొనుగోళ్ల మద్దతు!

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్లకు దిగడం మార్కెట్లలో కొనుగోళ్ల సందడి నెలకొంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీలు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. బుధవారం ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 59,938 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 60,323 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 417.92 పాయింట్లు పెరిగి 60,260.13 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 119 పాయింట్లు పెరిగి 17,944.25 పాయింట్ల వద్ద స్థిరపడింది. బజాజ్



ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్ టెల్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి.

## ఫుల్‌బాల్ క్లబ్‌పై ఎలాన్ మస్క్ ఫోకస్

**వాషింగ్టన్, ఆగస్టు 17:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్‌ను కొనుగోలు చేయాలన్న డీల్ నుంచి అర్థాంతంగా వైదొలగి న్యాయ పోరాటంలో చిక్కుకున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పుడు ఇంగ్లిష్ ఫుల్ బాల్ క్లబ్ మాంచెస్టర్ యునైటెడ్ జట్టుపై కన్నేశారు. ఈ ప్రముఖ ఫుట్ బాల్ క్లబ్‌ను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. 'నిజం చెప్పాలంటే నేను రిపబ్లికన్ పార్టీ ఎడమ భాగాన్ని, డెమొక్రాటిక్ పార్టీ కుడి భాగాన్ని సపోర్ట్ చేస్తా' అని ట్వీట్ చేసిన ఎలాన్ మస్క్ ఆ వెంటనే 'నేను మాంచెస్టర్




యునైటెడ్‌ను కూడా కొంటున్నా. మీ అందరికీ స్వాగతం' అని మరో ట్వీట్ చేశారు. అయితే ఇలాంటి ట్వీట్ల విషయంలో మస్క్ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియనప్పటికీ, ఈ వార్త ఫుల్‌బాల్ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి రేకెత్తించింది. ప్రస్తుతం అమెరికాకు చెందిన గ్లేజర్ కుటుంబం ఆధ్వర్యంలో ఉన్న మాంచెస్టర్ క్లబ్ కొన్నేళ్లుగా నిరాశపరుస్తోంది. దాంతో క్లబ్ బాధ్యతలు గ్లేజర్ నుంచి మరొకరు తీసుకోవాలని మాంచెస్టర్ అభిమానులు కోరుకుంటున్నారు. క్లబ్‌ను మస్క్ కొనుగోలు చేయాలని కొందరు బావిస్తున్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలు నిర్ణయం నుంచి అర్థాంతరంగా తప్పుకున్న నేపథ్యంలో టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ మాంచెస్టర్ క్లబ్ విషయంలో కూడా అదే చేస్తారని, అందుకే మస్క్ ట్వీట్లను అంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని మరికొందరు అంటున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.